ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, మార్చి 8, 2002

11శా. స. **VII** స. వాల్యూం -- **II** నంబరు -- 6

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 17

*FRIDAY, THE 8th MARCH, 2002*

11 L.A. VII S. VOL-- II No. - 6
17- PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము ః పన్నెండవరోజు )**

**శుక్రవారము, మార్చి 8, 2002**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయసూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

2. స్వల్పవ్యవధి ప్రశ్నలు

3. సభాకార్యక్రమము

4. ప్రభుత్వ ప్రతిపాదన

   కొంతమంది సభ్యుల సస్పెన్షన్ గురించి

5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   రాష్ట్రవ్యాపితంగా డి.ఎఫ్.ఐ.డి. కార్యక్రమాన్ని అమలుచేయుట గురించి

------

డా. జి. కుతూహలమ్మ:(వేపంజేరి) మేడమ్, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీకు శుభాకాంక్షలు.

మేడమ్ స్పీకర్: థాంక్యూ.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## విజయవాడలో జల రవాణా సదుపాయాల పునరుద్ధరణ

ప్రశ్న నెం. 107 (4335)

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నౌకాయాన సౌకర్యాలను పునరుద్ధరించేందుకు, విజయవాడలోని రైవ్స్ కాలువ, ఏలూరు కాలువ, బందరు కాలువలను అభివృద్ధిపరచేందుకు ఏదయినా ప్రతిపాదన ఉందా?
ఆ. అయితే, అందుకు అయ్యే అంచనా వ్యయం ఎంత?
ఇ. పైన పేర్కొన్న పథకాన్ని చేపట్టినట్లయితే, ఆ కాలుష్యాన్ని నియంత్రించడం జరుగుతుందా?

**మునిసిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఎస్.ఎండి. ఫరూక్)**

అ. అవునండీ. విజయవాడలోని విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి, విజయవాడ పట్టణాభివృద్ధి సంస్థ సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని నిర్వహించడానికి, కన్సల్టెంట్స్‌ను నియమించేందుకు ప్రీ క్వాలిఫికేషన్ బిడ్స్‌ను కోరింది.

ఆ మరియు ఇ. అంచనాల వ్యయం, కాలుష్య నియంత్రణ విస్తీర్ణం సాధ్యాసాధ్యతల అధ్యయనం అందిన తరువాత తెలియ చేస్తుంది.

( సప్లిమెంటరీలు లేవు)

## ఎస్.సి.లకు రిజర్వేషన్లను పెంచుట

ప్రశ్న నెం.108 (3810 –డి)

సర్వశ్రీఎం. తిప్పేస్వామి(పలమనేరు), డి. గోపాల్( సూర్యాపేట), ఎం. మారెప్ప (ఆలూరు)– గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలతో సమానంగా షెడ్యూల్డు కులాల వారి రిజర్వేషన్లు 15 శాతం నుండి 22 శాతం వరకూ పెంచాలనే ప్రతిపాదన ఏదయినా వున్నదా?
ఆ. ప్రైవేటు రంగంలో కూడా ఎస్.సి/ఎస్.టి రిజర్వేషన్లు అమలు పరచేందుకు ఏదైనా ప్రతిపాదన వున్నదా?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్)**

అ. లేదండీ
ఆ. లేదండీ

డా. ఎం. తిప్పేస్వామిః మేడమ్, మంత్రిగారు సమాధానంలో రెండు ప్రశ్నలకూ లేదు అన్నారు. నేను అడిగింది ప్రస్తుతం ఎస్.సిలకు 15 శాతం రిజర్వేషన్ సదుపాయం నుంచి జనాభా ప్రాతిపదిక మీద 22 శాతం పెంచుతారా అంటే లేదు అన్నారు. ప్రైవేటు రంగంలో కూడా ఎస్.సిలకు రిజర్వేషన్ ఇస్తారా అంటే లేదు అంటున్నారు. ఇది చాలా అన్యాయం. ఈ రిజర్వేషన్ అనేది రాజ్యాంగ బద్ధంగా వచ్చింది. సుమారు 20 సంవత్సరాల క్రితం పెంచారు. జనాభా బాగా పెరిగింది. 20 శాతానికి పైగా ఎస్.సి జనాభా ఉంది. అంతకు ముందు 1961లో ఉన్న జనాభా ఎంత? ఈ రిజర్వేషన్ ఎప్పుడు అమలు చేశారు? అప్పటి నుంచీ ఎంత పెరిగింది? ఎస్.టిలకు సంబంధించి 1961లో ఎంత జనాభా ఉంది? వారి జనాభా ఇప్పుడు ఎంత పెరిగింది? దాని ప్రకారం పెంచుతారా? కేంద్రంలో కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రతి చోట ప్రైవేట్ సెక్టార్‌కు పోతున్నారు. ప్రైవేట్ సెక్టార్‌లో ఎస్.సి. ఎస్.టిలకు రిజర్వేషన్ లేదు. లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. భవిష్యత్తులో వీరికి ఉద్యోగాలు వచ్చే అవకాశమే ఉండదు కనుక ప్రైవేటు సెక్టార్‌లో కూడా రిజర్వేషన్స్ అమలు చెయ్యాలి. ఈ సెషన్ ముగిసే లోగా ఖచ్చితంగా ప్రభుత్వం బిల్లు తెచ్చి, ప్రైవేటు రంగంలోకూడా రిజర్వేషన్ ఉండేలా చెయ్యాలి. రిజర్వేషన్ శాతం పెంచాలి. మన అసెంబ్లీలో కూడా 294 స్థానాల్లో ఎస్.సిలకు 44 వరకూ రావాలి. 39 స్థానాలే ఉన్నాయి. అదే విధంగా ఎస్.టిలకు కూడా పెంచాలి. ఎస్.సి కమిటీ వెస్ట్ బెంగాల్, తమిళనాడు, ఉత్తరాంచల్ పర్యటనకు పోయినప్పుడు గమనించాము. వెస్ట్ బెంగాల్‌లో 22 శాతం తమిళనాడులో 18 శాతం ఎస్.సి. లకు రిజర్వేషన్ ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలలో ఎస్.సి రిజర్వేషన్ టైం టు టైం జనాభా లెక్కల ప్రాతిపదికన రివైజ్ చేస్తారు. ఆ రకంగా చెయ్యాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః అధ్యక్షా, ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా ఉంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడులకు సంబంధించి ఎస్.సిలకు 15 శాతం నుండి 22 శాతానికి పెంచారా అంటే లేదు అన్నాను. జనాభా ప్రాతిపదికనే ఆ రాష్ట్రాలలో కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. 1991 సెన్సెస్ ప్రామాణికంగా తీసుకుని రిజర్వేషన్ ఇచ్చారు. వెస్ట్ బెంగాల్‌లో ఎస్.సి పాప్యులేషన్ 23.62 శాతం ఉంది. 22 శాతం రిజర్వేషన్ అక్కడ ఇచ్చారు. తమిళ నాడులో జనాభా 19.18 శాతం ఉంటే 19 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.సి జనాభా 15.9 శాతం ఉంటే 15 శాతం ఇవ్వడం జరిగింది. ఇవి వాస్తవాలు. 2001 సెన్సెస్ గురించి అడిగారు. అధికారులను పంపి వెరిఫై చేయించాము. ఆ ప్రక్రియ పూర్తి అయి, చట్టబద్ధంగా స్టార్ట్ చేసి ఫార్మాలిటీస్ పూర్తి అయ్యే సరికి, మరొక రెండు సంవత్సరాలు పడుతుంది. 2003వ సంవత్సరం నాటికి కానీ అధికారికంగా 2001లో గల సెన్సెస్ అమలుకు రావు. అవి వచ్చిన తరువాత గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది.

డా. ఎం. తిప్పేస్వామిః 1981లోనే ఎస్.సి జనాభా 79 లక్షల 62 వేలు అంటే 14.9 శాతం. 20 సంవత్సరాల క్రితం ఇది. ఇప్పటి జనాభా ప్రకారం 20 శాతానికి రిజర్వేషన్ పెంచాలి. కానీ ప్రభుత్వం చర్య తీసుకోలేదు. 20 సంవత్సరాల నుంచీ అన్యాయం జరుగుతోంది కనుక తప్పకుండా పెంచాలి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః ఎస్.సి ప్రొఫైల్ గౌరవ సభ్యులకు పంపుతాను. వారు చదివి మాట్లాడితే బాగుంటుంది. చదువుకుని రాకుండా మాట్లాడడం మంచిది కాదు.

డా.ఎం. తిప్పేస్వామిః వారు ఇచ్చిన డాక్యుమెంట్ నుండే చెబుతున్నాను. నా స్వంతం కాదు.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్)ః సామాజిక న్యాయం కోసం చట్టపరంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం జరిగింది. మన ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం మొదటిసారిగా 13 శాతం ఎస్.సి జనాభా ఉన్న పరిస్థితులలో 15 శాతం రిజర్వేషన్ సౌకర్యం పెట్టింది. 1981 పాప్యులేషన్ ప్రకారంగా 15 శాతంగా కొనసాగుతోంది. 2001 సెన్సెస్‌లో దాదాపు 20 శాతం వరకూ జనాభా పెరిగినట్లు తెలుస్తోంది. 2003వ సంవత్సరానికి 20 శాతం పెరిగితే ఆ మేరకు రిజర్వేషన్ సౌకర్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా, లేదా అనేది చెప్పాలి.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు వెస్ట్ బెంగాల్ గురించి అనేక విషయాలు మాట్లాడారు. నేను వాటి జోలికి పోను కాని ఎస్.సి. లకు సంబంధించి చెప్పేదేమిటంటే, ఈ రోజున ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పుతున్న పరిశ్రమలన్నీ పెద్ద వాళ్లకు చెందినవే. అందులో ఎవరికి ఉద్యోగాలిస్తున్నారండీ? పెద్దల బిడ్డలకే ఇస్తున్నారు. మరి దళితుల పరిస్థితి ఏమిటి? ఈ రోజున మీరు ప్రతి దానిని ప్రైయివేటైజ్ చేసుకొంటూ పోతున్నారు. అటువంటప్పుడు ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ లేకపోతే చదువుకున్న దళిత నిరుద్యోగులు ఏమి కావాలి? దాని గురించి అడిగితే మంత్రిగారు లేదన్నారు. అది ప్రజలు వినడానికి ఎబ్బెట్టుగా ఉంది. కాబట్టిప్రయివేట్ రంగంలోకూడ రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ ఏదైన ఒక ప్రతిపాదనతో ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ కె. జయరామ్ (శింగనమల):- అధ్యక్షా, జనాభా ప్రాతిపదిక మీద ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ కోటా పెంచారని మంత్రిగారు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చాక, ఈ రాష్ట్రంలో ఎప్పుడైనా రిజర్వేషన్ శాతం పెంచడం జరిగిందా? చేస్తే, దాని వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే దేశంలో అన్ని రంగాలను ప్రయివేటీకరణ చేయాలనుకొంటున్నారు. అందులో భాగంగానే మన రాష్ట్రం కూడ అనుకొంటున్నది. కాబట్టి ప్రయివేట్ రంగంలో వచ్చే వివిధ పరిశ్రమల్లో గాని సంస్థల్లో గాని రిజర్వేషన్ సౌకర్యం కల్పించకపోతే ఎస్.సి. అన్‌ఎంప్లాయిడ్ చాల నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ప్రయివేట్ రంగంలో కూడ ఎస్.సి. రిజర్వేషన్ సౌకర్యాన్ని వర్తింప చేసి, వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తే, ప్రస్తుతం ఉన్న కాంపిటేషన్‌ను తట్టుకొని ఎస్.సి.లు ఉద్యోగాలు సంపాదించుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రభుత్వం దానిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు):- మేడమ్, ఆనాడు బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, డా.అంబేద్కర్ కన్వీనర్‌గా కానిస్టిట్యూయెంట్ అసెంబ్లీ ఏర్పడి, రాజ్యాంగాన్ని రూపొందించారు. అందులో ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్ కల్పించారు. అయితే, ఆయా రాష్ట్రాల్లో ఉన్న జనాభాను ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్ దామాషాను నిర్ణయించారు. మనం ఇక్కడ ఎస్.టి. లకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పిస్తుంటే , ఒరిస్సాలో 10 శాతం ఉంది. అంటే మనకంటె ఎక్కువ. అదే విధంగా వివిధ రాష్ట్రాల్లో కొన్ని కులాలను ఎస్.సి., ఎస్.టి వర్గాల్లో చేర్చుకున్నారు. ఉదాహరణకు ఒరిస్సాలో దోబీలు ఎస్.సి.లు. వెస్ట్ బెంగాల్‌లో ఫిషర్‌మెన్ ఎస్.సి.లు. వాటిని చూసి మన రాష్ట్రంలో కూడ వాళ్లు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు దీనిని మన మంత్రి పుష్పరాజ్‌గారు చేసే పని కాదు. వీలయితే కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో కలిసి కూర్చొని, ఆలోచించి ఒక రాష్ట్రంలో ఒక కులం ఎస్.సి.లో చేర్చినట్లయితే, దేశంలోని ఇతర అన్ని రాష్ట్రాల్లో కూడ ఆ కులాన్ని ఎస్.సి.జాబితాలోనే చేర్చాలి. ఆ ప్రకారంగా చేయడానికి మంత్రిగారు ఏమైన ఆలోచన చేస్తారా?

శ్రీ డి . గోపాల్ :- అధ్యక్షా, ప్రయివేట్ రంగంలో కూడ ఎస్.సి. లకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం అనేది సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ ఒక్కరికే సంబంధించినది కాదు. మన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పని ఇది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు

కల్పించిన 15 శాతం రిజర్వేషన్‌నే ఇప్పటి వరకు కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఎస్.సి. జనాభా 21 శాతం వరకు ఉంది. కాబట్టి జనాభా ప్రాతిపదిక మీద ఎస్.సి. రిజర్వేషన్ పెంచాలని కోరుతున్నాను. రెండవది, ఈ సంవత్సరపు బడ్జెట్‌లో 15 పర్సెంట్ స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఎంత మొత్తం కేటాయించారు?

డా. జి. కుతూహలమ్మ :– అధ్యక్షా, 2001 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి. జనాభా ఎంత? ఈ మధ్య గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతిగారు అట్టడుగు వర్గాల అభివృద్ధి కొరకు ప్రయివేట్ రంగంలో కూడ ఎస్.సి., ఎస్.టి. వర్గాల వారికి రిజర్వేషన్ పాటించాలని సూచించారు. అది చాల అవసరమన్నారు. ఆ అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందా? గుర్తిస్తే, దానికి ఏమి చర్యలు చేపట్టుతున్నారు? ఇప్పటికే పబ్లిక్ సెక్టార్ అయిన ఏయిర్‌లైన్స్ ప్రయివేట్ పరం అయింది. అలాగే ఇండియన్ రైల్వేస్‌ను కూడ చేయబోతున్నారు. కాబట్టి వాటిల్లో కూడ ఎస్.సి. రిజర్వేషన్‌ను ఖచ్చితంగా అమలుపరచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా, లేదా? ఇటీవల జస్టిస్ పున్నయ్యగారు ఇచ్చిన రిపోర్టులో కూడ ఎస్.సి.ల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని సిఫారసు చేశారు. దాని గురించి కూడ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంట్):– అధ్యక్షా, 1986 సంవత్సరంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సమయంలో 100 సీట్లకు గాను ఎస్.సి.లకు 12 సీట్లు ప్రత్యేకించగా, మొన్నటి ఎన్నికల్లో దానిని ఎనిమిదికి కుదించారు. బి.సి. రిజర్వేషన్ విషయంలో 2001 జనాభా లెక్కల ప్రకారంగా సీట్లు కేటాయిస్తే, ఎస్.సి.ల విషయానికి వచ్చేటప్పటికి 1991 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు కేటాయించారు. ఇది చాల అన్యాయం కదా !

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :– మేడమ్ స్పీకర్, తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసేదేమిటంటే, ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఎస్.సి., ఎస్.టి., ఓ.బి.సి. వర్గాల జనాభా ప్రాతిపదిక మీద రిజరేవషన్ నిర్ణయించడం జరుగుతుంది. అందువల్ల ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి తేడా ఉంటుంది. 1991 జనాభా లెక్కల ప్రకారమే ఇప్పటి వరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ రిజర్వేషన్‌ను కల్పిస్తున్నారు. ఉత్తరాంచాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖాండ్ రాష్ట్రాలు తప్ప, మిగతా 25 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల డేటా నా దగ్గర ఉంది. అక్కడ 1991 జనాభా లెక్కల ప్రకారమే చేయడం జరుగుతున్నది. తరచూ సభ్యులు అడుగుతున్నారు 2001 జనాభా లెక్కల గురించి. అఫీషియల్‌గా రావాలంటే it will take another 1 ½ to two years. ఇప్పుడు అన్‌అఫిషియల్ ఇన్‌ఫర్మేషన్ ఉంది......

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :– అన్‌అఫీషియల్‌గానే చెప్పండి.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– అన్‌అఫీషియల్‌గా అయితే, రాష్ట్ర మొత్తం జనాభా 7,57,27,000. అందులో ఎస్.సి. జనాభా 1,24,95,000 అది దాదాపు 16.5 శాతం అవుతుంది అని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను........

(ప్రతిపక్ష సభ్యులు ఆ లెక్కలు సరికావంటూ అంతరాయం కల్గించారు)

అవి అన్‌అఫీషియల్ ఫిగర్స్. ప్రతిపక్షనాయకులు అన్‌అఫీషియల్ ఫిగర్స్‌చెప్పండి అంటే చెపుతున్నాను. But it has to be accepted by the Government of India. ఫైనల్ పబ్లికేషన్ కావలసి ఉంది. అప్పుడు ఫైనల్‌అవుతుంది. ప్రయివేట్ సెక్టార్‌లో రిజర్వేషన్ గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతిగారు దాని గురించి సూచించిన మాట కూడ వాస్తవమే. భోపాల్ డిక్లరేషన్‌లో 21 పాయింట్స్ ఫర్ 21 సెంచరీ అనే దాంట్లో 19వ పాయింట్ మీద రాష్ట్ర వ్యాప్తంగా చర్చ మొదలయింది. దాని గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన తరువాత, definitely, the State Government will consider. దాంట్లో వెనక్కి పోయే సమస్య

లేదు. తరువాత పున్నయ్యగారి కమీషన్ గురించి కూడ ప్రస్తావించారు. వారు ఇచ్చిన 42 రికమెండేషన్స్‌ను చిత్తశుద్ధితో ఈ రా ష్ట్ర ప్రభుత్వం ఆమోదించి అమలు చేస్తుంది. వెనకడుగు వేసే ప్రసక్తే లేదు.

ఉ.8.50

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు అఫిషియల్‌గా ఫిగర్స్ చెప్పినా, అనఫిషియల్‌గా చెప్పినా గవర్నమెంట్‌లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పినంత మాత్రాన పెద్ద తేడా ఉండదు. అది పెద్ద సమస్య కాదు. సమస్యల్లా, ఈ సోకాల్డ్ లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ వల్ల ప్రయివేట్ ఎంప్లాయిమెంట్ పెరుగుతున్నది, గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ తగ్గిపోతున్నది. కొత్తగా గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ రావడం లేదు అనేది నిర్వివాదాంశం . అటువంటప్పుడు ప్రతి ఒక్కరు కూడ ప్రయివేట్ ఎంప్లాయిమెంట్ మీదనే ఆధారపడాలి. రాష్ట్రపతిగారు కూడ దానిని గమనించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ అవసరం గురించి ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ప్రయివేట్ రంగంలో కూడ రిజర్వేషన్ వర్తింప చేయడానికి రాష్ట్రప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని చెప్పడం జరిగింది. మన అందరి అభిప్రాయం కూడ అదే. అధ్యక్షా , అందుకనే, రాష్ట్రంలో కొత్తగా వచ్చే ఇండస్ట్రీస్‌లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించే విధంగా కార్యక్రమాలు చేస్తారా లేదా చెప్పలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు):- అధ్యక్షా, గౌ.ప్రతిపక్షనాయకులు మంచి సలహా ఇచ్చారు. భోపాల్ డిక్లరేషన్ గురించి మంత్రిగారు చెప్పారు. చాల సంతోషం . ఇక్కడ అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు కాబట్టి, ఈ శాసనసభలోనే మనం ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తే బాగుంటుంది. ఈనాడు ప్రయివేట్ రంగంలో మల్టీ నేషనల్ సంస్థలు వస్తున్నాయి. కాబట్టి అటువంటి వాటిల్లో కూడ రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించమని మనమే ఈ శాసనసభలో తీర్మానం పాస్ చేసుకోవడం ద్వారా శ్రీకారం చుట్టవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(ప్రతిపక్ష బెంచీల నుండి హర్షధ్వానాలు)

శ్రీ ఎం . మారెప్ప :- మేడమ్ స్పీకర్, మీ ద్వారా ఒక ముఖ్యమైన విషయం అడుగుతున్నాను. ఈ దేశంలో మనిషి బ్రతకాలంటే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మీద ఆధారపడి జీవించవలసి ఉంటుంది. దళితులు కూడ అదే విధంగా వాటి మీద ఆధారపడి జీవించవలసి ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఒక వైపు వ్యవసాయం లాభసాటిగా లేకపోగా, మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోతున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ పరిశ్రమలు పెరిగిపోతున్న సమయంలో దళితులు తమ జీవితాల్ని గడుపుకోవాలంటే తప్పనిసరిగా ప్రయివేట్ పరిశ్రమల మీద ఆధారపడకతప్పదు. కాబట్టి ప్రయివేట్ రంగంలో కూడ రిజర్వేషన్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. దానిని రాష్ట్రపతిగారు కూడ చెప్పడం జరిగింది. ఆ విధంగా చేయకపోతే, రెండు కోట్ల ఎస్.సి. జనాభా కూడ తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేసే రోజు కూడ అతి త్వరలోనే వస్తుంది. కాబట్టి మీరు నిష్పక్షపాతంగా ఒక రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజే వేమ, మానేపల్లి(నగరం) :- అధ్యక్షా, ఈనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను తగ్గించి, ప్రయివేట్ సంస్థలను ప్రోత్సహించడం వల్ల వాటి సంఖ్య పెరుగుతూ ఉంది. కాబట్టి ప్రయివేట్ రంగంలో కూడ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ఆ విధంగా ఇప్పటి వరకు ఎంత మందికి ఉద్యోగం కల్పించారు? మొన్న బాలయోగిగారు కూడ ఏలూరులో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభిస్తూ ప్రయివేట్ రంగంలో కూడ రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఒక సూచన చేశారు. దానిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఏమైన ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మేడమ్ నాకు కూడ అవకాశం ఇవ్వండి. ఒక క్యాస్ట్ వాళ్లకేనా? మిగతా క్యాస్ట్ వాళ్లకు కూడ ఇవ్వండి .

MADAM SPEAKER: What is this? What are you talking? This is not proper. ఏది పడితే అది ఈజీగా మాట్లాడటం ఇట్ ఈజ్ నాట్ ప్రాపర్.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) :- ప్రయివేట్ సెక్టార్‌లోకూడ ఎస్.సి.లకు రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభ ఏకగ్రీవంగా రిజల్యూషన్ పాస్ చేయాలని చెప్పి స్వామిదాస్‌గారు మంచి సూచన చేశారు. వెస్ట్ బెంగాల్‌లో జనాభా ప్రాతిపదిక మీద ఎస్.సి.ల రిజర్వేషన్ శాతాన్ని పెంచారు. కాబట్టి ఇక్కడ కూడ ఎస్.సి. జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్ పెంచేందుకు రాష్ట్ర శాసనసభ ఒక రిజల్యూషన్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- ప్రయివేట్ సెక్టార్‌లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం మన పరిధిలో లేనటువంటిది. రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరం ఉంది. దాని మీద విస్తృతంగా చర్చ జరగవలసిన అవసరం ఉంది. క్వశ్చన్ అవర్‌లో రిజల్యూషన్ మూవ్ చేయడం అంటూ లేదు. ......

( ఉంది, ఉంది అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

2001 జనాభా లెక్కలు అఫిషియల్‌గా వచ్చిన తరువాత, మిగతా చర్యలు తీసుకొంటాం .

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ అంశం రాజ్యాంగ పరిధిలోకి వస్తుంది. స్టాటిట్యూరీ రిజల్యూషన్ ద్వారా దానిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేయవలసి ఉంటుంది. రిజర్వేషన్ సౌకర్యాన్ని ఏ విధంగా కల్పిస్తారో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గారు చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్ శాతాన్ని లెక్క కట్టడం జరుగుతుంది. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 1983-84 సంవత్సరంలో 14 శాతం ఉన్న ఎస్.సి. రిజర్వేషన్ శాతాన్ని 15 శాతానికి, 4 శాతం ఉన్న ఎస్.టి. రిజర్వేషన్ శాతాన్ని 6 శాతానికి పెంచడం జరిగిందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా రిజర్వేషన్ విధానం ఉంది. దానికి కారణం ఆ రాష్ట్రంలో ఉన్న ఎస్.సి., ఎస్.టి. జనాభా దామాషాపై రిజర్వేషన్ ఆధారపడి ఉంటుంది. రెండవది, అసెంబ్లీలో కూడ 15 శాతం ఎస్.సి. రిజర్వేషన్‌ను అమలు చేయడం లేదన్నారు. 1991 జనాభా లెక్కల ప్రాతిపదిక మీద నియోజకవర్గాల ఏర్పాటు విషయంలో రిజర్వేషన్ ఎక్కువ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలిచ్చింది. ఆ సందర్భంగా మన రాష్ట్రంలో కూడ అడిషనల్‌గా ఎస్.సి. అసెంబ్లీ సెగ్మెంట్స్ ప్రకటించే అవకాశాలున్నాయి అని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్‌కు సంబంధించి ప్రభుత్వం చర్చించుకొని సభ ముందుకు వస్తుందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, 2001 జనాభా లెక్కలు అఫీషియల్‌గా డిక్లేర్ చేశాక, 15 కాని 16 శాతం కాని పెంచుతారు. దాంట్లో తేడా లేదు. ఎంతమేరకు పెంచాలో అంతమేరకు పెంచుతారు. రాజ్యాంగపరంగా జరగవలసిన వ్యవహారం అది . అది జరుగుతుంది. అయితే దాని వల్ల ఎస్.సి., ఎస్.టి.లకు పూర్తి ప్రయోజనం కలుగదు. అది కేవలం నోషనల్ మేలుగానే కనపడుతుంది తప్ప పూర్తి ప్రయోజనం కనపడదు. మనం చూస్తూనే ఉన్నాం . పోలీసు, మెడికల్ వంటి రెండు, మూడు డిపార్టుమెంట్లు తప్ప గడిచిన ఆరు సంవత్సరాలుగా స్టేట్ గవర్నమెంట్ ఎక్కడైనా రిక్రూట్‌మెంట్ జరిపిందా? మీరు చెప్పండి. లేదు. అటువంటప్పుడు నోషనల్ ప్రయోజనలతో ఎస్.సి., ఎస్.టి.లను మీరు సంతృప్తి పరచలేరు. ఈ రోజున వాళ్లల్లో వెనుకబాటుతనం ఉంది అనడానికి కారణం వారి జనాభా పెరుగుదలయే. వారికి విద్య వైద్య రంగంలో కాని వారికి మేలు జరగడం లేదు. కాబట్టే వాళ్లల్లో అవేర్‌నెస్ రాలేదు. అందుకే వాళ్ల జనాభా పెరుగుతున్నది. అది నిర్వివాదాంశం . కళ్లకు కట్టినట్లుగా కనపడుతున్నది. వాళ్లలో అభివృద్ధి తగిన మేరకు జరగడం లేదు. అందుకే అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితుల్లో వాళ్లు అభివృద్ధి చెందాలంటే, వాళ్లు ఉద్యోగాలు చేసుకోవాలంటే, ప్రయివేట్ రంగంలో కూడ వారికి రిజర్వేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఉ. 9-00

ఈ రాష్ట్రంలో వున్న ఇనిస్టిట్యూషన్స్‌లో ట్రిపుల్ ఐటి కానీ లేకపోతే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విషయంలో కానీ ఇక్కడ ఈ రాష్ట్ర అసెంబ్లీలో 3, 4 సంవత్సరాల క్రితం చాలా గట్టిగా చర్చ జరిగింది. కనీసం సీట్ల విషయంలో అయినా రిజర్వేషన్‌ను ఏర్పాటు చేయమని కాంగ్రెస్ పార్టీ గట్టిగా అడిగింది. అందుకు ప్రభుత్వం ఒప్పుకోలేదు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ అనే పేరుతో ఎస్.సి., ఎస్.టి., వెనుకబడిన తరగతులకు సంబంధించి రిజర్వేషన్స్ ఏర్పాటు చేయకపోతే బలహీన వర్గాల వారందరికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి మనం కలుగజేసినట్లవుతుంది. ఉద్యోగాలంటూ వుండడం కేవలం ప్రైవేట్ రంగంలోనే కాబట్టి ఆ ప్రైవేట్ రంగానికి సంబంధించి రిజర్వేషన్స్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత చాలా ఖచ్చితంగా వున్నందున హౌస్ మొత్తం మీద సభ్యులలో చాలా మందిలో ఒక మంచి ఆలోచన వచ్చింది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ విషయంగా ఈ హౌస్‌లో ఒక రెజల్యూషన్ చేయాలి. రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి అనుగుణంగా వెంటనే ఈ రెజల్యూషన్ చేయాలి తప్ప మరొకటి కాదు. ఇప్పటికే మొత్తం హౌస్‌లో చాలా రెజల్యూషన్స్ పాస్ చేశాము. ఇవాళ ఇక్కడే ఈ రెజల్యూషన్ పాస్ చేయవలసిన అవసరం వున్నదని కాంగ్రెస్ పార్టీ చాలా గట్టిగా కోరుతున్నది. మనం కేంద్ర ప్రభుత్వానికి చెప్పవలసిన అవసరం వున్నది. అవసరం మేరకు రాజ్యాంగాన్ని సవరణ చేసైనా సరే ప్రైవేట్ రంగంలో తప్పనిసరిగా ఈ రిజర్వేషన్స్‌ను ఏర్పాటు చేసే ప్రక్రియకు ఇవాళ ఇక్కడ శ్రీకారం చుట్టవలసిన అవసరం వున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్:- అధ్యక్షా, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ వున్నాయా, లేవా అనే దానిలో రెండు అభిప్రాయాలకు తావు లేదు. అయితే మన రాజ్యాంగ పరంగా చేయవలసిన కొన్ని కార్యక్రమాలు వున్నాయి. కాన్సిటిట్యూషనల్ అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం వున్నది. అవన్నీ వచ్చిన తరువాత తప్పనిసరిగా కన్సిడర్ చేస్తాము. క్వశ్చన్ అవర్‌లో తీర్మానం అనేది మంచి సాంప్రదాయం కాదు. We will discuss and come before the House.

శ్రీ ఎం. మారెప్ప:- తీర్మానం చేయమని చెప్పండి.

మేడమ్ స్పీకర్:- రెజల్యూషన్ విషయంలో చర్చించుకుని వస్తామని చెబుతున్నారు గదా?

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ........

డా. జి. కుతూహలమ్మ:- చట్టం కాదు మేడమ్. తీర్మానం చేయమని అంటున్నాము.

మేడమ్ స్పీకర్:- నేను ఎలా చేయను, కూర్చోండి.

( గౌరవ సభ్యులు ఎం. మారెప్ప, సున్నం రాజయ్య, పోడియం దగ్గరకు వెళ్లి రెజల్యూషన్ విషయంలో ఒత్తిడి చేయసాగారు)

మేడమ్ స్పీకర్:- ఆన్సర్ చెప్పారు గదా, ఎందుకు ఇక్కడకు వస్తున్నారు. రాజయ్యగారు మీ సీటులోకి వెళ్లి కూర్చోండి.

(గౌరవ సభ్యులు ఎం. మారెప్ప, సున్నం రాజయ్య వారి, వారి స్థానాలలోకి వెళ్లి కూర్చోవడం జరిగింది)

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, నిజంగా ఇది సెన్సిటివ్ ఇష్యూ. ఎందుచేతంటే గవర్నమెంట్ పరిధిలో వుండే ఆర్గనైజేషన్స్‌లో మనం రాజ్యాంగ పరంగా రిజర్వేషన్స్‌ను పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ఇస్తున్న జాబ్స్‌లో రిజర్వేషన్ పాట్రన్ కూడా కొంత రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరుపుతున్నాయి. ఇప్పటి పరిస్థితులలో అంటే ఆ నాడు రాజ్యాంగాన్ని తయారు చేసేటప్పుడు ఏదైతే ఇండస్ట్రియలైజేషన్ ప్రైవేట్ ఇండస్ట్రీస్ ఎక్కువ వస్తాయి, ప్రైవేట్ ఇండస్ట్రీస్‌లో ఇన్వెస్టిమెంట్ ఎక్కువగా జరుగుతుందనేది బహుశ ఊహించినప్పటికి కూడా మరి ఎందుకో ప్రైవేట్ సంస్థలలో రిజర్వేషన్‌ను పెట్టలేదు. దానిని మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. అందుచేత ఇంటెన్షనల్‌గా ఒమిట్ చేశారా? లేకపోతే ప్రైవేట్ ఇన్వెస్టిమెంట్స్ పెద్దగా వుండవనే దాని మీద ఒమిట్ చేశారా? ఆ నాడు రాజ్యాంగంలో ఈ ప్రొవిజన్‌ను పెట్టకపోయిన విషయం కూడా మనం చర్చించుకోవలసిన అవసరం వున్నది. ఈనాడు ప్రైవేట్ ఇన్వెస్టిమెంట్ కూడా వస్తుంది. ప్రైవేట్ రంగంలో జాబ్స్ వస్తున్నాయి. ఈ ఇష్యూ అంతా కూడా పార్లమెంట్ పరిధిలో వుంటుంది. రాజ్యాంగానికి అమెండ్‌మెంట్స్ జరగాలి. ఆ అమెండ్‌మెంట్స్ జరగాలంటే ఈనాడు పార్లమెంట్‌లో వున్న పరిస్థితులు మనకు తెలుసు. ఇది సెన్సిటివ్ ఇష్యూ. ఎక్కువగా మనం ప్రెస్ చేయడం బాగుండదు. ఈనాడు ఎవరెవరికి పొలిటికల్ పార్టీలు వున్నాయో వారి పొలిటికల్ పార్టీ వాళ్ల ఫోరంలో వివరంగా చర్చ చేయవలసిన అవసరం వున్నది. కాంగ్రెస్ పార్టీ వాళ్ల నేషనల్ లెవల్‌లో చర్చ చేయాలి. అదే విధంగా వాళ్లు స్టేట్ లెవల్‌లో చర్చ చేయాలి. మా పార్టీ కూడా చర్చ చేస్తున్నది. అలాగే ప్రతి పార్టీ కూడా చర్చ చేసుకోవలసిన అవసరం వున్నది. ఎందుచేతనంటే it leads to further complications. It leads to too many complications. అవన్నీ కూడా ఓవర్‌కం ఎలా అవ్వాలనే దాని మీద ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం వున్నది. అందుచేత దీని మీద పొలిటికల్ పార్టీల వ్యూస్ మన ఫోరమ్స్‌లో తీసుకున్నట్లయితే దాని ప్రకారంగా పార్లమెంట్, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక అమెండ్‌మెంట్ తీసుకురావడానికి అవకాశం వుంటుంది తప్ప ఇది ఆలోచించకుండా తొందరగా రెజల్యూషన్ పెట్టండనే విధానంమంచిదికాకదు. ఒక రెజల్యూషన్ పెడితే మన ప్రాబ్లం సాల్వ్ అవుతుందనేది గాకుండా దీనిని వివరంగా మన పార్టీ ఫోరమ్స్‌లో చర్చించవలసిన అవసరం వున్నది. ఆ విధంగా చర్చించిన తరువాత అవసరమైతే అప్పుడు ఆలోచించవచ్చు అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం యొక్క ఆలోచనతో సమస్యను నీరుకార్చే పరిస్థితి కనబడుతున్నది. దయచేసి సమస్యను నీరు కార్చవద్దు. ఇది సెన్సిటివ్ ఇష్యూ. చాలామంది బీదలకు సంబంధించిన ఇష్యూ. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎస్.సి., ఎస్.టి, వెనుకబడిన కులాలకు సంబంధించిన రిజర్వేషన్ రాకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి. ఇప్పుడు అమలుచేస్తే కాంప్లికేషన్స్ వస్తాయని ప్రభుత్వం అంటోంది. అమలు చేస్తే కాంప్లికేషన్స్ ఎందుకు వస్తాయి? వాటికి వున్న

ఇబ్బందులు తొలిగిపోతాయి తప్ప కాంప్లికేషన్స్ రావు. అమలు చేయడానికి అవసరమైన మరొక రాజ్యాంగ పరమైన సవరణ తీసుకురావలసిన అవసరం వున్నది. రాజ్యాంగాన్ని ఇప్పటికి 80 సార్లు సవరించుకున్నాము. మరొకసారి సవరించుకోవడం పెద్ద కష్టమైన పని కానే కాదు. ఖచ్చితంగా రాజ్యాంగ సవరణ చేసుకోవలసిన అవసరం వున్నది. పార్టీలలో చర్చ అన్నారు. మా పార్టీలలో ఇంతకు ముందే అందరం చర్చించుకున్నాము. ఇందులో మాకు తేడాలు, అభిప్రాయాలు లేవు. నూటికి నూరు పాళ్లు ఎస్.సి, ఎస్.టి. వెనుకబడ్డ కులాలకు సంబంధించిన రిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలో అమలుపరచవలసిన అవసరం ఖచ్చితంగా వున్నది. ఏదో పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలు, పెద్ద, పెద్ద పెట్టుబడిదారులు ఏమైనా బాధపడతారేమో కానీ ఈ రాష్ట్రానికి సంబంధించిన ఎస్.సి., ఎస్.టి, వెనుకబడ్డ కులాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖచ్చితంగా కావాలని అడుగుతున్నారు. సామాజిక స్పృహ వున్న ప్రతి ఒక్కరు అడుగుతున్నారు. మొన్న ఏమో అప్పటికప్పుడు అనుకుని ఎఫ్.సి.ఐ.కి సంబంధించిన రెజల్యూషన్ కావాలంటే ఈ ప్రభుత్వం ఇవాళే తీసుకువస్తుంది. అంతకు ముందు ఐఐటికి సంబంధించిన రెజల్యూషన్ క్వశ్చన్ అవర్‌లోనే పెట్టుకోవడం జరిగింది. క్వశ్చన్ అవర్‌లోనే రెజల్యూషన్ సమస్య వచ్చింది. ఆ టాపిక్ వచ్చిన వెంటనే అప్పటికప్పుడు అందరం స్పందించి ఒక తీర్మానాన్ని చేసుకోవడం జరిగింది. వీటన్నిటి కంటే కూడా చాలా ముఖ్యమైన ఇష్యూ ఒకటి వున్నది. మొత్తం భారత దేశానికి ఒక మార్గాన్ని చూపిస్తున్నాము. రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ఒక డైరక్షన్ చూపిస్తున్నాము. ఇవాళ మనం చేసే ఈ తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వం, కేంద్రంలోని పార్లమెంట్ కళ్లు తెరవాలి. రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ఏదో వృధాగా పోదూ అనే ఆలోచన 10 మందిలో కలగాలి. కేంద్రానికి సంబంధించిన అన్ని పార్టీలలోను ఇలాంటి ఆలోచన ఖచ్చితంగా వస్తుంది. మనం దానికి నాంది పలుకుదాము. ఆ ప్రతిపాదనకు నాంది పలికిన గొప్పతనం మనకు వుంటుంది. ఈ రాష్ట్ర అసెంబ్లీకి ఇంతకంటే ఒక మంచి మేలైన కార్యక్రమం వుండదు. ఖచ్చితంగా ఇవాళే ఈ కార్యక్రమం జరిపి తీరాల్సిందే. ఇవాళ ఇప్పటికిప్పుడు ఈ తీర్మానం ప్రవేశ పెట్టవలసిన అవసరం వున్నది. అవసరమైన మేరకు ప్రమోషన్స్ ఇవ్వవలసిన అవసరం వుంటుంది. తప్పనిసరిగా సభ్యులందరు ఈ తీర్మానాన్ని చేయవలసిన అవసరం వున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్‌లో ఇంతకు ముందు చాలా రెజల్యూషన్స్‌ను పాస్ చేశాము. చాలా సీరియస్ ఇష్యూలు చర్చ చేసి పాస్ చేసుకున్న సంఘటనలు వున్నాయి. కానీ హౌస్‌లో వున్నప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారు. బయటకు వెళ్లిన తరువాత ఇంకొకటి మాట్లాడుతున్నారు.

( కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

ఎస్.సి.ల యొక్క బైపర్‌కేషన్ విషయంలో ఈ హౌస్‌లో తీసుకున్న నిర్ణయాలు వేరే పార్టీలు బైట చేసే నిర్ణయాలు వేరుగా వుంటాయి. పంచాయతీ రాజ్ వ్యవస్థ విషయంలో ఇక్కడ ఆయిదంచెల విధానం వద్దు, మూడంచెల విధానం కావాలని ఇక్కడ మాట్లాడిన వారు రెజల్యూషన్ వేరు, బైట పార్టీలు మాట్లడిన రెజల్యూషన్ వేరు. నేను ఈ రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదు, దీన్ని నేను అపోజ్ చేయడం లేదు.

( కాంగ్రెస్ పార్టీ నుంచి తీవ్ర అంతరాయం)

నేను రెజల్యూషన్‌ను గురించి మాట్లాడుతున్నాను. ఐ యామ్ నాట్ ఎగెనెస్ట్ రిజర్వేషన్ ఎస్.సి. రిజర్వేషన్ పెంచమనే దాని విషయంలో కానీ, మిగతా దాని విషయంలో నేను వ్యతిరేకం కాను. రిజల్యూషన్ పాస్ చేయాలి. చట్టసభలలో మహిళలకు సంబంధించిన రిజర్వేషన్స్ విషయంలో సెంట్రల్‌లో ఎందుకు అప్రూవ్ చేయడం లేదు?

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ముందు వినండి, వినే ఓపిక లేకపోతే ఏమి చేస్తాం . మేము అపోజ్ చేయడం లేదు. ముందు మీరు వినండి. రెజల్యూషన్ కోసం మీరు ఇక్కడ గట్టిగా పట్టుపట్టడం కాదు, పార్టీల అభిప్రాయం మీరు తెలుసుకోవాలి. దీని గురించి చర్చ జరగవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇది సీరియస్ ఇష్యూ. ఈరోజు గవర్నమెంటు ఉద్యోగాలు దొరకడం లేదు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు పెంచే విషయంలో, మరియు రిజర్వేషన్స్ విషయంలో చర్చ చేసి ఒక నిర్ణయం తీసుకుని దాన్ని చట్టం క్రిందకు తీసుకురావలసిన అవసరం వున్నది. అందుకే పార్టీలు చర్చ చేయాలి, పార్టీలను కన్విన్స్ చేయాలి. దాని కొరకు అన్ని పార్టీలను పిలవండి, మీటింగు పెట్టండి. ఈ హౌస్‌లోనే ఇంకొక రెజల్యూషన్ తీసుకరండి. అదే రకంగా దేశ స్థాయిలో మీ పార్టీలను మీరు ఒప్పించండి. మీరు ఈరోజు ఇక్కడ ప్రచారం కొరకు మాట్లాడుతున్నారు. అవతలికి పోయిన తర్వాత అపోజ్ చేసున్నారు, కాంగ్రెస్ పార్టీ పద్ధతి సరైనది కాదు. ఎందుకు మీరు పార్లమెంటులో మహిళల బిల్లును అపోజ్ చేస్తున్నారు? పంచాయితీ రాజ్‌లో ఐదు అంచెల పద్ధతిని ఇక్కడ సపోర్టు చేసి అక్కడ ఎందుకు అపోజ్ చేశారో చెప్పాలి. అవకాశం దొరికిందని, మైకు వున్నదని, టి. వి. లలో కన్పిస్తున్నామని ఏదంటే అది మాట్లాడవచ్చు, ఈరోజు ఈ హౌస్‌ను రాన్‌స్యాక్ చేయవచ్చనే పద్ధతి సరైనది కాదని, ఇది సీరియస్ ఇష్యూ, సెంటిమెంటల్ ఇష్యూ, అసలు మీ పార్టీ స్టాండ్ ఏమిటో తెలుసుకోకుండా ఇక్కడ మాట్లాడవలసిన అవసరం లేదు, ముందు మీ పార్టీని కన్విన్స్ చేసుకోండి. ప్రైవేటు సంస్థలలో రిజర్వేషన్స్ కావాలన్న విషయంలో ఆల్ ఇండియా పార్టీలను ఒప్పించండి. మీరు ఆవిధంగా వారిని ఒప్పించలేకపోతున్నారు, మీరు వారిని కన్విన్స్ చేయలేక ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారు. మేము మా పార్టీతో మాట్లాడి ఒప్పించడానికి ప్రయత్నం చేస్తాం .

ఉ. 9.10

సెంటిమెంటుకు సంబంధించిన ఇష్యూ రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోంది. గవర్నమెంటు సంస్థలలో ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నాయి కాబట్టి నిరుద్యోగం పెరుగుతోంది. స్వయం ఉపాధి కోసం బ్యాంకుల నుంచి మనం డబ్బులు ఇస్తున్నాం . వారికి సహకారం అందిస్తున్నాం, సబ్సిడీలు ఇస్తున్నాం .

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీకు అర్థం కాదు, కూర్చోండి. మీరు అపోజ్ చేయడానికే వున్నారు. ప్రైవేటు సంస్థలలో రిజర్వేషన్ ఏర్పాటు చేసే అవసరం వున్నది. కాబట్టి అన్ని పార్టీలు ముందుకు వచ్చి చర్చించాలి. అన్ని పార్టీలు చర్చించుకుని, నిర్ణయం తీసుకుని దీన్ని ముందుకు తీసుకోపోవాలని చెప్పి ప్రభుత్వం వెంటనే ఆల్ పార్టీ మీటింగును ఏర్పాటు చేయండి. పార్టీల అభిప్రాయాలు తెలుసుకోండి. ఈ సెషన్‌లోనే ఈ రెజల్యూషన్ను తీసుకరావాలని మాపార్టీ తరపున కోరుతున్నాను. కాంగ్రెస్ వాళ్లకు ఎదుటి వాళ్లు మాట్లాడే దాన్ని అర్థం చేసుకునే శక్తిని, ఆ రకమైన జ్ఞానాన్ని కలిగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వారికి ఎదుటివారు ఏమి మాట్లాడుతున్నారో తెలియదు. అపోజ్ చేయడమే తెలుస్తుంది. మరొకసారి భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను, కాంగ్రెస్ వారికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ డి . నాగేందర్ గారు స్పీకర్ పోడియం దగ్గర కూర్చున్నారు.)

శ్రీ డి. నాగేందర్: ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే మైకు ఇస్తారు, మాకు ఇవ్వరా? నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను, నన్ను సస్పెండ్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అధ్యక్షా, భారత రాష్ట్రపతి చెప్పిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానాన్ని పాస్ చేయాలి. అయితే రాజ్యాంగ సవరణ జరిగితేనే చేస్తామని చెప్పడమేమిటి? సూచన చేయమని నేను అంటున్నాను. సూచన చేయవలసిన బాధ్యత మనందరి మీద వుంది. ఇది సెంటిమెంటుకు సంబంధించినది కాదు, ఆకలికి, ఉపాధికి సంబంధించినది. భారతదేశ ప్రథమ పౌరుడు స్వాతంత్ర్య దినం సందర్భంగా వేదిక మీద ఒక సూచన చేశారు. దేశం మొత్తం విషయాలను పరిశీలించి చెప్పిన మాట. దాని కోసం శాసనసభా వ్యవహారాల మంత్రిగారు ఒక మాట చెప్పారు. రాజ్యాంగానికి ఈరకమైన ఆలోచన వుందో లేదో, మరి ప్రైవేటు సెక్టారు ఇంత గొప్పగా వస్తుందో లేదోనని అనుకున్నారు. దురదృష్ట వశాత్తు ప్రైవేటు రంగం మొత్తం ప్రభుత్వ రంగాన్ని మించి కూర్చున్నది. ఎక్కడ చూసినా దళితులకు ఉద్యోగ అవకాశాలు పూర్తిగా శూన్యంగా అగుపడుతున్నాయి. తీర్మానం చేయడం ఒక పెద్ద సమస్యనా అని అడుగుతున్నాను. ఆల్ ఇండియా లెవెల్‌లో ఏ పార్టీ తప్పు మాట్లాడినా , అన్ని రకాలుగా అది తప్పే . ఒక భారత రాష్ట్రపతి లాంటి పెద్ద మనిషి, భారత దేశ మొదటి పౌరుడు ఆ మాట చెప్పిన తర్వాత, దానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఆ రాజకీయ పార్టీకి ఉనికి వుంటుందా? అందుకని తీర్మానం మూవ్ చేయడంలో మనకు ఏమీ ఇబ్బంది కాదు. తీర్మానం మూవ్ చేయండి. మనమందరమూ సానుకూలత చూపించిన వాళ్లం అవుతాం . ఎంఎల్ఏ స్థానాలు పెరిగితే కొంత మందికే లాభం చేకూరుతుంది, కాని దళితుల ఉపాధి కోసం నేను మాట్లాడుతున్నాను. ప్రైవేటు రంగంలో మోనోపలీ రాజ్యం ఏలుతోంది, దీని మీద ప్రభుత్వ కంట్రోలు లేకుండా పోయింది. దళితులను దగ్గరికి రానియ్యకుండా వాళ్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. అందుకని రాష్ట్రపతి గారి మాటకు విలు వను ఇవ్వవలసిన బాధ్యత మన మీద వుంది. పార్లమెంటరీ సాంప్రదాయాల గురించి చెప్పే బాధ్యత కూడా మన మీద వుంది. అందుకుని రెజల్యూషన్ పాస్ చేయడంలో తప్పు లేదని మనవి చేస్తున్నాను.

(తమ పార్టీ సభ్యుల కోరిక మేరకు శ్రీ డి. నాగేందర్‌గారు తన స్థానానికి వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈరోజు రెజల్యూషన్‌ను పాస్ చేయాలని మేము చెబుతున్నాం, ప్రైవేటు సంస్థల్లో ఎస్.సి, ఎస్.టి. ఇతర కులాలకు రిజర్వేషన్ కావాలని అడుగుతున్నామంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున కోట్లాది రూపాయలు మనం మినహాయింపు ఇస్తున్నాం . ఉదాహరణకు ఇండియా సిమెంటుకు రూ. 200కోట్లు మినహాయింపు ఇచ్చాం . ఇది మొదటి పాయింట్.

రెండవ పాయింట్ ఏమంటే, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఇంగిత జ్ఞానం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థి స్తున్నారు. నేను ఆ శ్రీరాముడిని కోరుతున్నాను. ఆయన పేరుమీద వేలాది మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈరోజు రామాలయం పేరు మీద దేశంలో ఎంతో మందిని పొట్టన పెట్టుకుని, మాకు ఇంగిత జ్ఞానం లేదని, దాన్ని మాకు నేర్పాలని అనుకుంటున్నారా? ఈరోజు గుజరాత్‌లో పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ఐ విల్ నాట్ ఎలౌ ఎనీబడీ.

ఉ. 9.20

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- అధ్యక్షా, ఈ హౌసులో ★★[**] ఈవేళ మీ కళ్ల ముందే కనిపించింది. నాగేందర్ గారు మాట్లాడుతూ వుంటే పక్కన లక్ష్మణ్ గారు వ్యవహరించిన విధానం సభ చూసింది. దేశం చూసింది. ప్రపంచం చూసింది. ఇది

---

** Expunged as ordered by the Chair.

తప్పు. మీ సమక్షంలో ఇంత అన్యాయం జరగకూడదు. నాగేందర్ గారికి మీరు అవకాశం ఇచ్చారు. అతను అన్‌పార్లమెంటరీగా ఏదైనా మాట్లాడితే మాది తప్పు. అలా కాకుండా పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో మీ అనుమతితో మాట్లాడుతూ వుంటే ఆ విధంగా మీద పడటం లక్ష్మణ్ గారికి సభ్యత అనిపించుకోదు. తప్పు కూడాను. ఆ విధంగా ★★ కళ్లకు కట్టినట్లు మీకు కనిపించింది. I am sorry to witness such a thing.

(గా.సభ్యులు డా.కె. లక్ష్మణ్, ఎన్. ఇంద్రసేనారెడ్డి గార్ల నుంచి అంతరాయం)

DR. K LAXMAN : Madam Speaker, you have to permit me to speak, because he has taken my name. I have to clarify my position.

మేడమ్ స్పీకర్, గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా సీనియర్ నాయకులు. నాగేందర్ మాట్లాడుతున్నపుడు నేను దౌర్జన్యంగా అడ్డు పడ్డానని వారన్నారు. అది పూర్తిగా తప్పని ఖండిస్తున్నాను. నాగేందర్ గారు శ్రీరాముచిట పేరు మీద వేలాదిమందిని పొట్టన బెట్టుకున్నారని ప్రస్తావించినపుడు దానికి నేను అబ్జెక్షను చెబుతూ, ౧ః:ద్రా లో జరిగిన రైలు సంఘటనలో అనేకమంది మహిళలు, పిల్లలను సజీవంగా దహనం చేసిన వ్యక్తి కాంగ్రెసు ఛైర్మన్ అని, వారి కార్పొరేటర్లు అని చెప్పి, వారు ఐఎస్ఐ కార్యకలాపాలతో సంబంధం ఉన్న వ్యక్తి అని, వారికి ఎదురు జవాబు చెబుతున్నాను. దానిని వారు దౌర్జన్యంగా చిత్రీకరించడం తప్పు. ప్రతిపక్ష నాయకులు సీనియర్ నాయకులు. ఆ విధంగా చెప్పడం భావ్యం కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- మేడమ్ స్పీకర్, అది ఎవరు, ఎప్పుడు చేశారన్నదానికి అక్కడ శాసన సభ ఉంది. అక్కడ వాళ్ల ముఖ్యమంత్రి ఉన్నారు, విచారణ చేస్తారు, బయటకు వస్తాయి. ఇక్కడైతే మీరెంతైనా చేస్తారు. ఇక్కడ ఉండి సపోర్టు చేస్తూ ట్రెజరీ బెంచీలలో ఉన్నట్లే మాట్లాడతారు. Yes. అయినా అధ్యక్షా, దీనిలోకి నేను పోదలచుకోలేదు.

మేడమ్ స్పీకర్, లోక్‌సభలో మనం రిజర్వేషను పెట్టుకున్నాం. శాసనసభలో కూడా పెట్టుకున్నాం. శ్రీహరి గారు చెప్పినట్లు నియోజకవర్గాల రీకానిస్టిట్యూషనుకు పార్లమెంటులో బిల్లు పాసవుతోంది. దానికి కావలసిన కమిటీ రేపో మాపో రాబోతోంది. రిజర్వేషను అందులో పెట్టుకున్నాము. లోకల్ బాడీస్‌లో, శాసనసభలో రిజర్వేషన్సు ఇస్తూ ప్రైవేటు సంస్థలలో రిజర్వేషనుకు హౌసులో రిజల్యూషనును యూనానిమస్‌గా మూడ్ ఆఫ్‌ద హౌసు ఏ విధంగా ఉందో చూసి చేయాలి. కాంగ్రెసు పార్టీని నిందించడం కాదు. మీరు ఇంద్రసేనారెడ్డి గారిని ఏజెంట్‌గా పెట్టుకున్నారు.

MADAM SPEAKER : I am sorry to say that you are deviating the issue.

శ్రీ డి. నాగేందర్ :- ఈరోజు రాష్ట్రంలో 59 కులాల వారున్నారు. వెనుకబడిన వారున్నారు. వారందరికీ రిజర్వేషన్సు కావాలని ప్రైవేటు సంస్థలలో కూడా కావాలని కోరుతున్నాను. దయచేసి హౌసు మూడ్‌ను దృష్టిలో పెట్టుకుని ఒక రిజల్యూషనును పాస్ చేయండి. దాని ద్వారా మంచి మెసేజ్ పోతుంది.

మేడమ్ స్పీకర్ :- (శ్రీ డి. నాగేందర్‌ను ఉద్దేశించి) మీరు ఆయన పేరు తీయకుండా ఉండాల్సింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టిలు, వెనుకబడిన వారి విషయంలో న్యాయం కలగాలని, రిజర్వేషన్సు విషయంలో గ్రామాలలో ఇంకా లబ్ధి పొందని వాళ్లకు కూడా లాభం కలగజేయాలని ఈ రాష్ట్రంలో ఎస్‌సిలలో ఉన్న

అట్టడుగు స్థాయివారికి రిజర్వేషన్సు కల్పించాలని మొట్టమొదటిసారిగా తిరుపతిలో బిజెపి ఏకైక పార్టీగా ఎ,బి,సి,డిలుగా చేయాలని చెప్పింది.

( కాంగ్రెసు పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

దాని మీద వాళ్ల అభిప్రాయం చెప్పమనండి, నేను కూడా వింటాను. ఎందుకంటే, ఇదే ఇష్యూ మీద , ఈ వర్గీకరణ మీద ఈ హౌసులో డిస్కస్ చేసినపుడు ముందు దీనిని ఓకే చేశారు. యునానిమస్‌గా రిజల్యూషను పాస్ చేశారు. బయటకు వెళ్లి ఇవే పార్టీలు దానిని అపోజ్ చేశాయి. దీనిని వారికి గుర్తు చేస్తున్నాను.

తర్వాత, ఆల్ ఇండియా లెవెల్‌లో ప్రైవేటు సంస్థలలో కూడా రిజర్వేషను యొక్క విషయాన్ని డిస్కస్ చేయాలని, చర్చించాలని కూడా బీజేపీయే ముందుగా చర్చ ప్రారంభించింది. ఇది కూడా వాళ్లు గుర్తించాలి. మేము ఇది స్పష్టంగా చెబుతూ వుంటే, వాళ్లు వినకుండా ఇక్కడ నిలబడగానే ఈయన ఏదో మాకు వ్యతిరేకి అనే ధోరణితో చూస్తున్నారు తప్ప మరొకటి కాదు.

( శ్రీ డి. నాగేందర్ నుంచి అంతరాయం)

మీ వాస్తవాలు మాకు తెలియదా? ఐఎస్ఐ ఏజెంట్స్ అని పేపర్లలో వస్తోంది. ఎస్సి ల విషయంలో మీకు చిత్తశుద్ధి లేదు. ఎస్సిల వర్గీకరణ విషయలో చిత్తశుద్ధి లేదు. ప్రైవేటు సంస్థలలో రిజర్వేషను విషయంలో చిత్తశుద్ధి లేదు. మేము చాలా స్పష్టంగా ఉన్నాం. ఇది సిన్సియర్‌గా రావలసిన విషయం. దీనిని చర్చించాలి. అందరినీ ఒప్పించాలి. పార్లమెంటులో దీనిని ఓ. కే. చేయించాలి. దానికి సంబంధించిన వాస్తవాలు మాట్లాడుతూ వుంటే అడ్డుపడుతున్నారు. ఎందుకో తెలియదు. రిజల్యూషను అధికార పార్టీ వారు చేస్తారు. మేము మా అభిప్రాయాలు చెబుతున్నాం. We are for the reservation. We are not against to it. We are agreeng to your proposal. But,.. మీరు ఇక్కడ మాట్లాడటం కాదు. బయట పార్టీలో ఒప్పించండి అని పదే పదే చెబుతున్నాం.

గుజరాత్‌లో జరిగిన విషయం అందరికీ తెలుసు. అక్కడున్న కాంగ్రెసు మునిసిపల్ ఛైర్మన్ కౌన్సిలర్స్‌తో, ఐఎస్ఐ వాళ్లతో కుమ్మక్కయితే, ఈరోజు నాగేందర్ మాట్లాడుతున్నారు. 1986లో రామ మందిరం యొక్క ద్వారం తెరిచింది వాళ్లు కాదా అని అడుగుతున్నాను. శిలన్యాస్ యాక్టు తెచ్చింది వాళ్లు కాదా?

( గౌ.సభ్యులు సర్వ శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, సయ్యద్ సజ్జాద్, సున్నం రాజయ్య గట్టిగా అభ్యంతరం చెబుతూ తమ స్థానాల నుంచి ముందుకు వచ్చి నిలబడ్డారు. అంతరాయం)

MADAM SPEAKER : I will not allow anything. Kindly resume your respective seats.

( శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ సయ్యద్ సజ్జాద్ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

( శ్రీ డి. గోపాల్, డా.ఎం.తిప్పేస్వామి, శ్రీ ఎం. మారెప్ప, మరి కొందరు కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులు మరియు శ్రీ సున్నం రాజయ్య స్పీకరు పోడియం వద్దకు వెళ్లి '' రిజర్వేషన్ వ్యతిరేకి బిజెపి డౌన్ డౌన్, we demand reservation " అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

MADAM SPEAKER : I am requesting all of you to resume your seats.

( పోడియం వద్దకు వెళ్లిన సభ్యులందరూ తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

ఉ.9.30

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సమస్య ఏ విధంగా పక్కదారి పట్టించాలో అటువంటి ప్రక్రియ పూర్తిగా మీ కళ్ల ముందే జరుగుతోంది. I am really feeling bad about it.

అధ్యక్షా, సమస్య ఏమిటంటే, ఎస్‌సిలకు, వారితో బాటు వెనుకబడిన కులాలకు, తరగతులకు సంబంధించిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ప్రైవేటు వ్యవస్థలో రిజర్వేషను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇదేదో సెంటిమెంటు సమస్య కాదు. ఆకలి సమస్య. వారికి సంబంధించిన ఇబ్బంది సమస్య. సమస్యను పక్క దారి పట్టిస్తూ గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు మమ్మల్ని ఐఎస్ఐ ఏజెంట్సుగా నామకరణం చేశారు. మేము ఐఎస్ఐ ఏజెంట్లమా అధ్యక్షా ఆయన ప్రకారం?

అధ్యక్షా, మురళీమనోహర జోషి గారు చరిత్రను మళ్లీ రాస్తున్నారట. అసలు వాళ్లు రాసే చరిత్రలో బీజేపీయే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందని కూడా రాస్తారేమో. చరిత్రను తిరగ రాయండి, మీ చేతుల్లోనే ఉంది అధికారం. మరి మమ్మల్ని ఐఎస్ఐ ఏజెంట్సు అంటారు. భారతదేశానికి స్వాతంత్ర్యం బీజేపీనే తెచ్చిందని, అందుకనే భారతీయ జనతా పార్టీ అని పేరు పెట్టుకున్నారని కూడా అనొచ్చు. అది మీ చేతుల్లో ఉంది.

ఇంతకూ నేను సవినయంగా మనవి చేసేది, గుజరాత్‌కు సంబంధించి రైల్ మారణకాండలో ఒక మునిసిపల్ ఛైర్మన్ పాత్ర ఉందని పోలీసులు నిర్ధారించారు. అరెస్టు చేశారు. అతను కాంగ్రెసు వాడని ఆయన ఎలిగేషను. అతడు కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వాడు కాడని, ఇండిపెండెంటుగా కంటెస్టు చేసి, ఎన్నిక అయ్యాడని కాంగ్రెసు అధికార ప్రతినిధి జైపాల్‌రెడ్డి గారు 3 రోజుల క్రితం ఇచ్చిన వివరణ చూడలేదా? పేపర్లు చదవరా వీరు? మీకు కావలసినవే చదవుతారా? మిగిలిన విషయాలు చదవరా? మొత్తం మీద గుజరాత్‌కు సంబంధించిన విషయం చర్చించడానికి అవకాశం ఇస్తే ఈ హౌసులో చర్చిద్దాము. అసలు ఎక్కడ నుంచి మొదలయ్యాయి, ఎందుకు 15వ తేదీన విశ్వహిందూ పరిషత్తు వారు మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేసింది, కోర్టు ధిక్కారం చేయడానికి ఎందుకు చేసింది, ఉత్తర ప్రదేశ్‌లో ఎన్నికలలో గెలవడానికి ఎన్ని అడ్డ దారులు తొక్కవలసిన పరిస్థితి వచ్చింది, ఇవన్నీ చర్చించుదామంటే మాకు అభ్యంతరం లేదు.

అక్కడ ఏ మారణకాండ చేశారో దానిని, చేసిన వాళ్లను పూర్తిగా ఖండించవలసిందే దానిలో తిరుగు లేదు, అది టోటల్‌గా మానవీయత కాదు, రాక్షసత్వం. కొంతమంది తప్పు చేశారు కాబట్టి ఆ మతానికి చెందిన అమాయకులను వందలాది మందిని కాల్చి పేస్తే, చంపివేస్తే, అసలు శాంతి భద్రతలు గుజరాత్‌లో ఉన్నాయా లేవా అని ప్రపంచం, దేశం అంతా కోడై కూస్తూ వుంటే, ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి అంటారూ, ''గుజరాత్‌కు సంబంధించిన 5 కోట్ల మంది ప్రజల యొక్క ప్రతీకార జ్వాల'' అని. సిగ్గు. సిగ్గు తో తలవంచుకోవాలి. అటువంటి మోడీ గారిని సపోర్టు చేస్తోంది ప్రభుత్వం. అటువంటి అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని సపోర్టు చేస్తోంది.

మేడమ్ స్పీకర్ ః– అసలు గుజరాత్ విషయం ఎవర్ రెయిజ్ చేశారండీ? సబ్జెక్టు లోకి రండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– ఒక ముఖ్యమంత్రి తప్పు చేస్తే, శాంతి భద్రతలు సరిగా నిర్వహించలేకపోతే అక్కడ డిస్‌మిస్ చేసే ప్రక్రియ ఎందుకు చేయలేదు?

మేడమ్ స్పీకర్ ః– రాజశేఖరరెడ్డి గారూ, సబ్జెక్టులోకి రండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– సమస్యను ప్రక్కదారి పట్టించడం నాకిష్టం లేదు. ఆయనగారు చెప్పారు కాబట్టి, జవాబు చెప్పకపోతే రికార్డ్సులోకి సరైన మెసేజ్ పోదని గానీ, నాకీరోజు ఈ విషయం మాట్లాడవలసిన అవసరం ఇక్కడ లేదు.

మేడమ్ స్పీకర్ ః– నాగేందర్ స్టార్ట్ చేశారు గుజరాత్ ఇష్యూ. రిజర్వేషన్సుకి, గుజరాత్‌కి సంబంధం ఏమిటి?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ మహిళా బిల్లుకు కాంగ్రెసు వ్యతిరేకం అన్నారు. సపోర్టు చేయలేదన్నారు. ఇంత అన్యాయమైన, సత్యదూరమైన స్టేట్‌మెంట్ మరొకటి ఉండదు. మహిళా బిల్లు నూటికి నూరు పాళ్లూ కావాలని కోరుతున్నాం. అధికారంలో ఉన్న బీజేపీ ఆ బిల్లును ఎందుకు పెట్టలేకపోయింది? వారి చేతకానితనం తప్ప ఇంకొకటి కాదు. దీనిని మాపై రుద్దకూడదని మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ విధానానికి కాంగ్రెసు పార్టీ ఒప్పుకుంది. కేంద్రంలో పెట్టలేదన్నారువారు. నిజమే. కాదనడం లేదు. ముఖ్యమంత్రి గారు ఆల్‌పార్టీ మీటింగు పెట్టి త్రీటైర్ విధానం కావాలని యునానిమస్‌గా తీర్మానం చేసిన విషయంలో మేము పూర్తిగా భాగస్వాములం అయినప్పటికీ, మేము నేషనల్ పార్టీలో తర్వాత ఢిల్లీలో మిగిలిన అన్ని రాష్ట్రాల పంచాయతీరాజ్ మంత్రులు, ముఖ్యమంత్రులతో మాట్లాడినపుడు మా మా రాష్ట్రాలో ఐదు అంచెల వ్యవస్థ చాలా చక్కగా నడుస్తోందని, మీ దగ్గర చక్కగా పనిచేయకపోవడానికి కారణం పంచాయతీ వ్యవస్థకు ఎటువంటి డివల్యూషన్ ఆఫ్ పవర్సు లేవు అన్నారు. ఆ కార్యక్రమం జరిపించండి. ఎక్‌స్ట్రా కానిస్టిట్యూషనల్ అథారిటీ ఉంది. అక్కడ పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులకు కావలసిన అధికారాలు, డబ్బు లేవు. కాబట్టి అక్కడ పని చేయడం లేదు.
ఉ.9.40

మన రాష్ట్రంలో కూడా పంచాయితీరాజ్ వ్యవస్థకు సంబంధించి సంపూర్ణమయిన హక్కులను వారికి ఉన్న అన్ని రకాలయిన అధికారాలకు సంబంధించి డీవాల్యూయేషన్ చేయమనండి. వారికి అధికారాలు ఇవ్వమనండి. ఐదు అంచెల వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోతే అప్పుడు మాకు చెప్పండి, తప్పకుండా మేము మీ దారికి వస్తాము. మా రాష్ట్రంలో ఖచ్చితంగా జరుగుతున్నాయి కాబట్టి మా రాష్ట్రంలొ చూసయినా మీరు నేర్చుకోవాలని అంటే We being a naional party, we could see reason there and we fall in line.అందులో దాచి పెట్టవలసిన పని లేదు. మేము అడిగేదేమంటే, అప్పటికీ, ఇప్పటికీ ఈ రాష్ట్రానికి సంబంధించి పంచాయితీరాజ్ డెవెల్యూషన్ ఆఫ్ పవర్స్ ఇవ్వమనండి. ఇస్తే ఎందుకు పని చేయదు. సమస్యను పక్కదారి పట్టించకూడదు. కాంగ్రెస్ పార్టీ కేవలం ప్రచారం కోసం ఈ సమస్యను ఎత్తుతోందని అంటున్నారు. కాంగ్రెస్‌పార్టీకి దళితులపట్ల, బలహీనవర్గాలపట్ల కమిట్‌మెంట్ ఉంది.

( అంతరాయం )

మాకు బిజెపివారి సర్టిఫికేట్ అవసరం లేదు. బిజెపివారి విషయం నూటికి నూరు పాళ్లూ తెలుసు. వారిది ధనవంతుల పార్టీ, వ్యాపారస్థుల పార్టీ, పెట్టుబడిదార్ల పార్టీ, ఫ్యూడల్ పార్టీ. కాంగ్రెస్‌పార్టీ మహాత్మాగాంధి కాలం నాటి నుండి నూటికి నూరు పాళ్లూ ఈనాటి వరకూ దళితులు, బలహీనవర్గాలంటే పట్టుకొమ్మలుగా ఉంది. వారి సర్టిఫికేటు మాకు అవసరం లేదు. దళితుల కోసం ,బలహీనవర్గాల కోసం, మైనారిటీల కోసం కాంగ్రెస్ పార్టీ అప్పుడూ నిలబడింది, ఇప్పుడూ నిలబడింది, ఎప్పుడూ నిలబడుతుంది. వారి సర్టిఫికేటు మాకు అవసరం లేదు. ప్రచారం కోసం చేసే తంతు మాదన్నారు. ప్రచారం కోసం వృధాగా మాట్లాడే తంతు మాది కాదు....

మేడమ్ స్పీకర్ః రాజశేఖరరెడ్డిగారు, మినిస్టర్‌గారు మాట్లాడతారట.....

శ్రీ కడియం శ్రీహరిః ప్రశ్న షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ ఎన్‌హ్యాన్స్‌మెంట్‌కు సంబంధించింది. దళితులకు సంబంధించిన ప్రశ్న ఏదయినా వచ్చేసరికి చాలా ముందుకు వచ్చి అత్యంత ప్రేమ ప్రకటించి రాజకీయ పార్టీలు అసలుసమస్యను పక్కదారి పట్టించే విధంగా చర్చ చేస్తున్నారు. ఈ చర్చనుబట్టిచూస్తే తెలుస్తుంది. వారికి మా పైన మా జాతి అభివృద్ధిపైన ఏ విధమయిన ప్రేమ ఉందో తెలుస్తుంది.

( కాంగ్రెస్ పార్టీ నుండి ' ఆహో, ఓహో ' )

( అంతరాయం )

వారి ఆహో, ఓహోలు నాకు అవసరం లేదు. వారి సర్టిఫికేట్ నాకు అవసరం లేదు. స్వాతంత్ర్యం వచ్చి 56 సంవత్సరాలు అయింది. 45 సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈనాడు దేశంలో, రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, బలహీనవర్గాలయొక్క ఆర్థిక, సామాజిక, విద్యారంగ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో చూస్తే దానికి పూర్తి బాధ్యత వహించవలసింది కాంగ్రెస్ పార్టీ వారే. ఆ విషయాన్ని మరచిపోయి మేము ఏదో ఉద్ధరించామంటారు.

మమ్ములను వోట్ బ్యాంక్‌గా వాడుకున్నారు. మమ్ములను అమాయకులను చేసి విద్యకు దూరంగాపెట్టి పాఠశాలలకు వెళ్లనివ్వకుండా చేసి, జీతగాళ్లుగా, పాలేర్లగా పెట్టుకొని వోట్ బ్యాంక్‌గా ఉపయోగించుకొని పరిపాలన చేశారు తప్ప ఏనాడూ కూడా ఈ జాతుల అభివృద్ధిపట్ల చిత్తశుద్ధితో పని చేయలేదు. ఏమయినా ఈ జాతులకు లాభం జరిగిందని అంటే థ్యాంక్స్ టు లేట్ ఎన్.టి.రామారావుగారు. రిజర్వేషన్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేసింది వారే. 14 శాతం నుండి 15 శాతం ఎస్.సిలకు రిజర్వేషన్ పెంచింది ఎన్.టి. రామారావుగారే. షెడ్యూల్డులు తెగలవారికి 4 నుండి 6 శాతానికి పెంచింది ఎన్.టి.రామారావుగారే. ఆ రోజు అంబేద్కర్‌గారు రాజ్యాంగంలో ఈ కులాలవారికి అవకాశాలు కల్పిస్తే ఆ అవకాశాలను సద్వినియోగపరచింది ఎన్.టి.రామారావుగారు. డా.బి.ఆర్. అంబేద్కర్‌కి భారతరత్న ఇచ్చింది ఎవరు? అదే విధంగా, అంబేద్కర్‌గారి నిలువెత్తు చిత్రపటాన్ని సెంట్రల్ హాలులో పెట్టింది ఎవరని అడుగుతున్నాము. ఈనాడు డా.బి.ఆర్. అంబేద్కర్‌గారి పేరును ఈ జాతులవారు, వచ్చే జనరేషన్ గుర్తు పెట్టుకోవాలనే ఆలోచనతో ప్రతీ జిల్లాలో అంబేద్కర్ భవనాన్ని కట్టించింది ఎవరు? వారు ఎందుకు ఈ కపట ప్రేమ వొలకపోస్తున్నారు?

1983.84లో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల బాలబాలికల కోసం ఉన్నత ప్రమాణాలను విద్యారంగంలో వారికి అందించాలనే దిశలో మొట్టమొదటిసారిగా గురుకుల పాఠశాలవ్యవస్థను నెలకొల్పింది ఎన్.టి.రామారావుగారేకదా! ఈనాడు ఈ

రాష్ట్రంలో లక్షలాదిమంది షెడ్యూల్డు కులాలు తెగలవారు, బలహీనవర్గాలు, మైనారిటీలు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారంటే అది ఆ రోజు ఎన్.టి.రామారావుగారు ప్రసాదించిందే. బలహీనవర్గాలవారి రిజర్వేషన్ గురించి మాట్లాడుతున్నారు. 1985లో పంచాయితీరాజ్ చట్టంలో 25 శాతం రిజర్వేషన్‌ను బిసిలకు కల్పించిన ఘనత ఈ ఎన్.టి.రామారావుగారి తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. దీనికి రాజశేఖరరెడ్డిగారు సమాధానం చెప్పాలి. లా ఆఫీసర్స్ పోస్టులకు రిజర్వేషన్ క్యాన్సిల్ చేస్తూ, లా ఆఫీసర్స్‌కి ఎస్.సిలు అర్హులు కారాఅని అడిగితే, ఆనాడు మైసూరారెడ్డిగారు కాదు, సమరసింహారెడ్డిగారు ఏమన్నారంటే కావాలంటే రికార్డుతెరచి చూడమనండి. మెరిట్ కెనాట్‌బీ డిస్‌కరేజ్డ్‌అని అన్నారు. షెడ్యూల్డు కులాలవారికి మెరిట్ లేదా? ఈనాడు షెడ్యూల్డు కులాలవారి తెలివితేటలు చూసినట్లయితే వారు ఎవరికీ తీసిపోరుఅనేది మన గురుకుల పాఠశాలల ద్వారా తెలుస్తోందని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను.

ఇంకోక విషయం రాజశేఖరరెడ్డిగారు చెప్పారు, పంచాయితీరాజ్ చట్టానికి సంబంధించి మేము త్రీటైర్ పెట్టుకున్నాము, కేంద్రంలో ఫైవ్ టైర్ ఒప్పుకున్నారు అని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఒక పాలసి, కేంద్రంలో ఒక పాలసీనా? షెడ్యూలు కులాల క్యాటగరైజ్‌కి సంబంధించి ఈ రోజు ఈ హౌజ్‌లో యునానిమస్ రెజల్యూషన్ చేసి పంపిస్తే అక్కడ అపోజ్ చేశారు. ఈరకంగా డబుల్ రోల్ ప్లే చేస్తూ, వారిని నమ్మించి వారిని వోట్‌బ్యాంక్ చేసే రోజులు పోయాయి. ఈనాడు ఎన్‌హ్యాన్స్‌మెంట్‌కి సంబంధించింది, ప్రైవేట్ కంపెనీలలో, ప్రైవేట్ ఇండస్ట్రీలలో రిజర్వేషన్ కావాలని అనుకున్నారో, నిజంగా వారికి ప్రేమ ఉంటే నేను అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసేదేమంటే, కేంద్ర స్థాయిలో తమ తమ రాజకీయ పార్టీలతో విస్తృత సమావేశాలు ఏర్పాటు చేసి ఆ రాజకీయ పార్టీలలో తీర్మానాలు చేసి కేంద్రప్రభుత్వంపై వత్తిడిని తీసుకురమ్మంటున్నాను. అందులోతెలుగుదేశం పార్టీ ముందుగా ఉంటుంది. వెనుదిరిగే సమస్య లేదు. మేము ఆ విషయంలో మా పార్టీతో, ప్రభుత్వంతో చర్చించి సభ ముందుకు వస్తామని తెలుపుతున్నాను.

లేనిపోని ప్రేమ వద్దనీ, లేని కార్యక్రమాలు చేయవద్దని అంటున్నాను. జస్టిస్ పున్నయ్యకమీషన్ వేసింది ఎవరు? ఆ రెకమెండ్‌షన్స్ యాక్సెప్ట్‌చేసింది ఎవరు? బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌ని భర్తీ చేసింది ఎవరు? మాకు లేని చిత్తశుద్ధి వీరికి ఎక్కడిది? కపట ప్రేమ ఎందుకు ప్రకటిస్తున్నారో తెలియడం లేదు. కేంద్రస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ వైఖరి స్పష్టంగా తెలిసినప్పుడు కాంగ్రెస్‌పార్టీకన్నా ఒక్క అడుగు తెలుగుదేశం పార్టీ ముందుగానే ఉంటుందితప్ప వెనుకంజ వేసే సమస్య లేదు.
ఉ.9.50

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందైతే, I was on my legs. మీరు అడిగారు కాబట్టి, ఆయన ఒక చిన్న క్లారిఫికేషన్ అంటే ఐ ఈల్డెడ్. నేను ఈల్డ్ అయితే ఆయనగారు ఉపన్యాసం చేసారు. నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె.విద్యాధర రావు : ఎవరు ఉపన్యాసం చేసారో రికార్డ్స్ తెప్పించి చూడండి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మొత్తం మీద శ్రీహరి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దళితులకు ఏమి చేసిందని అడుగుతున్నారు. అయ్యా, శ్రీహరి గారూ, ఈ రోజు మీరు ఇక్కడ కూర్చున్నారు అంటే, కేవలం కాంగ్రెస్ పార్టీ కారణం తప్ప మరొకటి కానే కాదు. మీరు ఈవాళ మంత్రి అయ్యారంటే, కాంగ్రెస్ పార్టీ తప్ప మరొక కారణం కాదు. దళితులకు అన్ని రకాలుగా వారికి కావలసిన అన్ని సమస్యలూ తీరాయా అంటే తీరలేదు అనే విషయంలో ఒప్పుకుంటాము కాని అటువంటి ప్రక్రియలో, ఆ కార్యక్రమాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి బి.జె.పి. నుంచి సర్టిఫికెట్ అవసరం లేదు, తెలుగుదేశం పార్టీ నుంచి, శ్రీహరి గారి నుంచి సర్టిఫికెట్ అవసరం లేదు.

(శ్రీ ఎం.ఎ. వేమ చే అంతరాయం)

అంబేద్కర్ గారు ఆ రోజు కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీకి ఎన్నిక కాకపోయినా, ఆయనను ప్రత్యేకంగా కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీకి కో-ఆప్ట్ చేసుకుని, ఆయనను ముందర పెట్టి రాజ్యాంగాన్ని రచించిన ఘన కీర్తి కాంగ్రెస్ పార్టీది. మహాత్మా గాంధీగారి పట్ల వున్న కమిట్‌మెంట్ గురించి కూడా వీరి దగ్గర నుండి సర్టిఫికెట్ భారత దేశం తీసుకోవలసిన పని లేదు. అంబేద్కర్ గారు ఏదైతే దారి చూపించారో, ఆ దారిలోనే ముందుకు పోతున్నాము తప్ప మరొక కార్యక్రమం కాదు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే వెట్టి చాకిరీలో వున్నారు. కేవలం ఫ్యూడల్ వ్యవస్థలో దళితులు కాని, గిరిజనులు కాని, బలహీన వర్గాలు కాని మగ్గిపోయాయి. అటువంటి వెట్టి చాకిరీలను పూర్తిగా తీసి వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఫ్యూడల్ వ్యవస్థను పూర్తిగా తీసివేసింది కాంగ్రెస్ పార్టీ. అసలు ఇందిరా గాంధీ గారిని గురించి ఏ ఒక్కరైనా, ఎప్పుడైనా మాట్లాడాలంటే ముందు దళిత జనోద్ధరణ గురించి మాట్లాడే తరువాతే ఇందిరా గాంధీ గారి గురించి మాట్లాడాలి.

ఇందిరా గాంధీ గారు, దళిత జనోద్ధరణ – ఈ రెండూ ఒకే మూస లోని అంశాలు. అధ్యక్షా, ఆమె ఉఛ్వాస నిశ్వాసాలలో ఎప్పుడూ దళిత జనోద్ధరణ వుండేది. ఆమె బ్యాంకుల జాతీయీకరణ చేసింది. ఆమె 20 సూత్రాల ప్రణాళికలను రచించింది. భూ సంస్కరణలను తీసుకొచ్చింది. ప్రతి విషయంలోనూ దళితులకు అన్ని విధాలుగానూ మేలు చేసింది. ఫ్యూడల్ వ్యవస్థను రద్దు చేసింది, రాజ భరణాలను రద్దు చేసింది. గురుకుల పాఠశాలలను రామారావు గారు పెట్టారని అంటున్నారు. చరిత్ర తెలియదు శ్రీహరి గారికి. గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ. మీకు చరిత్ర తెలియదేమో, తెలుసుకోండి అంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

ప్రత్యేకమైన, రాజ్యాంగపరమైన రక్షణలు దళితులకు ఇప్పించింది కాంగ్రెస్ పార్టీ తప్ప మరొకటి కాదు. మీ సర్టిఫికెట్ మాకు అవసరం లేదు. ఈవాళ శ్రీహరి గారు అంటున్నారు, రామారావు గారు హరిజనులకు, గిరిజనులకు చాలా చేసారు, వారికి సంబంధించిన రిజర్వేషన్లు అన్నీ పెంచారని అంటున్నారు. రామారావు గారు అన్నీ చేసారని చెబుతున్నారు, చంద్రబాబు నాయుడు గారు ఏమీ చేయలేదని చెబుతున్నారు. అన్ని విధాలుగా బాగా చేసిన రామారావు గారిని వెన్నుపోటు ఎందుకు పొడిచారు? అన్ని విధాలుగా మేలు చేసిన రామారావు గారికి చెప్పులు వేసారు కదా. వారికి చెప్పులు వేయడం న్యాయమా? తప్పు కదా.

(కాంగ్రెస్ బెంచెస్ నుంచి 'షేమ్, షేమ్' అని వినవచ్చింది)

రామారావు గారి గురించి మాట్లాడే అర్హత శ్రీహరి గారికి, తెలుగుదేశం పార్టీలో ఇక్కడ కూర్చున్న ఏ ఒక్కరికీ లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

I am quoting a rule. ఈవాళ సమస్యల్లా షెడ్యూల్డు కులాలకు, జాతులకు, బలహీన వర్గాలకు సంబంధించి రిజర్వేషన్లను ఏర్పాటు చేయవలసిన అవసరం పూర్తిగా వుంది. ఇది సెంటిమెంట్ సమస్య కాదు, ఆకలి సమస్య. వారికి ఉద్యోగాలు లేక చాలా కాలం ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఆ ప్రక్రియ మొదలు కావాలి. అటువంటి పరిస్థితుల్లో మనమందరమూ ఆలోచిస్తున్నపుడు భారత రాష్ట్రపతి ఒక మార్గాన్ని చూపించారు. ఆ మార్గంలో పయనించవలసిన అవసరం, బాధ్యత ప్రతి ఒక్కరికీ వుంది. మా పార్టీకి సంబంధించి ఇక్కడ కాని, అక్కడ కాని, ఎటువంటి భేదాలు లేవు. తప్పనిసరిగా మేము కట్టుబడి వున్నాము,

హరిజనోద్ధరణ గురించి, వెనుకబడిన కులాలు, జాతులకు మేలు చేసే విషయంలో మీ దగ్గర ట్యూషన్స్ నేర్చుకోవలసి ఖర్మ పట్టలేదు.

రూల్ 34 ప్రకారం we want to congratulate the President of India. The Rule 34 reads, 'Resolution of congratulation or condolence may, with the permission of the Speaker and subject to the provisions regulating the discussion of resolutions, be moved at any time.' ఈవాళ ఈ హౌజ్‌లో మూడ్ చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన దళిత సభ్యులు, శ్రీహరి లాంటి వారు తప్ప, అందరూ ఈ రిజల్యూషన్ కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. అసలు రిజల్యూషన్ కావాలని అడిగింది, తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు స్వామిదాస్ గారు. ఆయనను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. స్వామిదాస్ గారు అడిగిన మేరకు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా స్పందిస్తోంది. ఏ విధంగా తేడా వుండ కూడదు, ఏ ఒక్క రోజూ ఆలస్యం వుండ కూడదు. ఒక్క నిమిషం ఆలస్యం చేసినా కూడా మనం పాజిటివ్ సిగ్నల్స్ పంపించిన వారం కాకుండా పోతాము. తప్పకుండా ఈ రిజల్యూషన్ కార్యక్రమాన్ని మొదలు పెట్టి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను కంగ్రాట్యులేట్ చేస్తూ, పార్లమెంట్‌ను రిక్వెస్ట్ చేస్తూ, అవసరమైన మేరకు కాన్‌స్టిట్యూషన్‌కు అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చి, ప్రైవేటు రంగంలో కూడా షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన కులాలకు, సంబంధించిన రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రిజల్యూషన్‌ను మీరు మూవ్ చేసినా మాకు అభ్యంతరం లేదు, లేకపోతే మేము మూవ్ చేస్తాము, మీరు సపోర్ట్ చేయండి. With the permission of the Chair, I will move the Resolution. Shall I move the Resolution.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారు ఈ సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే, 1983వ సంవత్సరంలో మనమంతా శాసన సభ్యులుగా ఎన్నికయ్యాము. అప్పుడు తమరే సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు ఈ రాష్ట్రానికి.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీ హయాంలో, 1983వ సంవత్సరంలో 46 రెసిడెన్షియల్ స్కూల్స్ పెడితే, అవి ఈనాడు 230 స్కూల్స్‌కు పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ పెట్టింది?

(కాంగ్రెస్ సభ్యులచే తిరిగి అంతరాయం)

తరువాత దళిత వర్గాలకు సంబంధించి, షెడ్యూల్డు తెగలకు సంబంధించి రిజర్వేషన్లను నూటికి నూరు శాతం ఖచ్చితంగా అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా, 1961లో రిజర్వేషన్లకు సంబంధించిన జి.ఒ. వస్తే, రిజర్వేషన్ ఎన్‌హాన్స్‌మెంట్‌కు సంబంధించి సమగ్రమైన జి.ఒ.లు వచ్చాయి అంటే, అది ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలో అని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ వున్నంత కాలం ఎప్పుడూ కూడా రిజర్వేషన్లను ఎన్‌హాన్స్ చేయలేదని నేను మనవి చేస్తున్నాను. 1983వ సంవత్సరంలో కాని, 1986వ సంవత్సరంలో కాని, రిజర్వేషన్లను ఎన్‌హాన్స్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు వారు మొసలి కన్నీరు కారుస్తున్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ గారి పేరును వారు తరచూ ఉపయోగిస్తున్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ గారు, తాను ఎంతో ఆవేదన చెంది, ఆయన ఒక పుస్తకం వ్రాసారు. కాంగ్రెస్ పార్టీ

ఎటువంటి సహాయమూ కూడా దళితులకు చేయలేదు, దళితులకు అన్యాయం చేసారని చెప్పి స్వయంగా బి.ఆర్. అంబేద్కర్ గారు ఆ పుస్తకంలో వ్రాసిన విషయం సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.
ఉ.10.00

దీని మీద డిబేట్ జరగవలసిన అవసరం లేదు. వివిధ రాజకీయ పక్షాలు చర్చించిన తరువాత తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీకి సంబంధించి ఎవరికీ కూడా మేము తీసిపోము, అందరికన్నా ముందుగా ఉంటామని తెలియచేస్తున్నాను. ముందు పార్టీస్థాయిలో చర్చ జరిగితే బాగా ఉంటుందని నేను సూచిస్తున్నాను. జస్టిస్ పున్నయ్య కమీషన్ లాంటి కమీషన్ భారతదేశంలో ఎక్కడా లేదు. అత్యాచారాలకు గురయినప్పుడు కానివ్వండి, అంటరానితన నిర్మూలన కొరకు కానివ్వండి ఒక రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమీషన్‌ను వేసిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని తెలియచేస్తున్నాను. సిఫారసులన్నింటిని కూడా అమలుచేసిన ప్రభుత్వం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని నేను తెలియచేస్తున్నాను. పార్టీల స్థాయిలో చర్చలు జరిగిన తరువాతనే ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, రెండు మూడు విషయాలు ప్రస్తావించారు. నేను సబ్జక్ట్‌కి వస్తాను. సబ్జక్ట్ నుండి పారిపోయే వ్యక్తిని కాను. వారు అడిగిన రెండు, మూడు విషయాలు చెబుతాను. వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. మన రాష్ట్రంలో రెండు రకాలయిన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. 1) కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న నవోదయ పాఠశాలలు. 2)షెడ్యూల్డు కులాల, తెగల బాలబాలికలకు గురుకుల పాఠశాలలు. నవోదయ పాఠశాలలు జనరల్ స్కూల్స్. అందులో కొద్దిమేరకు మాత్రమే రిజర్వేషన్ ఉంటుంది. 1983-84లో రాజశేఖరరెడ్డిగారు తెలుసుకోవలసిన విషయం, ఎక్స్‌క్లూజివ్‌గా షెడ్యూల్డు కులాలు, తెగలకోసం ఈ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలను ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వం. అప్పుడు తమరే సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్నారు. అది వేరే విషయం. కడియం శ్రీహరిగారు ఈనాడు అసెంబ్లీలో కూర్చోడానికి కారణం మేమేనని వారన్నారు. వారి అమాయకత్వానికి ఏమి చెప్పాలో నాకు తెలియడం లేదు. నాకు ఈ అవకాశాన్ని కల్పించింది రాజ్యాంగం, బి.ఆర్. అంబేద్కర్‌గారు తప్ప కాంగ్రెస్‌పార్టీగానీ, రాజశేఖరరెడ్డిగారు కానీ కాదు.

అదే విధంగా, ఇంకొక విషయం చెప్పాలి. ఎన్.టి.రామారావుగారిని వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఆ ఆలోచన మాకు లేదు. వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రులను మార్చే అలవాటు రాజశేఖరరెడ్డిగారికి ఉంది తప్ప మాకు లేదు. చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా మేము ఉన్నాము. చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ప్రజలు మమ్ములను ఆశీర్వదించారు. మేము రెండవ సారి వచ్చాము. మళ్లీ మమ్ములను గెలిపించారు. చివరకు సబ్జక్ట్‌కి వస్తాను. మరొకసారి అన్ని రాజకీయపార్టీలకు అపీలు చేస్తున్నాను. ఒకవేళ వారికి దళితజాతులపైన నిజమయిన ప్రేమ ఉంటే, దళిత జాతులకు సంబంధించిన రిజర్వేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేయాలనే చిత్తశుద్ధి వారి మనసులో ఉంటే వారి పార్టీ ఫోరమ్‌లలో విస్తృత ంగా చర్చించమనండి.

కేంద్రంలో పార్టీలపరంగా రెజల్యూషన్స్ చేయమనండి. పార్లమెంట్‌లో అన్నిపార్టీల ద్వారా ఈ రెజల్యూషన్‌ని ఏకగ్రీవంగా మూవ్ చేద్దాము. పార్లమెంట్‌లో మాపార్టీపరంగా నిర్ణయం తీసుకొని ఈ రిజర్వేషన్‌ని మూవ్ చేయడానికి మేము ముందు ఉంటాము తప్ప రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయవద్దని చెబుతున్నాను. చిత్తశుద్ధి ఉంటే మేము చేసే అపీల్‌తో ఏకీభవించి ముందుకు వచ్చి పార్టీల స్థాయిలో చర్చ జరిగేటట్లు అంగీకరించాలని తమద్వారా కాంగ్రెస్ పార్టీ రాజశేఖరరెడ్డిగారిని కోరుతున్నాను.

డా.యం.వి. మైసూరారెడ్డి(కమలాపురం): పాయింట్ ఆఫ్ ఆర్డర్. మంత్రిగారు మాట్లాడుతూ, మాట్లాడుతూ ఏదో లీగల్ అడ్వైజర్స్‌ని అపాయింట్ చేసేటప్పుడు మైసూరారెడ్డిగారని నా పేరు అన్నారు....

మేడమ్ స్పీకర్: మళ్లీ కరెక్ట్ చేసుకున్నారు...

డా.యం.వి. మైసూరారెడ్డి: వారు విత్‌డ్రా చేసుకుంటే సరే...

శ్రీ కె. జయరాం : సభలో షెడ్యూలుజాతులకు సంబంధించిన ఇష్యూ ఏదయినా వచ్చినప్పుడు ఇద్దరు, ముగ్గురు బలవంతంగా చేరి ఈ ఇష్యూని పైకి రాకుండా చేసి దానిని హుష్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రశ్న ఎస్.సి వెల్ఫేర్‌కి సంబంధించింది. ఎస్.సి లెజిస్లేటర్స్ అవతల, ఇవతల ఉన్నారు. వారి అభిప్రాయాలు తెలుసుకోవడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది. కొన్ని చారిత్రాత్మకమయిన విషయాలు చెప్పి సభను తప్పుదోవ పట్టించడం జరిగింది. శ్రీహరిగారు చెప్పినట్లు రిజర్వేషన్ సిస్టం మేము ఇచ్చాము. మా దయాదాక్షిణ్యాల మీద బ్రతుకుతున్నారని చెప్పిన సంధర్భాలు ఈ కాంగ్రెస్ పార్టీకి చాలా ఉన్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: రిజర్వేషన్ విషయంలో రిజర్వేషన్‌ని పొడిగించాలని ప్రపోజల్‌పెట్టి పార్లమెంట్‌లోదానిని పాస్ చేసింది మా బిజెపి ప్రభుత్వమే. జనరల్ సీట్లలో ఎస్సి, ఎస్‌టిలను నిలబెట్టి గెలిపించిన పార్టీ మా పార్టీనే. ఈనాడు మా సత్యనారాయణగారు ఎస్.టి అయినా జనరల్ సీట్‌లో నిలబడి గెలవబడ్డారు. అనేక సందర్భాలలో ఆ విధంగా కండక్ట్ చేశాము. ఈనాడు పార్లమెంట్‌లో మిగతా అసెంబ్లీలలో అత్యధిక స్థానాలు ఎస్.టి, ఎస్.సిలకు సంబంధించి మా పార్టీ నుండే ఉన్నారు. మా పార్టీ నుండి గెలిచినవారని వారు గుర్తుంచుకోవాలి.(కాంగ్రెస్‌వారిని చూపిస్తూ)ప్రమోషన్స్ విషయంలో అనేక సంవత్సరాల నుండి అది అక్కడే ఉన్నా, మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రమోషన్స్ విషయంలో కూడా రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఏ,బి,సి,డి వర్గీకరణవిషయంలో మా పార్టీ అందరికన్నా ముందుగా రిజల్యూషన్‌ను పాస్ చేసింది. దానిని ముందుకు తీసుకువచ్చింది. ఈ హౌజ్‌ను మిస్‌లీడ్ చేసింది, సబ్జక్ట్‌ని తప్పుదోవ పట్టించింది మేము కాదు....

ఉ.10.10

(అంతరాయం )

అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ఈ రాష్ట్రములో దళిత వ్యతిరేకులు కానీ, జాతి వ్యతిరేకులు కానీ ఎవరైనా ఉన్నారంటే వారి (కాంగ్రేస్) పార్టీలోనే ఉన్నారు. మా పార్టీలో లేరు. బీదల పేర్లు చెప్పుకొని కాసులు దండుకొన్నవారు కాంగ్రేస్ పార్టీ వారు, మేము కాదని తెలియజేస్తున్నాను. మేము సిన్సియర్‌గా ఉన్నాము. వారి దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదు.

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇస్యూ ఒకటైతే, చాలా విషయాలు చాలా విధాలుగా మాట్లాడడం జరిగింది. ఒక విషయయం మనవి చేస్తున్నాను. We should know the difference between Indian National Congress and Congress I. అందుకని నిన్న స్పీచ్‌లో కూడా చెప్పాను. మహాత్మాగాంధీ గారు ఈ కాంగ్రెస్‌ని రద్దు చేయమన్నారని చెప్పాను. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున it was not just like party మొత్తం భారతదేశంలో ఉన్న ప్రజలందరూ స్వాతంత్ర్యాన్ని కోరుకొని, కలసికట్టుగా పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకోవడం జరిగింది. అంతేకానీ ఈ కాంగ్రెస్ కాదు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యములో భారతదేశంలో ఉన్న అన్ని పార్టీలు కలసి పోరాటం చేశారని తెలియజేస్తున్నాను. ఆనాడు అంబేద్కర్ గార్ని కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీకి ఛైర్మన్‌గా చేయడానికి గల కారణాన్ని కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో రూలాఫ్ రిజర్వేషన్ పై జరిగిన డిబేట్‌ని రాజశేఖరరెడ్డి గారు, వారి నాయకులు ఒకసారి చదివితే తెలుస్తుంది. ఆనాడు ఉన్న కాంగ్రెస్ నాయకులు కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీకి ఛైర్మన్‌గా లండన్ నుండి కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్ అయిన లార్డ్ జిన్నింగ్‌ని తీసుకురావడానికి ప్రయత్నిస్తే, మహాత్మాగాంధీ గారు బయట నుండి ఎవర్నీ తేనక్కరలేదని, అంబేద్కర్ గారు ఉన్నారని, ఆయన్ని ఛైర్మన్‌గా చేస్తే బాగుంటుందని చెప్పి చేశారు. ఆనాడు కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గార్ని నియమిచడానికి ఒప్పుకోలేదు. కావాలంటే ఆనాటి డిబేట్స్‌ని చూడండి. ఈ రూలాఫ్ రిజర్వేషన్‌ని చాలా మంది వ్యతిరేకించారు. వ్యతిరేకమైన అభిప్రాయాలు చెప్పారు. సామాజికమైన మార్పు రావాలంటే రూలాఫ్ రిజర్వేషన్ ఒకటి పెట్టాలని అంబేద్కర్ గారు నిర్ణయం తీసుకొని పట్టుదలతో రాజ్యాంగములో ఆ ప్రొవిజన్‌ని పెట్టారే తప్ప మీ కాంగ్రెస్ వారు కాదని తెలియజేస్తున్నాను. ఇప్పుడు ఇక్కడ మొసలి కన్నీరు కార్చవద్దని వారికి తెలియజేస్తున్నాను. అధికారంలో ఉంటే ఒక అభిప్రాయం, అపోజిషన్‌లో ఉంటే మరో అభిప్రాయం వీరు వ్యక్తం చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ ఆనాడు లా ఆఫీసర్స్‌కి రూలాఫ్ రిజర్వేషన్ పెట్టింది. దానిని ఈ ప్రభుత్వం (కాంగ్రెస్) అధికారంలోకి రాగానే రద్దు చేశారు. మేము అపోజిషన్‌లో, ఈనాడు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబునాయుడు గారు, ఆనాడు డెప్యూటీ లీడర్‌గా ఉన్న విద్యాధరరావు గారు, మేము అంతా కలిసి లా ఆఫీసర్స్ కి సంబంధించిన రూలాఫ్ రిజర్వేషన్ ఎందుకు రద్దు చేశారని ప్రశ్నిస్తే, ఆనాడు న్యాయ శాఖ మంత్రిగా ఉన్న శ్రీ డి.కె.సమరసింహారెడ్డి గార$ "merit cannot be a casuality for the sake of reservation". ఈ మాటలు మన రికార్డుల్లో ఉన్నాయి. ఈ అసభ్యకరమైన మాటలు, బలహీన వర్గాలను కించపరిచే విధంగా మంత్రి మాట్లాడిన మాటల విషయమై ఆ నాడు ఆ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఖండించలేదు. That was taken as the policy of the Government on the day. ముఖ్యమంత్రి గారు కూడా మాట్లాడకుండా కూర్చొన్నారు. అధికారంలో ఉంటే ఒక విధంగా, అధికారంలో లేకపోతే మరో విధంగా వీరు మాట్లాడతారు. మైసూరారెడ్డి గారు, దివాకరరెడ్డి గారు కూడా ఆనాడు మంత్రి వర్గంలో ఉన్నారు. "Merit cannot be a casuality for the sake of reservation". అని చెపితే ప్రక్కన వీరంతా ఉండి ఊరికే కూర్చొన్నారు. అధికారంలో వీరు లేనప్పుడు మొసలికన్నీరు కారుస్తూ అధికారంలోకి రావడానికి వేసే ఎత్తుగడ అని తెలియజేస్తున్నాను. వీరికి బలహీనవర్గాల యెడ ప్రేమ అభిమానం లేదు. వీరికి అదే ఉండి ఉంటే అంబేద్కర్ ఆశించిన సోషియో, ఎకనమిక్, పొలిటికల్ గెయిన్స్ ఇప్పటికే వచ్చివుండేవి. సమ సమాజం ఏర్పడేది. వీరు 45 సంవత్సరాలుగా చేసిన పాలసీల వల్ల బలహీనవర్గాల వారు బలహీనులుగానే ఉన్నారని తెలియజేస్తున్నాను. ఆనాడు తెలుగుదేశం పార్టీ మురళీధర్ కమీషన్ వేస్తే అల్లర్లు సృష్టించింది ఎవరు? అదేవిధంగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మండల కమీషన్‌ని ఏర్పాటు చేస్తే అల్లర్లను సృష్టించిందెవరని అడుగుతున్నాను. మీరు అపోజిషన్‌లో వుండి ఇటువంటి కార్యక్రమాలు చేశారు. ఈనాడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. వీరికి బలహీనవర్గాల వారిపై ప్రేమ లేదు. చరిత్ర మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు మీరు ఏమీ చేయనే లేదు. ఆనాడు అంబేద్కర్ గారు చట్ట సభలకు రిజర్వేషన్ పెట్టారు. ఎన్.టి. రామారావు గారు స్థానిక సంస్థలకు రిజర్వేషన్ పెట్టారు. దీనివల్ల శ్రీహరి తదితరులు చట్ట సభల్లోకి రావడం జరుగుతోందే తప్ప మీ కాంగ్రెస్ ప్రమేయం ఒక్క శాతమైనా లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పంచాయితీ రాజ్ సిస్టమ్‌లో త్రీ టైర్ విషయమై అందరం కలిసి రిజొల్యూషన్ చేసి పంపించాము. కేంద్రానికి పంపిన తరువాత, వారి (కాంగ్రెస్) నేషనల్ పాలసీ వేరుగా ఉందని రాజశేఖరరెడ్డి గారు క్లియర్‌గా చెప్పారు. స్టేట్ పాలసీకి, నేషనల్ పాలసీకి చాలా తేడా ఉంటుందని , వారు వేరే నిర్ణయాలు తీసుకొంటారని అన్నారు. పొలిటికల్ పార్టీలు వేరే నిర్ణయాలు తీసుకొంటాయి. మీరు ఇక్కడ వేరే నిర్ణయాలు తీసుకొంటారు.

ఇక్కడ మీరు నిర్ణయాలు తీసుకొనే ముందు జాతీయ స్థాయి లీడర్స్‌తో సంప్రదించి వారిని ఒప్పించండి. మీ పార్టీ ఫోరంలో డిస్కస్ చేయండి. అన్ని పార్టీల వారు వారి వారి పార్టీల ఫోరంలో డిస్కస్ చేస్తారు. ఇది మేజర్ ఇష్యూ. కాబట్టి ఆల్ పొలిటికల్ పార్టీలు ఎట్లా స్పందించాలో స్పందిస్తారు. ఏదో రాజమండ్రిలో ఒకటి చేశాము, హైదరాబాద్‌లో ఒకటి చేస్తాము, ఢిల్లీలో ఒకటి చేస్తామనే విధంగా ఉండడానికి వీలు లేదు. రాజకీయాల నిమిత్తం పాలసీలు చేయరాదు. రాజకీయాల నిమిత్తం రిజొల్యూషన్ చేయకూడదు. మనం చేసే రిజొల్యూషన్ పక్కాగా ఉండాలంటే ఒక యునానిమిటి ఉండాలి. అందుచేత మీ నేషనల్ పార్టీ లీడర్స్‌తో మాట్లాడండి. మిగతా పార్టీల వారు కూడా వారి వారి లీడర్స్‌తో మాట్లాడతారు. ఈ విషయంలో నేషనల్ కన్‌సెన్సస్ రావాల్సిన అవసరం ఉంది. అది వచ్చిన తరువాత పార్లమెంటులో మూవ్ చేయాల్సిన అవసరం ఉంది. మీ లీడర్ గార్ని పార్లమెంట్‌లో మూవ్ చేయమనండి. అక్కడ అన్ని పార్టీలు స్పందిస్తాయని మనవి చేస్తున్నాను. చిట్టచివరగా మనం రిజొల్యూషన్ చేసేప్పుడు కొన్ని పద్ధతులు ఉన్నాయి.
ఉ. 10.20

రూల్ 80 కింద స్టాట్యుటరీ రెజల్యూషన్, అదే విధంగా రూల్ 29 కింద ప్రైవేట్ రెజల్యూషన్. ఇందాక రాజశేఖర రెడ్డిగారు కోట్ చేసిన రూల్ తప్పు. అది ఓన్లీ ఎవరినయినా అప్రిషియేట్ చేయడానికి గానీ, లేకపోతే ఎవరికయినా కండోలెన్స్ పెట్టాలన్నా ఉపయోగపడే రెజల్యూషన్. జనరల్ రెజల్యూషన్‌కి మనకు రెండు క్యాటగిరీలు వున్నాయి. ఒకటి రూల్ 29 కింద, ప్రైవేట్ మెంబర్ ఎవరైనా రెజల్యూషన్ మూవ్ చేయవచ్చు. లేకపోతే రూల్ 80 కింద స్టాట్యుటరీ రెజల్యూషన్ అంటే గవర్నమెంట్ రెజల్యూషన్స్ వుంటాయి. అందుచేత రూల్ 29 కింద రెజల్యూషన్ మూవ్ చేయాలంటే దానికి ముందు నోటీసు యివ్వాలి. అలా యిచ్చిన తర్వాత అది బ్యాలెట్‌లోకి వస్తాయి. తర్వాత బ్యాలెట్ తీయాలి. దానికి డేట్ రావాలి. డేట్ వచ్చిన తర్వాత అసెంబ్లీకి రావాలి. తర్వాత there is a difference between two. రెజల్యూషన్ గవర్నమెంట్ మెజారిటీతో గవర్నమెంట్ మూవ్ చేస్తే , హౌస్ అంతా ఆటోమేటిక్‌గా ఒప్పుకుంటే చేస్తాము. There is a conflict of opinion about it. Under Rule 29, to move a private member resolution, the member concerned has to give a notice and the Speaker has to admit it. చిట్టచివరగా , ఇప్పటికి రెండున్నర గంటలుగా ఒకటే ప్రశ్నను తీసుకున్నాము. దీనిని ఇక ప్రొలాంగ్ చేయకండి. క్వశ్చనవర్ అయిపోయింది. కనుక స్పీకరు గారు దీనిని క్లోజ్ చేసి మిగతా ఎజండాలోకి వెళ్ల వలసిందిగా కోరుతున్నాను.

డా . వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టరు గారు, సుదీర్ఘ ఉపన్యాసం యిచ్చారు. దానిని విన్నాము. ఆయన లెజిస్లేచర్ ఎఫైర్స్ మినిస్టర్‌గా వుండీ వారికి మా పార్టీ పేరు తెలియకపోవడం చింతించవలసిన విషయం . మా పార్టీ పేరు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సార్. తెలియక పోతే ఊరుకోండి. లేకపోతే తెలుసుకోవడానికి ప్రయత్నించండి. ఏదైనా ఆలోచన తెలియని వాళ్లకు అయితే చెప్ప వచ్చు . అసలు ఆలోచనలే వినం అంటే ఎలాగండీ? అలా చేయడం తప్పు. మూర్ఖత్వం అవుతుంది. మా పార్టీ పేరు తెలుసుకోమని మనవి చేస్తున్నాను. మా పార్టీ పేరు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్.

అధ్యక్షా, మహాత్మా గాంధీ గారు అంబేద్కర్ గారిని కాన్‌స్టిట్యుటెంట్ అసెంబ్లీకి ఛైర్మన్‌గా చేశారని అన్నారు. అది ఏమైనా తప్పా? లేకపోతే మహాత్మా గాంధీ గారికి, కాంగ్రెసు పార్టీకి సంబంధం లేదని అంటున్నారా? మీరు ఏమైనా అనవచ్చు. మీకు మైకులు ఎప్పుడు పడితే అప్పుడు అసెంబ్లీలో బాగానే వస్తాయి. మహాత్మా గాంధీ గారికి , కాంగ్రెసు పార్టీకి ఉన్న సంబంధం భారత దేశంలో ఉన్న సామాన్య ప్రజలందరికీ తెలుసు. ఒక వేళ మీరు అది తెలుసుకో లేక పోతే అది మా తప్పు కాదు.

( అంతరాయం )

అధ్యక్షా, ఈ సమస్యను గురించి మా పార్టీలో చర్చించుకోవాలి అంటున్నారు. నేను మనవి చేస్తున్నాను, మా చర్చలు అయిపోయాయి. మేము పూర్తిగా చర్చించుకున్నాము. ఇక్కడ రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ ఫర్దర్‌గా చర్చించవలసిన అవసరం లేదు. ఈ సమస్య పట్ల మాకు అవగాహన ఉంది. దీన్ని గూర్చి ప్రత్యేకంగా మీరు మాకు చెప్పవసిన పని లేదు.

సమర సింహా రెడ్డి గారిని గూర్చి మాట్లాడారు. అందులో ఆయన వ్యక్తి గతమైన అభిప్రాయాన్ని మొత్తం మా కాంగ్రెసు పార్టీ మీద రుద్దే ప్రయత్నం వారు చేశారు. కానీ సమరసింహా రెడ్డి గారి అభిప్రాయాలు అలా ఉన్నాయి కాబట్టే , ఇప్పుడు ఆయన కాంగ్రెసు పార్టీలో లేరన్న విషయాన్ని మీరు తెలుసుకుంటే మంచిది. కనీసం ఏదైనా ఒక విషయం మాట్లాడవలసి వచ్చినపుడు , విషయాలను పూర్తిగా తెలుసుకు ని మాట్లాడితే సంతోషంగా వుంటుంది. మరో విధంగా ఉండకూడదు.

కాంగ్రెసు పార్టీ గురించి వారు మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీకి దళితులకు ఉన్న సంబంధాల గురించి వారలా మాట్లాడటం చాలా దురదృష్టకరం . కాంగ్రెసు పార్టీ దళితులకు కన్నతల్లి వంటిది. కన్నతల్లికి కూడా ఎవరో ఒకరు కొంత ద్రోహం చేసిన వారు ఉండవచ్చు గానీ, పిల్లలందరికీ కన్నతల్లి అంటే ప్రత్యేకమైన ప్రేమానురాగాలు, అభిమానం, వాత్సల్యం వుంటాయి. అదే ఒరవడిలో దళితుల ముందుకు కాంగ్రెసు పార్టీ పోతున్నది. మీరు యిచ్చే సర్టిఫికెట్ మాకు అవసరం లేదని తెలియజేస్తున్నాను. సమస్యను డైల్యూట్ చేయవద్దు. ఈ సమస్య ఎవాల్వ్ కావాలి ఇది పెద్ద సమస్య. కన్సర్న్ రావాలి కాబట్టి ముందు చర్చించుకుందాము అని , దాట వేసి, వాయిదా వేసి, కాలహరణం చేసే ప్రయత్నం చేయవద్దు. టిడిపికి సంబంధించిన నాయకులకు ఇష్టం లేకున్నా, టిడిపి కి సంబంధించిన దళిత శాసన సభ్యులకు, బలహీన వర్గాల సభ్యులకు పూర్తిగా ఈ విషయమై ఆ విధమైన అభిప్రాయం వుంది.

రెజల్యూషన్ మూవ్ చేయడానికి టెక్నికాలటీస్ అంటూ అడ్డు పడవలసిన అవసరం లేదు. రూల్ 29 ఫాలోడ్ బై 34 రూల్ నేను కోట్ చేస్తున్నాను. "Unless the Speaker permits, nobody has got right to move any motion". According to the rule, you have to give a notice and it has to be accepted by the Speaker and ther e is some procedure to post it.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, one submission.

(అంతరాయం )

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. కాంగ్రెసు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీకి దళిత వర్గాలకు విడదీయలేని సంబంధం వుందన్నారు. వారు ఇందాక మాట్లాడుతూ, తల్లిపాలు త్రాగి ద్రోహం చేసిన వారు ఎవరో వున్నారు అన్నారు. ఇందాక నేను రెఫర్ చేశాను. స్వయానా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి ఈ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది. He is criticising our Leader. ఆయన దళిత సంఘం అనే పుస్తకం రాస్తే, అప్పుడు విస్మరించింది ఎవరు? డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారా అని అడుగుతున్నాను. Let him clarify. He is insulting our Leader. ద్రోహం చేశారని అడుగుతున్నారా? కాంగ్రెసు పార్టీకి ద్రోహం చేసింది ఎవరు? అంబేద్కర్ గారా? అసలు మీరు ఏమి చెప్పదలచు కున్నారు?

(అంతరాయం )

మీరు చెప్పదలచుకున్నదేమిటి? మీరేమి చెబుతున్నారు? కాంగ్రెసు పార్టీకి ద్రోహం చేసింది అంబేద్కరుగారని మీరు చెపుతున్నారా? అది మాకు క్లారిఫై కావాలి వారు క్లారిఫై చేసి చెప్పాలి. నేను స్వయానా రెఫర్ చేశాను. అంబేద్కర్ గారు ఒక పుస్తకం రాశారు. కాంగ్రెసు పార్టీ తీవ్రంగా వంచించింది. ఈ దేశంలో వున్నటువంటి దళిత వర్గాలను he is insulting.

(అంతరాయం )

ఆయన అపాలజీ చెప్పాలి క్షమాపణ చెప్పాలి వారిని ఈ విషయమై క్లా రిఫై చేయమని చెప్పండి
ఉ.10.30

MADAM SPEAKER: You give notice. I will allow.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నేను రూల్ కోట్ చేస్తే, మంత్రులు ఏమో ప్రసంగాలు చేస్తారు. మీరు వాళ్ల ప్రసంగాలకు........................................

మేడమ్ స్పీకర్: మీరు క్లోజ్ చేయండి,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, చేస్తాను అంటున్నాను కదా? మీకు అంత తొందరైతే ఎట్లా అండీ? మాకు పద్దతులు చెప్పండి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అయితే నాకు ఏమి అభ్యంతరం లేదు. మంత్రులు లేచి ప్రసంగాలు చేయడం , నేను పుష్పరాజుగారు గురించి అడుగుతున్నాను.

Madam Speaker: I will not allow anybody.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పుష్పరాజుగారు మాట్లాడుతూ అంబేద్కర్‌గారు కాంగ్రెస్ పార్టీని గురించి విమర్శించారని అనడం జరిగింది. నాకు తెలిసినంతవరకు I don't say I am an authority on Ambedkar. నాకు తెలిసినంతవరకు అంబేద్కర్‌గారు హిందూ వ్యవస్థను గురించి , హిందూమతంలో దళితులకు అన్నీ విధాలుగా ఇబ్బందులు కల్గుతున్నాయి, క్యాస్టిజం అనేది ఫాలోకాబడుతుంది కాబట్టి బౌద్ధమతాన్ని స్వీకరించడం మంచిది అని చెప్పడం జరిగింది.

( అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, హిందూమతానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఏమిటి ఇది, I am on my legs.

MADAM SPEAKER: I will not allow anybody. మంత్రిగారు సబ్‌మిషన్ అంటే ఎలౌచేస్తున్నాను అండీ,

డా. వై ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇది పద్ధతి కాదు.

మేడమ్ స్పీకర్: నేను మిమ్మల్ని ఎలౌ చేస్తున్నాను కదా!

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు కాంగ్రెస్ పార్టీతో డిఫర్ అయ్యారు. బాబు జగ్‌జీవన్‌రామ్‌గారు కాంగ్రెస్ పార్టీతో డిఫర్ అయి బయటకు వచ్చారు. వాళ్లను కించపర్చే విధంగా గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడారు. ఆయన అప్పాలజీ చెప్పాలి.

( అంబేద్కర్‌గారిని అవమానపర్చిన కాంగ్రెస్ పార్టి డౌన్,డౌన్ అని బిజెపి, అధికార సభ్యులు నినాదాలు చేశారు)

కాంగ్రెస్ పార్టీకి దళితులకు అవినాభావ సంబంధం వుంది, అట్లాంటి దళితులు కొంతమంది తల్లిపాలు త్రాగి రొమ్ముగుద్ది బయటకు వెళ్లిపోయారు అని whom he is referring to, వాళ్లతో బాబూ జగ్‌జీవన్‌రామ్ , అంబేద్కర్‌గారు డిఫర్ అయ్యారు, వారిని కించపర్చే విధంగా మాట్లాడుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పుష్పరాజుగారు మాట్లాడుతున్న తీరు చాలా దురదృష్టకరమైనది. నేను అంబేద్కర్‌గారిని, బాబుజగజీవన్‌రామ్‌గారిని కించపర్చే విధంగా మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. అంబేద్కర్‌గారినే కాదు, బాబుజగజీవన్‌రామ్ గారినే కాదు, నేను ఈ సమాజంలో ఏ ఒక్క వ్యక్తిని కూడా కించపర్చి మాట్లాడవలసిన అవసరం నాకు లేదు. నేను మాట్లాడను. నేను అనని మాటలు నా నోట్లోపెట్టే ప్రయత్నం చేయడానికిమటుకు ప్రయత్నం చేయవద్దు అని మనవిచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి రికార్డు చూడండి అని అన్నారు)

రికార్డ్సు చూడండి, నేను అంబేద్కర్‌గారిని కాని ఇంకొకరును కాని ఏఒక్కరినైనా కించపర్చే విధంగా మాట్లాడానా చూడండి. రికార్డ్సుచూడండి మాకు ఏమి అభ్యంతరం లేదు. ఇప్పుడు సమస్య అల్లా ఇంతకు ముందు మంత్రిగారు ఒక రూల్ కోట్ చేశారు.

Rule 29

Precedence of Private Members' Resolutions.

The relative precedence of resolutions, notices of which have been given by Private members, shall be determined by ballot to be held in accordance with the orders made by the Speaker, on such days as the Speaker may direct.

I am aware of the rule.

నేను రూలు 29 నుంచి రూలు 34కు వస్తున్నాను.

Rule 34
Resolutions of congratulation or condolence.

Resolution of congratulation or condolence may, with the permission of the Speaker and subject to the provisions regulating the discussion of resolutions, be moved at any time.

I would also like to quote rule 319 and 320 of the Rules.

<u>Rule 319</u>
<u>Residuary powers</u>

All matters not specifically provided for in these rules and all questions relating to the detailed working of these rules shall be regulated in such manner as the Speaker may, from time to time direct.

<u>Rule 320</u>
<u>Power to remove difficulties</u>

If any difficulty arises in giving effect to the provisions of these rules, the Speaker may, by order make such provision not inconsistent with the spirit of the rules as appear to him necessary.

This House unanimously

(అంతరాయం)

SRI K.R.SURESH REDDY: There is no need of notice.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నేను రూలు పొజిషన్ చదువుతుంటే డిస్ట్రబెన్సు ఏమిటండీ ఇందులో తప్పు ఏమిటో చెప్పండి . ఈసభలో క్వొశ్చన్ అవర్‌లోనే ఇంతకుముందు చాలా విషయాలపైన రిజల్యూషన్సు ఏర్పాటు చేసుకున్నామా? లేదా? ఆదిలాబాదు జిల్లాలో ఐఐటి కావాలని ఒక తీర్మానం చేసుకున్నాము. ఈ రోజు ఎఫ్.సి.ఐ.కి సబంధించిన డిజ్‌బ్యాండింగ్ తీర్మానం ఒకటి మేము ప్రపోజ్ చేశాము, ఇవాళ ప్రభుత్వం తీసుకొని వస్తున్నది. అప్పటికప్పుడు అనుకున్న తీర్మానాలు చాలా చేసుకున్నాము. పర్యావరణం మీద చేశాము. స్పెసిఫిక్‌గా రాష్ట్రపతిని కంగ్రాట్యులేట్సు చేస్తూ చేసే తీర్మానం ఎవరికి అభ్యంతరం ఉండదనుకుంటాను. రాష్ట్రపతిగారు ఒక మంచి మాట మాట్లాడారు, ఈ దేశానికి ఒక డైరక్షన్ ఇచ్చారు. ఒక దశ, దిశ చూపిస్తున్నారు, ఆయనను కంగ్రాట్యులేటు చేస్తూ ఒక తీర్మానం చేస్తాము అంటే , వితిన్ ద రూల్సు

(అంతరాయం)

MADAM SPEAKER: You please give notice. I will allow.

(కాంగ్రెస్, ఎంఐఎం, సిపిఐ (ఎం) సభ్యులు తమ స్థానాల నుంచి లేచి నిలబడ్డారు)

మీరు నోటీస్ ఇవ్వండి, మీరు నోటీసు రూపంలో రండి.

(కాంగ్రెస్ శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

ఉ.10.40

(అంతరాయం)

(ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుల నుంచి ''దళిత వ్యతిరేక విధానాలు నశించాలి'', "We want resolution", "We want reservation in private sector", ''బి.జె.పి. దళిత వ్యతిరేక విధానాలు నశించాలి'', ''తెలుగుదేశం, బి.జె.పి. దళిత వ్యతిరేక విధానాలు నశించాలి'' అంటూ నినాదాలు)

( తెలుగుదేశం సభ్యుల నుండి ""We want question hour'' అని నినాదాలు)

(ఈ సందర్భంలో తెలుగుదేశం గౌరవసభ్యులు శ్రీ టి. వెంకటేశ్వర్లు మరికొందరు క్వశ్చన్ అవర్ ఎజెండా పేపర్‌ను సభలో ప్రదర్శించారు)

శ్రీ టి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఎజెండా ఫాలో అవ్వాలి. క్వశ్చన్ అవర్ సాఫీగా జరపాలి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, ఎజెండా అవసరం లేదు. ఎజెండా చూపిస్తే మీరు దళితుల వ్యతిరేకులని అనుకోవలసి వస్తుంది.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ గౌరవసభ్యులు, సి.పి.ఐ (ఎం)కు చెందిన గౌరవసభ్యులు శ్రీ సున్నం రాజయ్య, ఎమ్.ఐ.ఎమ్.కు చెందిన గౌరవసభ్యులు శ్రీ సయ్యద్ సజ్జాద్ వెల్‌లో బైఠాయించారు)

(అంతరాయం)

(ఈ సందర్భంగా వెల్‌లో బైఠాయించిన సభ్యుల నుంచి ''బి.జె.పి., తెలుగుదేశం దళిత వ్యతిరేక విధానాలు నశించాలి'' అని, "We want reservation in private sector" అని నినాదాలు)

(ఈ సందర్భంగా ''అంబేద్కర్‌ను ఓడించిన కాంగ్రెస్ నశించాలి'' అని శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి నినాదాలు చేయసాగారు)

(''టి.డి.పి., బి.జె.పి. దళిత ద్రోహులు'' అని, ''టి.డి.పి., బి.జె.పి. డౌన్, డౌన్'' అని వెల్‌లో బైఠాయించిన సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ ఎన్. శివప్రసాద్: అధ్యక్షా, .......

(అంతరాయం)

శ్రీ కె. వెంకటరెడ్డి: నీకు ఇక మరలా మంత్రిపదవి రాదుగాని కూర్చో.

ప.10.50

(అంతరాయం)

( వెల్‌లో బైఠాయించిన గౌరవసభ్యుల నుంచి ""We demand reservation in private sector" అని, ''దళితద్రోహులు నశించాలి'', ''కావాలి, కావాలి, రిజర్వేషన్ కావాలి'' అని నినాదాలు)

MADAM SPEAKER: Please resume your seats.

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్, మేడమ్.

శ్రీ డి. నాగేందర్: హౌస్ ఆర్డర్‌లో లేకుండా ఎట్లా మాట్లాడతారు మేడమ్?

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్ స్పీకర్, తమరి ద్వారా కాంగ్రెస్ పార్టీకి, ఇతర రాజకీయ పార్టీలకు ఒక అప్పీలు చేస్తున్నాను. దయచేసి ఆ అప్పీలును విని ఒక నిర్ణయం తీసుకోమని చెప్పండి. శాసనసభలో ఉన్న అన్ని రాజకీయపార్టీలు, including Telugu Desam Party లకు ఒక అప్పీలు చేస్తున్నాను. రిజర్వేషన్‌కు సంబంధించిన అంశంపై సుదీర్ఘమైన చర్చ జరగవలసిన అవసరం ఉన్నది. శాసనసభలో ఒక తీర్మానం చేసి చేతులు దులిపేసుకునే విధానం వద్దు. నిజంగా వారి మనస్సుల్లో దళిత జాతిపై నిజమైన ప్రేమ ఉంటే, దళిత జాతులను నిజంగా అభివృద్ధిచేయాలనే ప్రేమ ఉంటే నా అప్పీలును ఒకసారి పరిశీలించండి. నా అప్పీలు ఏమంటే ఇదేదో తీర్మానం చేసి చేతులు దులుపుకునేట్లు కాకుండా అన్ని రాజకీయపార్టీలు దీనిపై సుదీర్ఘమైన చర్చ జరిపి, రాజకీయ తీర్మానాలు చేసి లోక్‌సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టినట్లయితే నిజంగా దళితులకు న్యాయం జరుగుతుంది, రాజ్యాంగబద్ధంగా ఒక కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ తీసుకురావటానికి అవకాశం ఉంటుంది. ఎమెండ్‌మెంట్ తీసుకురావటానికి అన్ని రాజకీయపార్టీలు ఆమోదం తెలపాలి. లోక్‌సభలో, రాజ్యసభలో మెజారిటీ ఉంటేనే తీర్మానం ఆమోదించబడుతుంది. మెజారిటీ లేకుండా తీర్మానం చేయటం అనేది చేతులు దులుపుకునే ప్రక్రియ తప్పితే చిత్తశుద్ధితో చేసే ప్రయత్నం కాదు. దళితులకు న్యాయంచేయటంలో తెలుగుదేశంపార్టీ ఒక అడుగుముందు ఉంటుందని మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. మీద్వారా రాజశేఖరరెడ్డిగారిని కూడా ఆవిధంగా చేయాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంగా వెల్‌లో బైఠాయించిన కాంగ్రెస్, సి.పి.ఐ.(ఎం), ఎమ్.ఐ.ఎమ్.లకు చెందిన గౌరవసభ్యులు వెల్‌ను వదలి తమకు కేటాయించిన సీట్లలో కూర్చున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శ్రీహరిగారు మాట్లాడిన విషయం విన్నాము. ఇందులో రెండు రకాలైన సమస్యలు ఉన్నాయి. ప్రైవేటు సంస్థలకు సంబంధించి, ముఖ్యంగా ప్రైవేటు ఫ్యాక్టరీలు, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లలో కూడా ఖచ్చితంగా రిజర్వేషన్ అమలుచేయాలి. మన రాష్ట్రానికి సంబంధించిన కార్యక్రమం గురించి ముందు ఆలోచనచేద్దాం. మన రాష్ట్రంలో మన పరిధికి లోబడి గతంలో నెలకొల్పిన పరిశ్రమలకు, క్రొత్తగా వస్తున్న పరిశ్రమలకు వేరియస్ ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నాము. ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు వందల ఎకరాల భూములు ఇస్తున్నాము. ఈ విషయం ఇంతకుముందు మన శాసనసభలో చాలాసార్లు చర్చించటం జరిగింది. ఈనాడు క్రొత్తగా వస్తున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు కానీయండి, మామూలు పరిశ్రమలు కానీయండి, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు కానీయండి భూమిని చాలా తక్కువ ధరలో ఇస్తున్నాము. సేల్స్‌టాక్స్, ఎలక్ట్రిసిటీ రాయితీలు ఇస్తున్నాము. ఇవిగాక ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నాము.

ఉ.11.00

అధ్యక్షా, ఇన్ని ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వారి పైన ఒక చట్టాన్ని తీసుకురావలసిన అవసరముంది. ప్రైవేటు సంస్థలకు సంబంధించి, ముఖ్యంగాప్రైవేటు ఫ్యాక్టరీలు, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లలో కూడా ఖచ్చితంగా రిజర్వేషన్ అమలుచేయాలి. ఒకవేళ ఎగ్జిస్టింగ్ పరిశ్రమల్లో ప్రాబ్లమ్ వస్తుందనుకుంటే ఇకమీదట కొత్తగా పెట్టబోయే ప్రతి ప్రయివేటు సంస్థలోనూ ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించిన రిజర్వేషన్లను ఖచ్చితంగా పాటించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అది కూడా ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపల చేయాలని నేను కోరుతున్నాను. ఇక రెండవ విషయమేమంటే

ఈ విషయం గురించి అన్ని పార్టీలతో చర్చించవలసిన అవసరముంటుందని అంటున్నారు కాబట్టి చర్చించమనండి. మాకు అభ్యంతరం లేదు. మేము మా పార్టీకి సంబంధించి కేంద్ర నాయకత్వంతో గాని రాష్ట్ర నాయకత్వంతో కాని చర్చించి ఒప్పిస్తాము. ఈ రోజు ఎనిమిదవ తేది కాబట్టి ఒక వారం లోపల అంటే 15వ తేదీ లోపల ఈ ప్రక్రియ అంతా పూర్తి చేసుకుని ప్రభుత్వమే రిజల్యూషన్ చేయడానికి ముందుకొస్తుందా? రిజల్యూషన్ తేవడమే కాదు. ప్రైవేటు ఫ్యాక్టరీలు, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లలో కూడా ఖచ్చితంగా రిజర్వేషన్ అమలుచేయడానికి వీలుగాఅవసరమైన కార్యక్రమాలన్నీ ఈ నెలాఖరులోపల పూర్తి చేసేవిధంగా చర్య తీసుకోవాలి. ఈ నెల పూర్తయ్యేలోగా దీనికి సంబంధించిన ఒక లెజిస్లేషన్ ప్రభుత్వం తీసుకువస్తుందా? ఒక వారం రోజుల లోపల ప్రభుత్వమే ఒక తీర్మానం తీసుకురమ్మనండి. దీనికి సంబంధించి అవసరమైన మేరకు రాజ్యాంగపరమైన స్టాట్యుటరీ అమెండ్‌మెంట్స్ ఏవైతే అవసరమో వాటిని తీసుకువస్తే మేము సహకరిస్తాము. ఈ విషయంలో అన్ని పార్టీల సహకారం కూడా తీసుకుందాము. ఇటువంటి దానికి ఎవరూ కాదనరు. కాబట్టి రాష్ట్రపతి గారికి కూడా అభినందర్లి తెలియజేస్తూ కేంద్రప్రభుత్వానికి రెకమెండ్ చేద్దాము.

SRI Y. RAMAKRISHNUDU: My answer to point number one is ఇంతకుముందు ఇండస్ట్రీస్‌కు ఇన్సెంటివ్స్ ఇచ్చే సందర్భం ఉండేది. అయితే ఈరోజున ఒక యూనిఫామ్‌పాలసీగా ఇన్సెంటివ్స్ ఇవ్వకూడదనే నిర్ణయాన్ని ఎంపవర్డ్ కమిటీ నేషనల్ పాలసీ క్రింద ఒక నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయాన్ని అన్ని రాష్ట్రాలు యథాతథంగా ఫాలో అవుతున్నాయి. కాబట్టి కొత్తగా రాబోయేవాటికి ఇన్సెంటివ్స్ ఇచ్చే సందర్భం లేదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇటువంటి నిర్ణయాన్ని కేవలం ఒక రాష్ట్రం తీసుకుని అమలు చేసేటటువంటిది కాదు. దీని ఇంపాక్ట్ నేషన్‌వైడ్‌గా యునానిమస్‌గా ఉండాలనేది మా ఒపీనియన్. అందుచేత it is a very important, serious, sensitive and sentimental issue. కాబట్టి దానిని నేషనల్ పర్‌స్పెక్టివ్‌తో ఆలోచించవలసిన అవసరముంది. దీనిలో కొన్ని డిజడ్వాంటేజెస్, ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి. దీనిని నేషనల్ లెవెల్‌లో డిస్కస్ చేయాలి. Otherwise, there will be unhealthy trend and unhealthy competition. రీజనల్ పార్టీల వారితో కూడా డిస్కస్ చేయాలి. ఇలా అందరితో డిస్కస్ చేయాలంటే చాలా టైమ్‌పడుతుంది. ఒక వారం రోజుల్లో అయ్యే పని కాదు. అందుచేత పార్లమెంటులో మీ లీడర్ సోనియాగాంధి గారి చేత రిజల్యూషన్ మూవ్ చేయించండి. మీది నేషనల్ పార్టి కాబట్టి మీ లీడర్ గారి చేత రిజల్యూషన్ మూవ్ చేయించినట్లయితే బాగుంటుంది That is applicable throughout the country.కాబట్టి పీస్‌మీల్‌గా చేసేకంటే జాతీయస్థాయిలో పార్లమెంటులో మీ లీడర్‌తో మూవ్ చేయించండి సిన్స్ ఇటీజ్ ఎ నేషనల్ ఇష్యూ. Therefore, ఈ ఇష్యూను ఇంతటితో క్లోజ్ చేసి నెక్స్ట్ అజెండాలోకి వెళదాము అధ్యక్షా.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, please look at the double talk and double standard. ఇక్కడ అపోజిషన్ లీడర్‌గా తీర్మానం ప్రవేశపెడతామంటే వద్దంటారు. కాని అక్కడ పార్లమెంటులో మా లీడర్‌ను తీర్మానం ప్రవేశపెట్టమంటారు. ఇది డబుల్ టాక్ అంటారా? లేక డబుల్ స్టాండర్డ్స్ అంటారా? మీరు ఖచ్చితంగా చెప్పండి. It is a State subject. ఈ రాష్ట్రానికి సంబంధించి ఇన్సెంటివ్స్ ఎవరికైతే ఇస్తున్నారో వారిపైన ఆంక్షలు విధించవచ్చు కదా? మీకు సంబంధించి ఈ ప్రయివేటు సంస్థల్లోని ఎంపాయ్‌మెంట్లలో కూడా రిజర్వేషన్‌లను ఖచ్చితంగా పాటించాలని ఒక ప్రి కండిషన్ పెట్టండి. If you are eligible to get all those incentives as of now you are getting. దీనికి సంబంధించిన ఈ పని చేయడానికి మీకు ఏమిటి ఇబ్బంది? దీనికి సంబంధించిన తిర్మానాన్ని తీసుకురావడానికి మన రాష్ట్రంనుండే మొదలు పెడదాము. మా పార్టీకి సంబంధించి మేము సోనియా గాంధిగారికి ఇన్‌ఫార్మల్‌గా చెప్పడం జరిగింది. ఇప్పుడు ఫార్మల్‌గా మళ్లీ చెప్పడం జరుగుతుంది . ఇది ఎంతో ఇంపార్టెంట్ ఇష్యూ అని, సెన్సిటివ్ ఇష్యూ అని, సెంటిమెంటల్ ఇష్యూ అని మీరే చెబుతున్నారు కదా. సెన్సిటివ్ సంగతి దేవుడెరుగు.... హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారు, మైనారిటీల గురించి వారి ఆకలి చావుల గురించి మాట్లాడుతున్నాను. సెంటిమెంటల్ అనో మరొకటనో కాలయాపన చేసే కార్యక్రమం కాదు ఇది. నూటికి నూరుపాళ్లూ వెంటనే చేయవలసిన కార్యక్రమం ఇది.

(ఈ సందర్భంలో హరిజనులు అన్న పదాన్ని ఉపయోగించినందుకు అధికార పక్ష సభ్యులనుండిఅభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

మేడమ్ స్పీకర్‌: మీరు హరిజనులు అన్న పదాన్ని విత్‌డ్రా చేసుకోండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, హరిజనులు అనే పదం ఉద్దేశపూర్వకంగా ఉపయోగించలేదు. హరిజనులు అనే పదం ఉపయోగించడం తప్పయితే దానిని దళితులు అనే పదంగా మార్చడంలో నో ప్రాబ్లమ్. కాబట్టి ఈ రిజల్యూషన్ మూవ్ చేయడంలో ప్రభుత్వానికి ఎటువంటి సమస్య ఉండకూడదు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరముంది. కాబట్టి దీనికి మనమే ముందుగా శ్రీకారం చుడదాము. ఆవిధంగా దేశంలో అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకులమవుదాము. ఈ దేశంలో ఒక కొత్త ఒరవడి సృష్టిద్దాము. మీరు విజన్-2020 అని స్వర్ణాంధ్రప్రదేశ్ అని కొత్త కొత్త పథకాలకు ఏవిధంగా శ్రీకారం చుట్టారో ఆవిధంగా దీనికి కూడా శ్రీకారం చుట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.

ఉ 11.10

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్‌: మేడమ్ స్పీకర్, రాజ్యాంగ సవరణ తీసుకరావాలంటే ఈనాడు రాజ్య సభలో మెజారిటీ వున్న కాంగ్రెస్ పార్టీ యొక్క పూర్తి మద్దతు అవసరముంటుంది. Already we have faced bitter experience in the State. స్వర్గీయ బాలయోగి గారు, మాధవరెడ్డిగారు వున్నపుడు పంచాయితీరాజ్‌లో మూడంచెల పద్ధతిని ప్రవేశపెట్టాలనుకున్నపుడు మాకు చేదు అనుభవం ఎదురైంది. మీ రాష్ట్రంలో మీరు ఏమి చేసుకున్నారో మాకు సంబంధం లేదు, మేము ఒప్పుకోమని ఆనాడు మణిశంకర్ అయ్యర్‌గారన్నారు. సిఎల్‌పి చెప్పినా, పిసిసి చెప్పినా మాకు సంబంధం లేదు, రాజ్యాంగ సవరణకు మేము అనుమతించమని మణిశంకర్ అయ్యర్ చెప్పడం జరిగింది. వీళ్లు ఇక్కడ ఒక మాట మాట్లాడతారు, కేంద్రంలో మరొక మాట మాట్లాడతారు. ముందుగా ఈ విషయంపై సోనియా గాంధీ గారిని ఒప్పించమనండి. తర్వాత మాట్లాడుదాం .

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రివర్యులు శ్రీహరిగారు ఒక ప్రతిపాదన చేశారు. ఆ ప్రతిపాదనకు ఎవ్వరూ కూడా వ్యతిరేకంగా వున్నట్లు నేను భావించడం లేదు, వాళ్లు కూడా వ్యతిరేకం కాదని నేను అనుకుంటున్నాను. ఎంతో కొంత టైమ్ వారమో, పది రోజులో తీసుకుని ఒక కన్‌క్లూజన్‌కు వచ్చి రెజల్యూషన్ చేద్దామంటున్నారు. మంత్రిగారికి, ప్రభుత్వానికి ఈ విషయం గురించి నేను కూడా చెబుతున్నాను. పెద్దలు రామకృష్ణుడు గారికి అన్ని విషయాలు తెలుసు . అన్నీ ప్రైవేటుపరం అవుతున్న ఈ వ్యవస్థలో దళితులకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల అనేక రకాల ఇబ్బందులకు, ఆకలి చావులకు గురవుతున్నారు, అనేక రకాల అట్రాసిటీస్‌కు గురయ్యే పరిస్థితి వుందని భారత రాష్ట్రపతి గారే చెప్పారు. మణిశంకర్ అయ్యర్‌గారు పంచాయితీ రాజ్ విషయంలో ఆంధ్రప్రదేశ్ తీర్మానాన్ని తప్పు పడితే పట్టి ఉండవచ్చు . కాని ఈనాడు భారత రాష్ట్రపతి గారు వెలిబుచ్చిన అభిప్రాయానికి గౌరవం ఇచ్చి మనం ఒకడుగు ముందుకు వేసి రిజల్యూషన్‌ను పాస్ చేద్దాం . మేమంతా ఏకాభిప్రాయంతో వున్నామని చెబుదాం. ఇది ఎవరి అభిప్రాయమో కాదు, భారత రాష్ట్రపతి గారి అభిప్రాయం . ఈ వారం రోజుల్లో డిస్కస్ చేసుకుంటామని చెప్పండి, అందులో ఇబ్బందేమి వుంది?

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి(మునుగోడు): చంద్రబాబు నాయుడే దళితులకు వ్యతిరేకి.

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్ స్పీకర్, గౌరవ ప్రతిపక్ష నాయకులు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు అటువైపు నుంచి నేను చేసిన ప్రతిపాదనకు వారం రోజులు గడువు పెట్టి అన్ని రాజకీయ పార్టీలవారం మాట్లాడుకుందామని చెప్పారు. ఒక గడువు వుండాలన్నది సమ్మతంగానే వుంది. అయితే ఒక విషయమేమంటే, రియాలిటీలో, ప్రాక్టికాలిటీలో, ఇంప్లిమెంటేషన్‌లో వచ్చే

సమస్యలను దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. వాస్తవంగా, నిజంగా దళిత జాతులకు న్యాయం జరగాలంటే, దీనికి సంబంధించి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ తీసుకొస్తే తప్ప ఇది సాధ్యపడదు. రాజ్యాంగ సవరణ జరగాలంటే, పార్లమెంటులో మనకు 2/3 మెజారిటీ వుండాలి, అంత మెజారిటీ వుంటేనే సవరణ వస్తుంది. 2/3 మెజారిటీ రావాలంటే కాంగ్రెస్, బిజెపి లు మద్దతు ఇవ్వాలి, వారు ఆవిధంగా మద్దతు ఇస్తే తప్ప సవరణ సాధ్యం కాదు. నేనేమి విజ్ఞప్తి చేస్తున్నానంటే, ఈ వారం రోజుల గడువులో కేంద్రంలో వున్న కాంగ్రెస్, బిజెపి, సిపిఎం అన్ని ఇతర ప్రాంతీయ రాజకీయ పార్టీలు,తెలుగుదేశం పార్టీతో సహా మనమందరమూ రాజకీయ నిర్ణయాలు తీసుకుని, రాజకీయ తీర్మానాలు చేసుకుని, కేంద్రంలో బిజెపి గాని, లేదా సోనియాగాంధీ గారు గాని ఈ దళితుల రిజర్వేషన్‌ను ఎన్‌హ్యాన్స్ చేసే విషయానికి సంబంధించి పార్లమెంటులో ప్రపోజ్ చేసి రెజల్యూషన్ మూవ్ చేస్తే, దానికి మా తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతును ఇస్తుంది, అందులో మీకు ఎటువంటి అనుమానం అక్కర్లేదు. దయచేసి ఈ వారం రోజుల్లో దీనిపై సమగ్రంగా చర్చించండి. శాసనసభలో తీర్మానం చేయడం వల్ల ప్రయోజనం వుండదు, ఇది కేవలం కంటి తుడుపు చర్యే అవుతుంది, దీన్ని లోక్‌సభలోనే పెడదాం, నేను కూడా మా పార్టీతో, మా ముఖ్యమంత్రిగారితో ఈ విషయం గురించి మాట్లాడతాను. సోనియా గాంధీ గారు ఈమేరకు రాజ్యాంగ సవరణకు సంబంధించి తీర్మానాన్ని లోక్‌సభలో పెడితే Telugu Desam Party will stand by Sonia Gandhi as far as this amendment is concerned.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఇది ఏదో ఒక విధంగా ఈ సమస్యను ప్రక్కదారి పట్టించాలని, నిర్వీర్యపరచడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఆంధ్రులం గతంలో చాలా విషయాలు చేసి మొత్తం భారతదేశానికే మార్గదర్శకం అయ్యాం . బి.సి. లకు సంబంధించి, వెనుకబడిన తరగతులకు చెందిన కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని, జాతీయ స్థాయిలో రాజ్యాంగ సవరణ జరగకముందే, ఆనాడు మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు ముఖ్యమంత్రిగా వున్న బ్రహ్మానందరెడ్డిగారు వాళ్లకు రిజర్వేషన్లు కల్పించారు. చాలా విషయాలలో ముందుకు వచ్చాం . దేశానికి మార్గదర్శకత్వం చేపట్టాం . మనం చేసిన కార్యక్రమాలను చూసి కేంద్రంలో, ఇతర రాష్ట్రాలలో కూడా తీర్మాలను చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వున్నటువంటి నారా చంద్రబాబు నాయుడు గారు చాలా విషయాలలో ముందున్నాం చెబుతుంటారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో, మరొక దాంట్లో చాలా గొప్పగా వున్నామని చెప్పుకుంటున్నారు. నేను మొత్తం దేశానికే మార్గదర్శకం అని అంటుంటారు, ఈ నాడు కూడా ఈ విషయంపై తీర్మానం చేసుకుని దేశానికి మార్గదర్శకంగా వుందాం . ఇక్కడేమో అపోజిషన్ లీడర్ తీర్మానం ప్రవేశపెడతానంటే, పెట్టడానికి వీలు లేదని ఏవో రూల్స్ కోట్ చేస్తారు, అక్కడేమో అంటే పార్లమెంటులో అపోజిషన్ లీడర్ తీర్మానం ప్రవేశ పడితే దానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని అంటారు. అక్కడ మీరు ఎన్‌డిఏ ప్రభుత్వానికి మద్దతిస్తున్నారు, వారికి మీరేమీ చెప్పలేరు గాని కాంగ్రెస్‌కు ఈవిషయంలో మద్దతిస్తామంటున్నారు, ఇంత ద్వంద్వ నీతి వద్దు, డబుల్ స్టాండర్డ్స్ వద్దు, డబుల్ టాక్ వద్దు . ఈవిషయం గురించి కచ్చితంగా చెప్పండి. ఇదే రాష్ట్ర అసెంబ్లీలో , మూడు నాలుగు సంవత్సరాల క్రితం పదవ అసెంబ్లీలో, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంటు కు కనీసం వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే రెండు వందల ఎకరాలను అప్పనంగా ధారాదత్తం చేస్తున్నారు, ఆవిధంగా చేయవద్దని చెప్పాం .

(ఈ సందర్భంలో శ్రీ వై. రామకృష్ణుడు గారు ఏదో మాట్లాడడానికి ప్రయత్నించారు. )

no, I am on my legs. I am not yielding, వారు ఏ రూల్ క్రింద మాట్లాడుతున్నారో చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: Rule pertaining to Question Hour. అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌కు సంబంధించినంత వరకు ఏ ఇష్యూ వుంటే దాన్నే డిస్కస్ చేయాలి, అంతేగాకుండా క్వశ్చన్ అవర్‌లో డిబేట్ జరగకూడదు. కేవలం క్వశ్చన్స్ అండ్ సప్లిమెంటరీ క్వశ్చన్స్ మాత్రమే జరగాలి. కాని రాజశేఖర్‌రెడ్డిగారు ఇష్యూను డిబేట్‌లోకి తీసుకబోతున్నారు. ఈ క్వశ్చన్‌కు సంబంధం లేని విషయాలను వారు మాట్లాడుతున్నారు. ల్యాండని, అదనీ వేరే విషయాలు మాట్లాడుతున్నారు. క్వశ్చన్ అవర్‌ను ప్రొలాంగ్ చేయడం రూల్స్‌కు వ్యతిరేకం .

ఉ. 11.20

ఇది క్వశ్చన్‌కు సంబంధించింది. వీటి విషయంగా కాకుండా మరొకటి చెప్పడం తప్పు. సాంప్రదాయాలకు విరుద్ధం. రాజశేఖర రెడ్డి గారు డీవియేట్ కాకుండా, క్వశ్చన్‌కు సంబంధించి మాట్లాడాలనుకుంటే మాట్లాడవచ్చు. అయితే ఈ ప్రశ్నపై ఇప్పటికే రెండు గంటలవుతోంది. ఈ సబ్జెక్ట్‌ను క్లోజ్ చెయ్యాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. చర్చలు పూర్తిగా ప్రశ్నలకు పరిమితం అయ్యే జరుగుతున్నాయా? మేము మాట్లాడితేనే అభ్యంతరం వస్తోంది. వారు మాట్లాడితే రాదు అనేది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. విషయం ఏమంటే, మూడు, నాలుగు సంవత్సరాల క్రితం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మానేజిమెంట్ అని . . .

( అధికార పార్టీ నుండి అంతరాయం)

వారు మాట్లాడితే చర్చకు అవకాశం ఇస్తారు. మూడు, నాలుగు సంవత్సరాల క్రితం 10వ శాసన సభలో చాలా పెద్దగా ఈ సమస్య వచ్చింది. 200 ఎకరాల భూమి బిజినెస్ స్కూల్‌కి ఇస్తున్నారు. రు. 100 కోట్ల విలువ గల ప్రాపర్టీ వారికి ఇస్తున్నప్పుడు, అడ్మిషన్స్ విషయంలో ఏ కొంచెం కూడా రిజర్వేషన్స్‌ను పట్టించుకోకపోతే తప్పు అవుతుంది. ఇంత పెద్దయెత్తున సహాయం చేస్తున్నప్పుడు, బలహీన వర్గాలకు సంబంధించి, దళితులు, గిరిజనులకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి రిజర్వేషన్స్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది అని 10వ శాసన సభలో చాలా పెద్దగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడితే, ఆ రోజున వినలేదు. ఆ రోజున ప్రపంచ బ్యాంకే కనిపించింది. ప్రపంచ బ్యాంకు ఏమయినా అనుకుంటుందేమోఅనేది ఉండవచ్చు. కనుక ఇప్పుడు సమస్యను నీరు కార్చే ప్రయత్నం చెయ్యవద్దు. చిత్తశుద్ధి ఉంటే మనస్ఫూర్తిగా ముందుకు రండి. ఈ రాష్ట్ర అసెంబ్లీకి సంబంధించి రెజల్యూషన్‌ను వారం రోజులలో పెడదాము. ఇంతకు ముందు ఒ.బి.సిలకు బ్రహ్మానంద రెడ్డి గారి సమయంలో ఇచ్చాము. అదే విధంగా ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో, పరిశ్రమలలో కూడా పాటించేలా నెలాఖరులోగా చట్టం తెచ్చే అవసరం ఉంది. దీని విషయంలో భేషజానికి పోకండి. ఇది అమలు చెయ్యడానికి ఖచ్చితంగా చర్య తీసుకోండి. ఆ క్రెడిట్ వస్తే మీరే తీసుకుంటారు. ప్రభుత్వం ముందుకు రావాలి.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, ఈ నాడు మన ముందు గల ప్రధానమైన ఈ ప్రశ్నకు సంబంధించి చెప్పాలంటే, మీకు తెలియనిది కాదు, భారత దేశ పార్లమెంట్ ఉభయ సభలలో ఆమోదించవలసిన పరిస్థితే కాకుండా సగం రాష్ట్రాలలో రాజ్యాంగ సవరణ పాస్ కావాలి. 40 శాతం రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రిఫార్మ్స్ ప్రాసెస్ రాజీవ్ గాంధీగారు ప్రారంభించారు. మన్మోహన్‌గారి టైంలో వాటిపై ముందుకు పోవడం జరిగింది. ఆ పీరియడ్‌లో దాదాపు అన్ని ప్రధాన రాజకీయ పక్షాలు రిఫార్మ్స్ పేరిట ఏ విధంగా ముందుకు పోవాలనేది ఆదేశాలు వచ్చాయి. రాష్ట్రంలో అధికారంలో ఉంటే ఒక రకంగా, ప్రతిపక్షంలో ఉంటే మరొక విధంగా మాట్లాడుతున్నారు. అది వేరే అంశం. ఒ.బి.సిలకు మండల్ కమిషన్ రిపోర్టు ఇచ్చినా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో అంత కాలం ఉన్నా, రాజ్యాంగ సవరణ తెచ్చిన పరిస్థితి రాలేదు. దయచేసి ఈ విషయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారు లోక్‌సభలో అమెండ్‌మెంట్‌కు కృషి చేస్తే, దేశంలో అన్ని చోట్లా అమలు అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. ఆ విధంగా ఆ క్రెడిట్ వారు పొందవచ్చు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఈ సమస్యకు ఒక కన్‌క్లూజన్ కావాలి. రాజశేఖర రెడ్డిగారికి మరొకసారిఅప్పీల్ చేస్తున్నాను. వారి చిత్తశుద్ధిని ఎవరూ శంకించడం లేదు. మా చిత్తశుద్ధిని శంకించే అవసరం లేదు. మన చర్చల సరళి దళితుల అభివృద్ధికి దోహదపడితే సంతోషించే వారిలో నేను మొదటివాడిని. తప్పకుండా రాజ్యాంగ సవరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండా కాదు. 2/3 వ వంతు మెజారిటీ ఎన్.డి.ఎలో లేదు. సాధ్యమయ్యే పని కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి 'సపోర్ట్ ఇస్తాము'' అంటూ కేకలు)

రాజశేఖర రెడ్డిగారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ కాంగ్రెస్, బి.జె.పి మేజర్ పార్టీలు. వారు కలవకుండా, ఇతర రాజకీయ పార్టీలు సహకరించకుండా అమెండ్‌మెంట్ సాధ్యం కాదు. ఇది విధాన రూపం దాల్చాలంటే, నిజంగా చిత్తశుద్ధి ఉంటే, దళితులకు న్యాయం చెయ్యాలనే ఆలోచన ఉంటే, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కాంక్రీట్‌గా కావాలంటే ఇక్కడ పెట్టడం కాదు, కార్యరూపం దాల్చాలంటే పార్లమెంటులో పెట్టాలి. కాంగ్రెస్ పార్టీ వారిని తీర్మానం అక్కడ పెట్టమనండి. దానికి వారు ముందుకు వస్తే, బి.జె.పి వారితో మాట్లాడతాము. టి.డి.పి సిద్ధంగా ఉంది. ఆక్కడ తీర్మానం పెట్టి , 2/3 మెజారిటీ వస్తే, నిజంగా దళితులకు న్యాయం చేసినట్లు అవుతుంది. అమెండ్‌మెంట్ లేకుండా చేస్తే, మనమంతా దళితుల మీద లేని పోని ప్రేమ చూపినట్లు అవుతుంది. వారి సిన్సియారిటీని శంకించడం లేదు. నిజమైన ప్రేమ ఉంటే అక్కడ పెడదాము. సపోర్ట్ చేస్తాము.

శ్రీ ఎం. మారెప్పః ఇబిసి లకు ఈ సభలోనే పెట్టారు.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, అయితే ఈ శాసన సభలో ఇంతకు ముందు చేసిన తీర్మానాలన్నీ తప్పుడు చర్యలేనా? ఈ రోజున తీర్మానం చేద్దామంటే తప్పుడు చర్య అనడం భావ్యం కాదు. ఇక్కడ మనం చట్టపరిధిలో చెయ్యగలిగిన కార్యక్రమాలు చేద్దాము. ఈ నెలాఖరుకు చట్టం చేసి, వచ్చే నెల నుంచీ ఇంప్లిమెంట్ అయ్యేలా చేద్దాము. ఆంధ్రులలో నుంచే ప్రారంభం కావాలి. మనమే ప్రథమంగా ఉందాము. అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందా, ప్రతిపక్షంలో ఉందా అనేది తెలియకుండా మాట్లాడితే ఎట్లా ? అక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అది కూడా తెలియ కుండా అక్కడ ప్రతిపక్ష నాయకులను తీర్మానం తెమ్మంటారు. ఇక్కడేమో ప్రతిపక్షం నుండి తీర్మానం పెడదాము అంటే వద్దని అంటారు. "This House unanimously resolves to congratulate the President of India for his observation for reservations for the weaker sections....."

శ్రీ కడియం శ్రీహరిః నేను అప్పీల్ చేశాను. చెప్పాను. నెలాఖరు వరకూ గడువు అన్నారు. అన్ని రాజకీయ పార్టీల వారం మాట్లాడుకుందాము. ఆయనే నెలాఖరు వరకూ అన్నారు.

(ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్ః మంత్రిగారేదో చెబుతున్నారు వినండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నేను రెజల్యూషన్ మూవ్ చెయ్యడం లేదు. మూవ్ చేస్తున్నానని చెప్పానా? ఇది కరెక్ట్ కాదు. నేను చెప్పేది వినండి.

శ్రీ కడియం శ్రీహరిః రాజశేఖర రెడ్డిగారు నెలాఖరు వరకూ ఫరవాలేదన్నారు. మాట్లాడుకుని వద్దాం. మాకు అభ్యంతరం లేదు. అన్ని రాజకీయ పార్టీలతోను నిశితంగా మాట్లాడుకుందాము. ఇబ్బంది లేదు.

డా. వై.ఎ స్. రాజశేఖర రెడ్డిః నేను తీర్మానం అని అన లేదు. నెలాఖరు లోపల ఈ రాష్ట్ర పరిధిలో చెయ్యగలిగిన మేరకు, మనకు గల అన్ని రకాల అధికారాల మేరకు చట్టాన్ని తేవాలి నెలాఖరు లోపల అన్నాను. నెలాఖరు లోపల బిల్లు పాస్ కావాలి. వచ్చే నెల మొదటి నుంచీ ఇంప్లిమెంట్ కావాలి. మన చట్ట పరిధిలో చేద్దాము. రెజల్యూషన్‌ను గురించి ఆలోచించుకోండి. ఈ రోజు 8వ తేదీ. ఈ నెల 15 వ తేదీ వరకూ తీర్మానం చేస్తే మాకు అభ్యంతరం లేదు. ఈ తీర్మానం వారినే తెమ్మనండి. దానికి అభ్యంతరం అయితే చెప్పండి.
ఉ 11.30

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్ర పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు, వెనుకబడిన తరగతుల వారికి రాజ్యాంగ బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తీర్మానాల ద్వారా ఏవైతే రాయితీలు కల్పించాలో, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కాని ఎంప్లాయ్‌మెంట్ విషయంలో కాని ఇతరత్రా కాని అవన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌టెండ్ చేస్తుంది. అదనంగా ఏవైతే గైడ్‌లైన్స్ ఉన్నాయో, కాన్‌స్టిట్యూషనల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయో అవన్నీ అమలు చేస్తున్నాము. ఇప్పుడు ఇస్యూస్ ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లో రిజర్వేషన్స్‌కు సంబంధించినవి. దానికి సబంధించి డిస్కస్ చేస్తున్నాము. ఇది గవర్నమెంటాఫ్ ఇండియా టేకప్ చేయవలసిన సబ్జెక్ట్. రాజశేఖర రెడ్డి గారు ఏమన్నారంటే ఈ నెల చివరి వరకు అయినా అని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు మాట్లాడుకుని మనం ఒక నిర్ధారణకు వస్తే బాగుంటుందని చెప్పారు. కాబట్టి నేను కూడా వారు ఇచ్చిన గడువు లోపల మా పార్టీలో మాట్లాడి మేము వస్తాము. ఈ నెల చివరి వరకు అన్నారు. మా పార్టీలో కూడా మేము మాట్లాడుకుంటాము. మేము వ్యతిరేకం కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడిగాను. వారం రోజుల లోపల రిజల్యూషన్ కావాలి. ఈ నెలాఖరులోగా చట్టం కావాలి. ఈ రాష్ట్ర పరిధిలో చేయగలిగిన అన్ని విషయాలకు సంబంధించి చట్టాలు రావాలి. నెలాఖరులోగా చట్టం కావాలి. వారం లోపల రిజల్యూషన్ రావాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వారి వ్యూస్ చెబితే బాగుంటుంది . అంతే కాని ఈ గంటలో కావాలి, ఈ రోజే ఇది రావాలి, రేపు ఇది కావాలి అని చెప్పే పద్ధతి ఎక్కడా చూడలేదు. అందుచేత డెమాక్రసీలో ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ వారికి ఉంది. వారి వ్యూస్ వారు ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు. అంతే కాని వారు ఇదే చేయాలి, గంటలో చేయాలి, ఈ రకంగా చేయాలని చెప్పి శాసించడం మంచిది కాదు. ఇందాక మంత్రి గారు కూడా చెప్పారు. Madam Speaker, it is a national issue. Total privatisation policy. అదే విధంగా ఇండస్ట్రియల్ పాలసీ ఇవన్నీ కూడా ఇస్యూస్. అందుచేత గవర్నమెంటాఫ్ ఇండియా ఒక సిస్టమ్యాటిక్ పాలసీని అడాప్ట్ చేసింది. దానికి తగినట్లు ప్యారలల్ పాలసీ పెట్టుకోవాలి అనుకున్నప్పుడు నేషనల్ పాలసీగా డిక్లేర్ చేసుకోవలసిన అవసరం ఉంది. నేషనల్ పాలసీగా దానిని తీసుకోవాలి. అందుచేత నేషనల్ పాలసీగా వస్తే పార్లమెంట్‌లో డిస్కషన్ జరగాలి. పార్లమెంట్‌లో ఏదైనా చేయాలి. ఆ విధంగా నేషనల్ పాలసీ ఎఫెక్ట్‌లోకి రావాలి. త్రూఅవుట్ ది కంట్రీ అంటే రాజ్యాంగాన్ని ఎమెండ్ చేయాలి. రాజ్యాంగాన్ని ఎమెండ్‌మెంట్ చేయాలంటే అందరి సహకారం కావాలి. There is an established system. There is a laid down system to do such things. అంతే కాని, ఇప్పుడే చేయండి. ఇవ్వాళే చేయండి . ఈ రోజు ఇది చేయండి. రేపు అది చేయండి అని చెప్పడం సబబు కాదు. Let us take up this thing at the

national level. What I mean to say is that this is a national issue but not a State issue. Therefore, this thing need to be discussed at the national level. అందుచేత నేషనల్‌వైడ్ నిర్ణయం తీసుకోకపోతే కొన్ని ప్రాంతాలలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. అందుచేత ఇండస్ట్రియల్ పాలసీ అన్నది, ప్రైవేటైజేషన్ పాలసీ అన్నది through out country కి సంబంధించినది. ఆ పాలసీలకు అనుగుణంగా వేరే పాలసీలను తీసుకురావలసిన అవసరం ఉంది. లేకపోతే ఇబ్బందులు వస్తాయి. నేషనల్ పాలసీ ప్రకారం అన్నీ అవలంభించినట్లయితే ఎవరికీ ఏ విధమైన ఇబ్బందీ ఉండదు.

MADAM SPEAKER : Remaining Questions deemed to have been Answered. Now, the House is adjourned for Tea-Break for 10 minutes.

(Annexure-1)

**( The House then adjourned at 11-37 AM for Tea-Break for 10 minutes)**

**( టీ విరామం తరువాత సభ తిరిగి మధ్యాహ్నం 12. 10 నిముషాలకు ప్రారంభమైనది )**
**( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )**

## సభా కార్యక్రమము

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ కె. విద్యాధరరావు: ప్రొసీడింగ్స్ మొదలుకాకుండానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మీ అటెన్షన్ డ్రా చేస్తున్నాను. ఒక్క నిముషం అధ్యక్షా, మైక్ యివ్వండి. అధ్యక్షా, మీరు సభలో లేరు. ఈ సభ ఎడ్జర్న్ కాకముందు జరిగిన యిన్సిడెంట్ అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఏ అంశం మీద మీ పాయింట్ ఆఫ్ ఆర్డర్?

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: నాకు అవకాశం యిస్తే నేను చెబుతాను అధ్యక్షా.

// కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డికి మైక్ యివ్వవలసిందిగా కోరారు . //

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇస్యూ క్లోజ్ అయిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్వశ్చన్ ఎరయిజ్ కాదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఎవరన్నారు క్లోజ్ అయిందని?

SRI K.R.SURESH REDDY: It is a very serious issue. అధ్యక్షా, మైక్ యివ్వండి. ఏదో ఒకటి చెప్పండి అధ్యక్షా. అధ్యక్షా, వన్ మినిట్, మైక్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఏ యిస్యూ మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

హౌస్‌లో ఏమి జరుగుతోందో ఒకసారి చూడండి. మైక్ యివ్వండి.

// కాంగ్రెస్ పార్టీ సభ్యులు, యంఐయం సభ్యులు తమ సీట్లముందు నిలబడ్డారు.//

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నాన్ అఫిషియల్ బిజినెస్ తీసుకుంటున్నాను. రాజయ్యగారూ, ప్రారంభించండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు. దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. అప్పుడు తీసుకుందాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరంతా సహకరిస్తే హౌస్ ఆర్డర్‌లో వుంటుంది. దయచేసి అందరూ కూర్చోండి.

SRI ASADUDDIN OWAISI (Charminar): It is an important issue.

SRI YOUNUS SULTAN: This is not the proper way.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి మీరందరూ కూర్చోండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి మాట్లాడడానికి మైక్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎజెండా ప్రకారం పోదాము. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు అవకాశం యివ్వడం జరగదు. అందరూ కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య: హౌస్ ఆర్డర్‌లో లేదు. హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ డి. శ్రీనివాస్: మైక్ యిస్తే ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అజెండా మొదలు కాకుండానే పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి? అజెండా మొదలైన తరువాత చెప్పవచ్చు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి): మైక్ యివ్వడం మర్చిపోతే ఎలా? మైక్ యివ్వండి, వారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అజెండా మొదలైన తరువాత, ఆ సబ్జెక్ట్‌కు సంబంధించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏదయినా వుంటే చెప్పండి. ఇందాకటి యిస్యూ క్లోజ్ అయింది.ఇప్పుడు నెక్స్ట్ సబ్జెక్ట్‌కు పోదాము.

శ్రీ యం . మారెప్ప: అధ్యక్షా, యిస్యూ క్లోజ్ కాలేదు.

డాక్టర్ యం . తిప్పేస్వామి: అధ్యక్షా, మాకు మైక్ రాలేదు.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మిమ్మల్ని ఎలా ఆకర్షించాలి?

శ్రీ యం . మారెప్ప: ఇందాక టీ బ్రేక్ అయింది. తరువాత ఆ సబ్జెక్ట్ తీసుకోవాలి కదా.

( శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు గౌరవసభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చారు. )

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, ఎందుకు యివ్వరు? అధ్యక్షా, మేము చెప్పేది వినండి, మైక్ యివ్వండి. అధ్యక్షా, మేము చెప్పేది వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సివిల్ సప్లయిస్ మినిస్టర్ గారూ, రిజొల్యూషన్ మూవ్ చేయండి

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, ఇటీవల కొద్ది రోజులుగా వార్తాపత్రికల్లో వస్తూ వుంది అధ్యక్షా. భారతప్రభుత్వం భారత ఆహారసంస్థను, అందులో వుండే భారాన్ని తగ్గించి, రాష్ట్రాలకు ఆహార ధాన్యాల సేకరణ విధానాన్ని చేపట్టే విధానాన్ని అప్పగించాలని నిర్ణయించిందని, అనేక కథనాలు వార్తాపత్రికల్లో వస్తున్నాయి. దానిపైన ఈ రాష్ట్రప్రభుత్వం భారతప్రభుత్వాన్ని ''భారత ఆహారసంస్థను యింకా కొనసాగించాలని, ఈ ఆహారసంస్థ ద్వారానే రైతుల నుండి ఆహారధాన్యాలను సేకరించాలని, రైతులు పండించిన ఆహారధాన్యాలకు కనీస మద్దతు ధర కూడా ఈ ఆహారసంస్థ ద్వారానే అందించాలని నిర్ణయించింది.

// కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చి తమకు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ డెప్యూటీ స్పీకర్‌తో వాదనకు దిగారు . //

// వుయ్ వాంట్ రిజొల్యూషన్ అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు //

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: ఈ విషయం పైన భారత ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రిగారు లేఖలు వ్రాయడం జరిగింది. దానితోబాటు ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వం ముందు వుంది. దానికి తగ్గట్లుగానే గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డిగారు ఇటీవల ఈ ఆహార ధాన్య సేకరణను .....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఆ సబ్జెక్ట్ మీద ఆల్‌రెడీ మూడుగంటలు డిస్కషన్ అయింది. మీరు కూర్చోండి. కోఆపరేట్ చేయండి.

( వుయ్ వాంట్ రిజొల్యూషన్, దళిత వ్యతిరేక ప్రభుత్వం డౌన్, డౌన్ అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు.)
మ.12.20

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ముందు మీరంతా కూర్చోండి.

( దళిత వ్యతిరేక ప్రభుత్వం డౌన్ డౌన్, దళితుల పట్ల దయలేని ప్రభుత్వం నశించాలి అంటూ నినాదాలు )

డాక్టర్ కోడెల శివప్రసాదరావు : ఇంతకుముందు కొనసాగించినట్లుగానే కొనసాగించే విధంగా తీర్మానం చేస్తే బాగుంటుందని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వుద్దేశం కూడా యిదే కాబట్టి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి మిమ్ములను కోరగానే అనుమతించినందుకు మీకు ధన్యవాదాలు. ఈయొక్క తీర్మానాన్ని సభ ఆమోదం కొరకు ప్రవేశపెడుతున్నాను.

'' రైతుల ప్రయోజనాల దృష్ట్యా వరి పండించే రైతులకు కనీస మద్దతు ధర లభించేటట్లు చూచుటకుగాను ప్రస్తుత ధాన్య సేకరణ విధానాన్ని కొనసాగించాలని, ధాన్య సేకరణను వికేంద్రీకరించే ప్రతిపాదన విరమించుకోవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది .''

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మోషన్ మూవ్డ్. మీరందరూ కోఆపరేట్ చేయండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, గతంలో అంటే 10.12.64లో భారత ఆహార సంస్థ పార్లమెంట్‌లో యాక్ట్ నంబర్ 37 ద్వారా ఏర్పాటుచేయబడిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. భారత ఆహారసంస్థ యొక్క కార్యక్రమాన్ని చూసినట్లయితే, రైతులు పండించినటువంటి ఆహారధాన్యాలను, ఆహార పదార్థాలను కొనుగోలు చేయడం కోసం, వాటిని నిల్వ చేయడం కోసం, ఆహార ధాన్యాలను ఒక చోటి నుండి మరొక చోటుకు రవాణా కోసం తరలించడం కోసం, ఆహార ధాన్యాల పంపిణీ విధానం కోసం, ఆహార ధాన్యాల అమ్మకాన్ని చేపట్టేటట్లుగా భారత ఆహార సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి కూర్చోండి, కోఆపరేట్ చేయండి.

// ఇంటరప్షన్స్ //

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అదే విధంగా కొత్త పద్ధతుల ద్వారా భారత ఆహార సంస్థ రైతులు పండించినటువంటి ఆహార ధాన్యాల ఎక్కువ ఉత్పత్తికి తగిన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది.

// ఇంటరప్షన్స్ //

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీస్పీకర్ : లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారూ, మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఆనరబుల్ మెంబర్స్, పోడియం దగ్గర, వెల్‌లో కూర్చున్న వారు ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం మంచిది కాదు. Once again I appeal to the Hon'ble Members who are sitting in the Well of the House to resume their seats. I also appeal to the Leader of the Opposition, other leaders of the political parties and the Members who are sitting in the well of the House to take their seats. అధ్యక్షా, ఆ సబ్జెక్ట్‌ను స్పీకర్‌గారు క్లోజ్ చేశారు. దాన్ని రిఓపెన్ చేయడం సాధ్యం కాదు. ప్రతిరోజు ఏదో ఒక వంకతో ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేసే పద్ధతితో, రాజకీయంగా లబ్దిపొందే ఆలోచన తప్ప ప్రజల మీద ప్రేమ లేదు అధ్యక్షా. ఆ సబ్జెక్ట్ మీద ఎనఫ్ డిస్కషన్ జరిగింది. గవర్నమెంట్ సూటబుల్‌గా రిప్లయ్ చెప్పింది. వారు మాట్లాడింది వారు మాట్లాడారు, మేము మాట్లాడేది మేము మాట్లాడాము. ఎవరి వ్యూస్ వారు చెప్పడం జరిగింది. అందుచేత ప్రజలే నిర్ణయం చేస్తారు అధ్యక్షా. అందుచేత హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయవద్దని మరొకసారి కోరుతున్నాను. డెప్యూటీ స్పీకర్ గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి కూర్చోండి, కోఆపరేట్ చేయండి.

// ఇంటరప్షన్స్ //

అందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. మీమీ స్థానాలలో కూర్చోండి.

// జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేయాలి, అంబేద్కర్ ఆలోచనా విధానం అమలు చేయాలి అంటూ నినాదాలు //

డాక్టర్ కోడెల శివప్రసాదరావు: అదే విధంగా ఈ భారత ఆహారసంస్థ క్షేత్రస్థాయిలో రైస్ మిల్స్ ఏర్పాటు చేయడం, పిండి మిల్స్ ఏర్పాటు చేయడం, అదే విధంగా ఆహారధాన్యాల చౌక దుకాణాలు కూడా భారత ఆహార సంస్థ చేపడుతోంది.

// కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నిరంతర అంతరాయం //

అదే విధంగా రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర వచ్చేటట్లు చూడడం భారత ఆహార సంస్థ ముఖ్యోద్దేశం . అదే విధంగా రైతుల ఆహారధాన్యాల ఉత్పత్తికి సంబంధించి వారికి రుణం కావాలంటే , వారికి ఆర్థిక సహాయం కావాలంటే రుణం యిచ్చే కార్యక్రమాన్ని భారత ఆహారసంస్థ చేపడుతోంది. రైతులు వేరే సంస్థ ద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తి కోసం లోన్స్ తీసుకుంటే గ్యారంటీ, హామీ కార్యక్రమం కూడా భారత ఆహార సంస్థ చేపడుతున్నదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.రైతుల ఆహార ధాన్యాల ఉత్పత్తి కోసం భారత ఆహార సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతోంది.రైతులు పండించిన ఆహార ధాన్యాల సేకరణ, కనీస మద్దతు ధర యివ్వడమే కాకుండా .....

// ఇంటరప్షన్స్ //

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి అందరూ కూర్చోండి. కోఆపరేట్ చేయండి.

SRI Y. RAMAKRISHNUDU: I may be permitted to move motion under Sub Rule 2 of Rule 300 of the Rules of Procedure and Conduct of Business.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరందరూ మీమీ సీట్లలో కూర్చోవలసిందిగా మరొకసారి అపీల్ చేస్తున్నాను.

// కాంగ్రెస్ సభ్యులు నినాదాలు యిస్తూనే వున్నారు //

MR. DEPUTY SPEAKER: I request the Minister for Legislative Affairs to move the motion.
మ.12.30

## ప్రభుత్వ ప్రతిపాదన
## కొంతమంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Sir, I may be permitted to move the motion under sub rule 2 of Rule 300 of the Procedure and Conduct of the Business in the House.

DEPUTY SPEAKER: Yes. Permitted.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

'That the following Members be suspended from the service of the House for the rest of the day.'

Smt. Gall Aruna Kumari, Sri M.Budha Prasad, Dr. G.Chinna Reddy, Sri N.Divakar Rao, Sri J.C.Diwakar Reddy, Sri Fareeduddin, Sri D.Gopal, Sri P.Govardhan Reddy, Sri B.Govardhan, Sri Gurnath Reddy, Sri M.Hanumantha Rao, Sri A.Indrakaran Reddy, Sri P.Jagan Mohana Rao, Sri Jaleel Khan, Sri P.Kista Reddy, Smt. G.Kuthuhalamma, Sri M.Mareppa, Dr. M.V.Mysoora Reddy, Sri S.Pitchi Reddy, Sri D.Prasada Rao, Sri N.Rajalingam, Dr.Y.S.Rajasekhara Reddy (Leader of Opposition), Sri Ch.Ramakrishna Reddy, Sri J.Ram Mohan Rao, Sri Anam Ramanarayan Reddy, Sri T.Sanyasi Appala Naidu,Sri B.Saraiah, Sri K.Suryanarayana Goud, Sri M.Sikhamani, Sri B.Sreenivasa Reddy, Sri D.Srinivas, Sri R.Srinivasu, Smt. K.Surekha, Sri K.R.Suresh Reddy, Sri K.Suryapratap Reddy, Dr.

M.Thippeswamy, Sri N.Varadarajula Reddy, Sri P.Veeraiah, Sri K.Venkat Reddy, Sri Bomma Venkateshwar, Sri Vanama Venkateshwara Rao, Sri P.Venugopala Reddy, Sri S.Vijayarama Raju, Sri A.Vittal Reddy, Sri Anam Vivekananda Reddy, Sri Younis Sulthan, Sri S.Rajaiah, Sri Syed Sajjad.

DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

'That the following Members be suspended from the service of the House for the rest of the day.'

Smt. Gall Aruna Kumari, Sri M.Budha Prasad, Dr. G.Chinna Reddy, Sri N.Divakar Rao, Sri J.C.Diwakar Reddy, Sri Fareeduddin, Sri D.Gopal, Sri P.Govardhan Reddy, Sri B.Govardhan, Sri Gurnath Reddy, Sri M.Hanumantha Rao, Sri A.Indrakaran Reddy, Sri P.Jagan Mohana Rao, Sri Jaleel Khan, Sri P.Kista Reddy, Smt. G.Kuthuhalamma, Sri M.Mareppa, Dr. M.V.Mysoora Reddy, Sri S.Pitchi Reddy, Sri D.Prasada Rao, Sri N.Rajalingam, Dr.Y.S.Rajasekhara Reddy (Leader of Opposition), Sri Ch.Ramakrishna Reddy, Sri J.Ram Mohan Rao, Sri Anam Ramanarayan Reddy, Sri T.Sanyasi Appala Naidu,Sri B.Saraiah, Sri K.Suryanarayana Goud, Sri M.Sikhamani, Sri B.Sreenivasa Reddy, Sri D.Srinivas, Sri R.Srinivasu, Smt. K.Surekha, Sri K.R.Suresh Reddy, Sri K.Suryapratap Reddy, Dr. M.Thippeswamy, Sri N.Varadarajula Reddy, Sri P.Veeraiah, Sri K.Venkat Reddy, Sri Bomma Venkateshwar, Sri Vanama Venkateshwara Rao, Sri P.Venugopala Reddy, Sri S.Vijayarama Raju, Sri A.Vittal Reddy, Sri Anam Vivekananda Reddy, Sri Younis Sulthan, Sri S.Rajaiah, Sri Syed Sajjad.

(PAUSE)

The Motion was adopted and the above Members were suspended.

DEPUTY SPEAKER: I request the suspended Members to leave the House.

(At this juncture, Marshals entered the House)

( Slogans raised from Congress Party Members at the Podium)

(మార్షల్స్ గో బ్యాక్)

(ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి – దళిత హక్కులను రక్షించాలి – దళిత హక్కుల ఖూనీ ఆపేయాలి – అంబేడ్కర్ ఆలోచనా విధానాలు అమలు చేయాలి – రాష్ట్రపతి ఆలోచనా విధానాలు అమలు చేయాలి – జస్టిస్ పున్నయ్య కమిషన్ అమలు చేయాలి –దళిత వ్యతిరేక విధానాలు నశించాలి – స్వామిదాసు తీర్మానం ప్రవేశపెట్టాలి – తాడిత, పీడిత, దళిత హక్కుల వ్యతిరేక విధానాలు నశించాలి – తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుద్దేశించి – దళిత శాసన సభ్యురాలా అర్థం చేసుకోండి. లేవండి. ముందుకు రండి ) (పోడియం వద్ద నుండి శ్రీ మారెప్ప తన కవితను సభకు వినిపించసాగారు – '' సతీ సుతుని చేతిలో పతి పతనమాయె, అల్లుని పెత్తనం మొదలాయే, రాష్ట్ర ప్రగతి ప్రణాళికలకు బియ్యమే దయ్యమాయే, మద్య నిషేధం మధ్యలోనే నీరు గారి పోయే, సారా నానుని నాడిలో చేరువాయే, మహిళల బ్రతుకులు మరలా అంధకారమాయే, జనాకర్షణ పథకాలు జనాలలో మిగిలిపోయే, ఖజానా లేని ప్రజల వద్దకు పాలన ప్రజల్లో హేళనాయే, బాబు శ్రమదానం, అన్నకు కర్మదానమాయే, వేసిన ప్రతి ఓటు చేటు ఆయే, పేద బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు హైజాక్ ఆయే, అంబేద్కర్ ఆలోచనా విధానాలు కనుమరుగాయే, జస్టిస్ పున్నయ్య కమీషన్ బుట్ట దాఖలాయే, రాష్ట్రపతి సూచనలు డోన్ట్ కేర్ ఆయే, గదులకు నిధులకు చెదలాయే, ప్రతి స్కీము స్కాము ఆయే, పేరు గొప్ప ఊరు దిబ్బ ఆయే. దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలు పతనమాయే, ఇందుకోసం ప్రతి యువత చక్కని భవితకోసం, దేశ శాంతి సుస్థిరత కోసం ప్రాణాలు వడ్డించే సమయం ఆసన్నమాయే, త్రివర్ణము గల జెండా మరలా ఎర్రకోటలో ఎగరడానికి సిద్ధమాయే, చివరికి సమస్తము హస్తమయ మాయేను )

DEPUTY SPEAKER: Please co-operate with the Chair.

( ముఖ్యమంత్రి గారు ప్రతి స్కీమ్‌ను స్కామ్ చేస్తున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కోఆపరేట్ చేయండి.

(అంతరాయం)

(At this juncture, Marshals lifted the suspended Members out of the House)

మ.12.40

SRI J.C.DIWAKARA REDDY: You verify the records. మా పేర్లు ఎనౌన్సు చేయకుండా మేము బయటకు పోవాలా? This is too much. రూల్సు ప్రకారం బయటకు పోవడానికి అభ్యంతరం లేదు. పేర్లు లేని వాళ్లను బయటకు పంపతామంటే ఎట్లా?

SRI Y. RAMAKRISHNUDU: Your name is also announced.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– మా టేబుల్సు నుంచి మేము లేవనే లేదు. ఎందుకు మా మీద మోషన్ మూవ్ చేశారో చెప్పాలి.

SRI Y. RAMAKRISHNUDU: I was permitted to include all the persons who were creating some sort of obstruction to the proceedings of the House. లిస్టులో చదివినపుడు దివాకరరెడ్డి గారు బయటకు వెళ్లారు మరి ఇంటెన్షల్‌గానో ఎలాగో నాకు తెలియదు. లిస్టు చదివేక లోపలకు వచ్చారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– చెవులూ కళ్లూ లేవా ఈ సభకు? మైకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః– సస్పెండ్ అయిన వాళ్లకు మాట్లాడే అవకాశం రాదండీ. Please co-operate with the Chair.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ః– అన్యాయమైన ఈ సభకు వచ్చినా ఒకటే రాకపోయినా ఒకటే.

( శ్రీ జె.సి. దివాకరరెడ్డి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.)

SRI ASADUDDIN OWAISI: Sir, Government has not agreed to move a Resolution. They could have moved the Resolution and left it open to the Central Government. They are not evincing even an iota of interest in putting the Resolution for the reasons best known to them. Government is not sincere about providing reservation for SCs/STs/BCs and other minority people. Moreover, they suspended Leader of Opposition. I don't find any valid reason. In protest, our Party intends to stage a walk-out.

(Then Sri Asaduddin Owaisi walked out of the House)

శ్రీ నోముల నరసింహయ్య :– అధ్యక్షా, ప్రభుత్వంలో ఉన్న దళిత సోదరులకు విజ్ఞప్తి చేసేదేమిటంటే, పాము నోట్లో ఉన్న కప్ప చందాన ప్రభుత్వ విధానం ఉంది. పాము మింగుతానంటోంది. కప్ప మింగబోకు బ్రతుకుతానంటోంది. పెట్టుబడిదారుల నోట్లో ఉంది ఈ ప్రభుత్వం. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ ఉంటేనే దళితుల బ్రతుకుల్లో కొద్దో గొప్పో మార్పు వస్తుందని ప్రథమ పౌరుడు భారత రాష్ట్రపతి ప్రపోజ్ చేస్తే, పాము కాటేస్తాను అంటోంది. అటువంటి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తోంది ప్రభుత్వం. శాసనసభ్యులను గెంటివేసి, ప్రజల నోరు నొక్కి పరిపాలన చేయలేరు. ప్రైవేటు రంగంలో రిజర్వేషను ఇవ్వకపోతే దళితులకు అన్యాయం జరుగుతుంది. అది మనందరకూ తెలుసు. అడిగినందుకు సస్పెండు చేశారు. అందుకు నిరశనగా నేను వాకవుట్ చేస్తున్నాను.

( శ్రీ నోముల నరసింహయ్య సభ నుండి వాకవుట్ చేశారు.)

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్ధిపేట):– అధ్యక్షా, ఈ సభ ద్వారా గతంలో ఎన్నో సత్సంప్రదాయాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. దేశంలో గాని, రాష్ట్రంలో గాని, ఈరోజు వస్తున్న ఈ ప్రైవేటీకరణ అనబడే కొత్త వరవడి చాలా పెద్ద ఎత్తున వస్తోంది. అనేక సామాజిక అం శాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం అంతా ప్రైవెటైజ్ అయిపోతోంది. సమాజంలో ఉన్న dis-advantageous and vulnerable sections కొరకు అమెరికా వంటి దేశాలలో ప్రత్యేకమైన బడ్జెటును పెడుతోంది. ప్రతిపక్షాలు పెట్టిన ప్రతిపాదన, భారత రాష్ట్రపతి ఒక పక్క నొక్కి వక్కాణించారు. ప్రభుత్వం కూడా ఆలోచించి సహకరిస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అటువంటి చక్కని ప్రతిపాదన బలహీన వర్గాల కొరకు ప్రవేశపెట్టినపుడు దానిని చర్చించి, ఆ సమస్య పరిష్కరించేదిపోయి, కర్ర పెత్తనం చేస్తూ, చట్టం ఉంది కదా అని ప్రభుత్వం వ్యవహరించడం మంచిది కాదు. ప్రభుత్వం అవలంభిస్తున్న ఈ విధానానికి ప్రొటెస్టు చేస్తూ కూర్చుంటున్నాను.
మ.12.50

( శ్రీ పి. గోవర్ధనరెడ్డి, శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డి కూడ సభ నుండి నిష్క్రమించారు)

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్): ఈ ప్రభుత్వం దళితులను వర్గీకరించి వారికి రిజర్వేషన్ కల్పించింది. అదే విధంగా, ఎన్నో విషయాల్లో రిజర్వేషన్ కల్పించారు. ఈనాడు ఒక తీర్మానానికి వెనుకకు పోవడంచూస్తే దానిని వారు ఎందుకో భేషజంగా భావిస్తున్నారు. గ్లోబలైజేషన్ వచ్చింది. దీనివల్ల ప్రైవేటైజేషన్ పెరుగుతుంది. అందువల్ల ఉద్యోగావకాశాలు తగ్గుతాయి. బలహీనవర్గాల, దళితుల, వెనకబడిన తరగతులకు అవకాశాలు తగ్గిపోతాయి. వారందరికి కనీసం ఈప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించవలసిన బాధ్యత మనకు ఉంది. మనం తీర్మానం చేసి పంపించడం ద్వారా నష్టం లేదు. రెండు/మూడవ వంతు మెజారిటీతో పాస్ కావాలి. వారేదో చేశారు. మనం ప్రిస్టేజ్‌కి పోకూడదు. మనం కూడా చేసి పంపించి కేంద్రంలో పార్లమెంట్‌కి వదిలేస్తే తద్వారా వారే నిర్ణయం తీసుకుంటారు. ఆ విధంగా వదిలేస్తే బాగుంటుందని, దీనికి నిరసన తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: ఇది చాలా దురదృష్టకరము. కాంగ్రెస్‌పార్టీ ప్రతీ అంశాన్ని రాజకీయం చేసి ఈ శాసనసభ వేదికమీద లబ్ధి పొందాలని చూడడం మొట్టమొదటి నుండి మనం చూస్తున్నాము. ఈనాడు చర్చకు వచ్చిన అంశాలను ఒక్కసారి పరిశీలన చేస్తే ఇది కంకరెంట్ లిస్ట్‌లో ఐటెం 23గా ఉంది. ఈనాడు సభలో దీనిని చర్చించడం సముచితం కాదని ప్రపథమంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే, జస్టిస్ పున్నయ్య కమీషన్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన తరువాత దానిలో ముఖ్యమయిన అంశం ఏమంటే, ఏపి స్టేట్ కమీషన్ ఫర్ ఎస్‌సి, ఎస్‌టి అని ఒక బిల్లుని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తే వారు చెప్పేదేమంటే, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా నుండి ప్రియర్ అప్రూవల్‌కానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ప్రియర్

ఇన్‌స్ట్రక్షన్స్‌కానీ వస్తే తప్ప వారు ప్రవేశపెట్టడానికి అవకాశం లేదు. లేకపోతే అసాధారణంగా ఉన్న చర్య ఏమంటే, గవర్నర్ దగ్గర నుండి రెకమెండేషన్ తీసుకువచ్చి హౌజ్‌లో ఇంట్రడ్యూజ్ చేయమని అంటే, ఆ రోజు గవర్నర్ రంగరాజన్‌గారి నుండి రెకమెండేషన్ తీసుకువచ్చి ఈ హౌజ్‌లో ఇంట్రడ్యూజ్ చేయడం, ఆ సందర్భంగా నేను ఇక్కడున్న ప్రతిపక్షనాయకులను అందరిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఎందుకంటే, బిల్లు పాసయినా, అది యాక్ట్ అవ్వడానికి సంవత్సర టైమ్ పడుతుంది కాబట్టి దయచేసి మీరంతా సహకరించండి అంటే, ఒక్క ఇంద్రసేనారెడ్డిగారుతప్ప , రాజశేఖరరెడ్డిగారిని చేతులు పట్టుకొని బ్రతిమిలాడినా ఆయన బిల్లు పాస్‌కావడానికి సహకరించలేదు. ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ఈనాడు ఈ రిజర్వేషన్ విధానానికివస్తే, ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్‌లను పెంచే విషయంలో నూటికి నూరు శాతం విజయవంతంగా అమలుచేసే దానిలో అన్ని రాష్ట్రాలకన్నా అగ్రగామిగా ఉందని తెలియచేస్తున్నాను. 1961లో ఈ రిజర్వేషన్ అమలుచేయాలని అన్న తరువాత ఈ రిజర్వేషన్‌ని షెడ్యూలు జాతులవారికి ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేసింది 14 నుండి 15 శాతం, షెడ్యూలు తెగలవారికి 4 నుండి 6 శాతానికి ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేసింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈనాడు సమాజంలో ఉన్న అంటరానితనం నిర్మూలనకు, దళిత జాతులు, షెడ్యూలు తెగలపై జరుగుతున్న దౌర్జన్యాలను నిరోధించే దిశగా భారతదేశ చరిత్రలో ఏకసభ్య సభ్య కమీషన్ జస్టిస్ పున్నయ్య కమీషన్‌ను నియమించింది, ఆ కమీషన్ 42 రెకమెండేషన్స్‌ని తు.చ. తప్పక అమలుచేసి సక్రమమయిన ఉత్తర్వును జారీ చేసి ముందుకు పోయిన ప్రభుత్వం నారాచంద్రబాబునాయుడిగారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమేనని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. దీనితోబాటు మనం పరిశీలిస్తే ఈనాడు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల, వెనకబడిన తరగతులు, మైనారిటీలకు, అణగారిన వర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉండడమే కాకుండా పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం రు.597 కోట్లు ఈ సాంఘిక సంక్షేమ శాఖ మీద వెచ్చిస్తే ఈనాడు రు.647 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడమే కాకుండా భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఖర్చు చేయని నిధులు ఈ నాడు షెడ్యూల్డు కులాలు,తెగలు, మైనారిటీల కోసం ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈనాడు ఈ దేశంలో 14 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ఉంది. వీటిలో అన్నీచోట్లా కాకుండా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో రిఫార్మ్స్ చేసే విధంగా ప్రతిపక్షనాయకులు వ్యవహరించడం దురదృష్టకరము.

అందుకే గుర్తు చేశాను. మనం ఆనాడు రాజ్యాంగం అమెండ్‌మెంట్ తెచ్చి త్రీటైర్ సిస్టం కొరకు తీర్మానం చేసినప్పుడు ఇక్కడ సిపిఎంవారు ఒప్పుకున్నారు. పిసిసివారు ఒప్పుకున్నారు. అక్కడ కేంద్రంలో ఈ వ్యవహారం పంచాయితీరాజ్, స్థానికసంస్థలవిషయం చూసే మణిశంకర్ అయ్యర్‌గారు మాట్లాడుతూ, రాజశేఖరరెడ్డిగారు ఎవరు, పిసిసి అధ్యక్షులు ఎవరు చెప్పండి, మాకంతా బాగుందనిచెప్పి లోక్‌సభ స్పీకర్ సమక్షంలో చెప్పినప్పుడు సోనియాగాంధిగారు ఏమీ చెప్పలేదు. ఇటువంటి నేపథ్యంలో ఈ రాజ్యాంగ అమెండ్‌మెంట్ తీసుకురావాలంటే 200 మంది సభ్యుల మెజారిటి కావలసి ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ సహాయసహకారాలు అవసరం , అన్ని పార్టీలు విస్తృత స్థాయిలో చర్చ జరిపి ఒక నేషనల్ కాన్‌సెన్సెస్‌కి వస్తే దానినిముందుకు తీసుకువెళ్లడానికి బాగుంటుందన్నారు. దానిని విస్మరించి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేయలేని పనిని చేయమనిచెప్పి ఒత్తిడి చేయడం రాజకీయదురుద్దేశంతో కూడుకొన్న చర్యగా తెలియచేస్తున్నాను.

ఆ రోజు మహానుభావులు చాలా మంది దళితవర్గాలకు మేమే సేవ చేశామని చెప్పారు. దళిత వర్గాల కోసం తన జీవితాన్ని ఆనాడు త్యాగం చేసింది డా.అంబేద్కర్‌గారు. దళిత వర్గాల కోసం కృషి చేసింది బాబు జగ్జీవన్‌రామ్‌గారు. ఈ కాంగ్రెస్‌పార్టీ ఇన్నాళ్లూ మోసం చేసిందితప్ప దళిత వర్గాలకు ఏమీ చేయలేదని చెప్పి వారంతా ఆనాడు కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి బయటకు

వచ్చిన విషయం ప్రజలు మర్చిపోరు. దీని మీద నేషనల్ డిబేట్ జరిగి ఒక కమీషన్‌తో ఒక నిర్ణయానికివస్తే బాగుంటుందనిచెప్పి తెలియచేస్తూ ముగిస్తున్నాను.

మ.1.00

డా. ఎం.ఎస్.పార్థ సారధి (కదిరి)ః సర్, ఎఫ్.సి.ఐ. తీర్మానం అయిపోయిందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః పోస్ట్‌పోన్డ్

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రవ్యాపితంగా డి.ఎఫ్.ఐ.డి. కార్యక్రమాన్ని అమలుచేయుట గురించి

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) ః అధ్యక్షా, వేగంగా పెరుగుతున్న పట్టణ ప్రాంతాలలో సరియైన సౌకర్యాలు లేక, అర , కొర సౌకర్యాలతో సరియైన ప్రణాళిక లేక, పొట్ట చేత పట్టుకుని, జీవనాధారం కోసం పట్టణాలకు వచ్చే పేదలకు సరియైన వసతులు లేకపోవడమే కాకుండా, పెరుగుతున్న పేదరికాన్ని తొలగించడం కోసం మునిసిపల్ పాలనలో ప్రజల, మేధావుల, సామాజిక సంస్థల, రాజకీయ నాయకుల చురుకైన పాత్రతో మునిసిపల్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం కోసం బ్రిటిష్ ప్రభుత్వం వారి సహకారంతో డి.ఎఫ్.ఐ.డి. అనే పథకాన్ని 'ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ సర్వీసెస్ ఫర్ పూర్' నేతృత్వంలో ఏర్పాటైన విషయం మీకు తెలుసు.

అనేక సంవత్సరాలుగా సరియైన ప్రణాళికలు లేకపోవడమే కాకుండా, అర, కొర నిధుతో అస్తవ్యస్త విధానాలతో, పట్టణ ప్రాంతాలన్నీ పాడైపోతున్న విషయం మీకు తెలుసు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు లేకపోవడం, రోడ్లు కాని, మురుగునీటి వ్యవస్థ కాని, మంచి నీటి సౌకర్యాలు కాని లేకపోవడం, మురికి పేటలలో అధ్వాన్న పరిస్థితులు వుండి అనారోగ్యానికి గురవుతున్న విధానం కూడా తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ పరిస్థితులలో బ్రిటిష్ ప్రభుత్వం వారు ముందుకు వచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న చొరవ ఫలితంగా ఈ రాష్ట్రంలో 1991 సెన్సస్ ప్రకారం 32 క్లాస్ 1 పట్టణాలుగా వున్న నగరాలకు డి.ఎఫ్.ఐ.డి. పథకాన్ని వర్తింపజేయడం కోసం కార్యాచరణ తీసుకోవడం, దీనికి బ్రిటిష్ ప్రభుత్వం వారు రు.745 కోట్లు 6 సంవత్సరాల కాలంలో అందుబాటులోకి తెచ్చి, ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు, స్వావలంబన కోసం వారికి ట్రైనింగ్ ఇవ్వడం కోసం ముందుకు రావడం జరిగింది.

మొట్టమొదటగా 29 సెప్టెంబర్, 2000 నాడు నా నియోజక వర్గమైన రాజమండ్రిలో దానికి అంకురార్పణ జరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో క్లాస్ 1 నగరాలలోనే 70 శాతం మంది ప్రజలు నివసిస్తున్నారు. దీనికి సంబంధించి, వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరగవలసిన అవసరం వుంది. ఈ 'వెలుగు' పథకం క్రింద జరుగుతున్న మేలును ఒకసారి చర్చించి, దానిలోని లోటుపాట్లను సరిదిద్ది, మిగతా నగరాలకు ఈ సౌకర్యాలను తీసుకువచ్చినపుడు, మన రాష్ట్రంలోని చిన్న తరగతి పట్టణాలకు ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చినపుడు నగర ప్రాంత పరిస్థితులను మార్చడానికి వీలవుతుంది. కనుకనే తమరి అనుమతితో దీనిని చర్చించడానికి ముందుకు రావడం జరిగింది.

వారు ఎంతో ఉదారత్వంతో ఈ నిధులను మనకు ఇవ్వడమే కాకుండా బ్రిటిష్ ప్రధాన మంత్రి గారు మన రాష్ట్రానికి వచ్చినపుడు దీని గురించి చర్చించి, ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న విధానానికి వారు సంతోషించిన విషయాన్ని కూడా మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. మీకు తెలుసు, మొత్తం దేశంలో ఒ.డి.ఎ. క్రింద 7 ప్రాజక్ట్‌లు అమలైతే, మన రాష్ట్రంలోనే 3 ప్రాజక్ట్‌లు అమలు జరిగాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదులలో రు.150.00 కోట్లతో ఈ పథకాన్ని అమలు చేసినపుడు ఎంతో మెరుగైన సౌకర్యాలు అందాయి. విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో కొండ చివర ప్రాంతాల్లో నివాసమున్న వారికి రహదారులు వేసి, మంచి నీటి పైపు లైన్లు వేసి, విద్యుత్ దీపాలు వేసిన విషయం కూడా తమ ద్వారా గుర్తు చేస్తున్నాను. ఈ రోజున రు.745 కోట్లు వచ్చాయి. ఎప్పుడైనా సరే, రూపాయి విలువ పడిపోయినపుడు విదేశీ మారక విలువలలో వచ్చే తేడాలవల్ల ఇంకా ఎక్కువ నిధులు సమకూరే అవకాశం వుంది. దానివల్ల ఎక్కువ డబ్బును మురికి పేటలలో ఖర్చు పెట్టే వీలవుతుంది. దీనివల్ల 22 లక్షల పేద వర్గాలకు న్యాయం జరగడానికి, వారికి సరియైన సౌకర్యాలు సమకూర్చడానికి వీలవుతుంది.

'ఇన్‌ఫ్లేటెడ్ న్యూ జనరేషన్ ప్రాజక్ట్' క్రింద రు.745 కోట్లు ఇస్తున్నారు. మునిసిపాలిటీలను బలోపేతం చేయడం, వెనుకబడ్డ ప్రాంతాలలో సౌకర్యాల కల్పన, సామాజిక సంస్థలను బలపరచడం, వుమెన్ గ్రూప్‌లను ఎంకరేజ్ చేయడం వంటి వినూత్నమైనవి ఈ కార్యక్రమంలో వున్నాయి. ముఖ్యంగా ఒక సమగ్రమైన మ్యాప్‌ను తయారు చేయడమనేది ఈ విధానంలో వుంది. గతంలో ఏదో ఆ వచ్చిన నిధులను అక్కడికక్కడ ఖర్చు పెట్టేవారు కాని ఆ విధంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో, ప్రజల యొక్క ప్రత్యక్ష ప్రమేయంతో కార్యాచరణను రూపు దిద్ది అమలు చేయడం జరుగుతోంది. దీంట్లో కూడా ఎక్కువ భాగం మనకు ఆర్థికంగా నగదుగానే వస్తోంది.

ఇందులో 71% ఆర్థికంగా వస్తే, 29 % సాంకేతికపరమైన సహాయాన్ని బ్రిటిష్ ప్రభుత్వం వారు మనకు అందజేస్తున్నారు. ఇప్పటికే అమలు జరుగుతున్న ప్రాంతాలలో మేలైన ఫలితాలు వస్తున్నాయి. మేము మా నియోజక వర్గంలో ఒక వినూత్నమైన విధానాన్ని అవలంభించి చూపించాము. ఏదైనా ఒక ఎస్టిమేట్ తయారు చేసినపుడు ప్రజల యొక్క భాగస్వామ్యంతో ఎస్టిమేట్స్ తయారు చేసి, ప్రజల ద్వారానే ఆపని చేసే విధానాన్ని అమలు చేసి చూపించాము. మహిళా గ్రూప్స్ ద్వారా, వారికి కావలసిన మెటీరియల్ ఇచ్చి, వారికి కావలసిన ఇంజనీర్లను ఇచ్చి, వారి ద్వారానే పని చేయించడం జరిగింది. దీని ద్వారా 10 నుంచి 20 శాతం ఎస్టిమేటెడ్ వాల్యూలో పొదుపు చేసుకుని, ఆ డబ్బుతో ఇంకొక చోట పనిచేసుకునే వీలు కలిగింది. నాణ్యతా ప్రమాణాలను గురించి చూస్తే, కాంట్రాక్టర్‌లకు ఇచ్చినపుడు మనకు వచ్చే నాణ్యతా ప్రమాణాల కంటె మహిళా గ్రూపుల ద్వారా చేసిన విధానాల వల్ల నూటికి నూరు శాతం కంటే ఇంకా పైకే నాణ్యతా ప్రమాణాలు పెరిగాయి.

గతంలో ఒక పనికి రు.1.00 లక్ష కేటాయింపు చేస్తే,రు. 65,000, రు.70,000 పని జరిగేది, రు.30,000 దుర్వినియోగమయ్యే విధానానికి స్వస్తి చెప్పి, ప్రజలే ఎస్టిమేట్లను తయారు చేసి పని చేసే చోట్ల, ప్రజలను భాగస్వాములను చేసే విధంగా రూపొందించి, దాని మీద విజిలెన్స్ కమిటీలను వేసినందువల్ల ఎవరూ తప్పు చేయడానికి వీలు లేకుండా పోయింది. చాలా నాణ్యతా ప్రమాణాలను మేము గతంలో చూసాము. ఒక పాఠశాల భవనాన్ని కడితే, అది 15, 20 సంవత్సరాలలో పోయేది మునిసిపాలిటీలలో. కాని ఈ రోజు కట్టిన స్కూల్ బిల్డింగులను కాని, కమ్యూనిటీ హాల్స్ కాని, వేస్తున్న రోడ్లను కాని చూసినపుడు, అవి దీర్ఘ కాలం మన్నేలాగ, ఒక సొంత యజమాని తను కట్టుకున్నపుడు నాణ్యతా ప్రమాణాలను ఏ విధంగా పాటిస్తారో, అంత కంటే ఎక్కువగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది.

ఎందుకంటే, దీనికి కూడా బ్రిటిష్ ప్రభుత్వం వారు ఎక్కడ బాగా పని చేస్తారో, అక్కడ బాగా లాభం పొందేలాగ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగింది. ఎవరైతే సకాలంలో పని పూర్తి చేస్తారో, ఎవరైతే చక్కటి విధానాలతో అమలు చేస్తారో, ఆ పట్టణాలకు, అక్కడ వున్న ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చేలా కార్యాచరణ ఇచ్చారు. దుర్వినియోగమైతే, వారికి అవకాశం

లేకుండా పోతుంది. ఎక్కడైతే సద్వినియోగం చేసుకుంటారో, ఎవరైతే వేగంగా పనులు చేసుకుంటారో, ఎవరైతే సాంకేతికమైన మార్పులు తెచ్చి, నగర పరిపాలనా విధానంలో మార్పులు తీసుకువస్తారో, వారికి ఎక్కువ అవకాశం ఇచ్చేలాగ ఈ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఫస్ట్ ఇయర్‌లో దాదాపుగా మనకు సంబంధించి, ఒక నగరానికి రు.6.35 కోట్లు ఇచ్చి, 20,000 మంది ప్రజలకు ఫస్ట్ ఇయర్‌లోనే సౌకర్యాల కల్పించేలాగ ఇవ్వడం జరిగింది, దీనికి మంచి ఆదరణ వచ్చింది. దీని వల్ల మంచి క్వాలిటీ వస్తోంది. ప్రజలు కూడా ముందుకు వచ్చి, మా ఏరియాలో పని చేస్తాము, మాకు అవకాశం కల్పించమని అడగడం జరుగుతోంది. ఇప్పటికే చాలా చోట్ల ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది, సామాజిక సంస్థల భాగస్వామ్యాన్ని వారు కూడా ఏర్పాటు చేసారు.

మ.1.10

ముఖ్యంగా, మున్సిపల్ పరిపాలనలో మార్పు రావలసిన అవసరం ఉంది.అక్కడ ట్రైనింగ్ అవసరం. కంప్యూటరీకరణ అవసరం. జవాబుదారీ అవసరం. సామాజిక ఆడిట్ చాలా అవసరం. అక్కడ ఇన్నాళ్లూ జవాబుదారీతనం లేకుండా పోయింది. అందువల్ల నిధుల ఖర్చు తెలియలేదు. అసలే అరకొర నిధులతో, సమస్యలతో సతమతమవుతున్నా, ఇక్కడ నాణ్యతా ప్రమాణాలు పాటించడం జరుగుతోంది. నేనుమంత్రిగారికి మనవిచేసేదేమంటే, కొన్ని నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇనీషియల్ స్టేజ్‌లో మ్యాప్ తయారుచేసేటప్పుడు కొన్ని నిర్ణయాలు చేస్తామన్నారు. ఉదాహరణకు ఎప్పుడో కాలం చెల్లిన పైపులు మార్చేటప్పుడు పాత పైపులు వేసే విధానాన్ని మార్చి హైటెక్నాలజీని ఉపయోగించి హెచ్‌డిపి పైప్‌లాంటివి కావచ్చు, అవి ఎక్కువ కాలం మన్నుతాయి. పాత సిమెంట్ తొరలో మామూలు ప్లాస్టిక్ పైప్ వేస్తే వెంటనే పాడయిపోతాయి. ఆ విధంగా కాకుండా, ఖర్చు ఎక్కువయినాసరే, ఎస్టిమేట్ రివైజ్ చేసినాసరే హెచ్‌డిపి పైప్‌లాంటివి మార్చుకోవలసిన అవసరం ఉంది.ఎక్కడ నుండయితే ఏ డివిజన్‌లో ఈ కార్యక్రమాలు అమలుజరిగాయో అక్కడ నుండే సమూలమయిన మార్పు వస్తుంది.

మేము మా నగరంలో ఒకచోట ఒక స్లమ్ ఏరియాను డెవలప్ చేశాము. ఒకప్పుడు అది ఒక మురికికూపంలాగా ఉన్న ఆ ప్రాంతాన్ని టేకప్‌చేసి అంతా లెవెలింగ్ చేయించి, పేదవారికి ఇళ్లస్థలాలు కేటాయించి ఈ ఎన్‌ఎస్‌డిపి, డిఐఎఫ్‌డి క్రింద కార్యక్రమాలు చేశాము. ఈ మధ్యనే ఒక ప్రముఖ పత్రికలో ఏమి వ్రాశారంటే, వీరు ఇక్కడ పెద్ద పెద్ద విశాలమయిన రోడ్లు వేశారు, ఎంతో బ్రహ్మాండమయిన కాలువలు కట్టారు. ఇది స్లమ్మా? ఎందుకు డబ్బులు ఖర్చుపెట్టారని వ్రాయడం జరిగింది. 10 సంవత్సరాల క్రిందట వారు స్లమ్ ఏరియాకి వెళ్లి ఉండినట్లయితే, ఒక పాడుబడ్డ చెఱువు, మోకాలులోతు బురదలో ఉన్న చెఱువును చూసేవారు. దానిని ఆ విధంగా తీర్చిదిద్దాము. ఆనాడు అనుభవం లేని వ్యక్తి ఈనాడు చూసిన తరువాత ఇంతచక్కగా దిద్దారనే విధానంలో వ్రాయగలరంటే, గణనీయమయిన ప్రగతిని మేము సాధించగలిగాము. ఈనాడు ఇంకా చాలా మున్సిపాలిటీలు నిధులు సమకూర్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఇప్పుడు కన్‌సల్‌టె ంట్స్‌కి ఇస్తున్నారు. దీనిలో ఎంతో డబ్బు దుర్వినియోగం అవుతుంది. కన్‌సల్‌టెంట్ వ్యవస్థను ఒక్కసారి పునరాలోచన చేయాలి. వారిచ్చే కన్‌సల్‌టెంట్స్ శక్తిసామర్థ్యాలు ఏపాటివో వారెంత సమయంలో నిర్ణయాలు అమలుచేస్తున్నారో ఆలోచించమనండి.

ఇంటర్‌లింక్ చేసేప్పుడు ఈ మధ్యనే ఒకచోట మేము చూసాము. మా పట్టణంలో బృహన్నలపేట అనేచోట మొత్తం ఒక మురికికూపాన్ని తీర్చిదిద్ది లెవెలింగ్ చేశాము. పేదవారికోసం, రిక్షావారికోసం, కార్మికుల కోసం, రోజూవారీ కూలీలకోసం దాదాపు 400 ఇళ్లు నిర్మాణం చేసిన తరువాత ఇన్నర్ రోడ్స్ వేస్తామన్నారు. కనెక్షన్ రోడ్లు వచ్చేసరికి ఇక్కడంతా డాబాలు ఉన్నాయి, మేము శాంక్షన్ ఇవ్వమని అన్నారు. అక్కడ పౌరసదుపాయాలు కల్పించడం లక్ష్యంగా దానిని లెవెల్ చేసి చక్కటి ఇళ్లు నిర్మించి ఇచ్చిన తరువాత ఇక్కడ సిమెంట్ రోడ్డు వేసే విధానం సరయినది కాదు, కాబట్టి దానిని కూడా ఆలోచన చెయాలి. మేము కూడా రెండు నెలలు రూపకల్పన చేశాము. మొత్తం అన్ని పార్టీలు, ఒక్కపార్టీఅనే కాదు, తెలుగుదేశం, కమ్యూనిస్టు, కాంగ్రెస్, బిజెపి అన్ని పార్టీలను ఇన్‌వాల్వ్ చేశాము. ప్రజలను భాగస్వామ్యులను చేశాము. కాబట్టే సత్ఫలితాలు వచ్చాయి.

కొన్ని పట్టణాలలో ఆ విధంగా చేయకుండా ఎవరికివారే నిర్ణయాలు తీసుకునే విధానం తీసుకుంటున్నారు. ఆ విధంగా కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో చేసినప్పుడు సత్ఫలితాలు వస్తాయి. దానికి రాజమండ్రి నగరంలో జరిగిన కార్యక్రమమే ఒక దృష్టాంతము. అదేవిధంగా, కార్పొరేషన్‌లో నిర్ణయాలు కఠినంగా తీసుకోవలసిన అవసరం ఉంది. ఆదాయం పెంచుకోవలసిన అవసరం ఉంది. కేవలం ఓట్ల కోసం రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోరాదు.అక్కడ కనీసం కరెంటు బిల్లులు కట్టలేని పరిస్థితి , జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితిని మార్చుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఒక్క డిఐఎఫ్‌డి కాదు. దీని సహాయంతో వచ్చిన నిధులతో అక్కడ పరిపాలనలో చక్కని మార్పులు తెచ్చి నూతన విధానాలతో మనం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది.

పేదరిక నిర్మూలనకు సంబంధించి ట్రైనింగ్ ప్రధానమయినది. ఈ డిఎఫ్ఐడి అమలుచేస్తున్న స్లమ్స్‌లో వారికి ప్రత్యేకంగా ట్రైనింగ్ ప్రోగ్రామ్ బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వాలి. వారికి బేసిక్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. వ్యక్తిగతంగా కన్నా సామాజిక స్ఫూర్తి నెరవేరేలాగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి తమ ద్వారా మనవిచేసేదేమంటే, ఒకవినూత్నమయిన ప్రాజెక్ట్, భారతదేశంలో ఎక్కడాలేని విధంగా, ఇది మన రాష్ట్రానికి వచ్చింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, ఈ రాష్ట్రాధినేత తీసుకుంటున్న మంచి విధానాలవల్ల ఒక్క రాష్ట్రానికే రావడం మన అదృష్టం. అందుకుగాను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తమ ద్వారా తెలుపుకుంటున్నాను. 1995 నుండి జరగాలి. ఆగిపోయినదానిని వారు వ్యక్తిగతంగా చేపట్టి పట్టణ ప్రాంతాలలో సమూలమయిన మార్పులు తెచ్చి ఆరోగ్యబద్ధమయిన పరిపాలనను ఇవ్వాలనే లక్ష్యంతో వారు తీసుకున్నారు.అదే విధంగా ఈ ప్రాజెక్ట్‌కి రూపకల్పన చేసి దానిని అమలుచేస్తున్న మున్సిపల్ పరిపాలన అధికారులుకానీ, అదే విధంగా ఏపిఇఎస్‌బి అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను.

ఇది ఇంకా వేగంగా అమలుచేద్దాము. ఈ వేగం సరిపోదు. ఈ సంవత్సరానికి ఇంతని కేటాయిస్తే, ఈవేగంతో వెళితే మనం అందుకోలేము. రు.150 కోట్లు ఆనాడు 15 సంవత్సరాలు చేశారు. రు.745 కోట్లు మారినది రు.800 కోట్లు రావచ్చు కాబట్టి ఆరు సంవత్సరాలు అమలుచేయాలంటే ఇంతకన్నావేగంగా వెళ్లాలి. కొన్ని నగరాలలో సిబ్బంది సరిపోవడం లేదు. ఆనాడు నియమించిన సిబ్బంది పెరిగిన జనాభా అవసరాలు తీర్చలేకపోతోంది. కనీసం కాంట్రాక్ట్ బేసిస్‌లోఅయినా ఇంజనీరింగ్ సిబ్బందిని నియమించి వేగంగా పనులు అవ్వడానికి సహకరించమనండి. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌లోని అర్బన్ ప్రాంతాలకు నిజమయిన వెలుగు ఇవ్వబోతోంది. చక్కటి ఉపాధి కల్పనావకాశాలు కల్పించడమేకాకుండా, ఆరోగ్యకరమయిన విధానాలు రాబోతున్నాయి. అర్బన్ హెల్త్ సెంటర్స్‌ని చేపట్టే విధానాలతోముందుకు వెళుతున్నాము. మరొక్కసారి ఈ ప్రాజెక్ట్ అమలులో వేగాన్ని పెంచి అక్కడక్కడున్న లోపాలు సరిదిద్దమనండి. కన్‌సల్‌టెంట్స్‌ని నియమించేటప్పుడు టైమ్‌బౌండ్‌లో నిర్ణయాలు చేసి అమలుచేసేలాగా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.20

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూఖ్ :- ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పేద ప్రజల సర్వీసులు (ఎ.పి.యు.ఎస్.పి) ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వం మధ్య వినూత్న భాగస్వామ్య ప్రాజక్టుగా వుంది. ఈ ప్రాజెక్టును 1991, జనాభా లెక్కల ప్రకారం, రాష్ట్రంలోని మొదటి తరగతికి చెందిన 32 పట్టణాల్లో అమలు పరచడమవుతున్నది ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ పేద ప్రజల దుర్బలతను, దారిద్ర్యాన్ని నమ్మకంగా తగ్గించడమే దీని లక్ష్యం. మరింత సబబైన, నమ్మకమైన సర్వీసులు మెరుగైన రీతిలో అందుబాటుకావడం వల్ల మొదటి తరగతి పట్టణాలలోని పేద ప్రజలు ప్రయోజనం పొందాలన్నదే దీని ఉద్దేశ్యం. ఈ ప్రాజెక్టును 6 సంవత్సరాల కాలంలో అమలు పరచవలసి వుంది. యు.కె. ప్రభుత్వం, డిఎఫ్.ఐ.డి. ద్వారా రాష్ట్రానికి గ్రాంటుగా యావత్ మొత్తాన్ని సమకూరుస్తుంది. డి.ఎఫ్.ఐ.డి. నుండి సుమారు 71 శాతం సహాయం, ఆర్థిక సహాయం రూపంలోను, 29 శాతం సాంకేతిక సహాయం రూపంలోను వుంటుంది. ఈ ప్రాజెక్టు సుమారు 2.2 మిలియను మురికివాడల నివాసులకు ప్రయోజనం కలిగిస్తుంది.

ఈ ప్రాజెక్టు ఈ క్రింది వాటికై ఉద్దేశిస్తున్నది.

మునిసిపాలిటీలలో సంస్కరణలను ప్రేరేపిస్తుంది.

పేద ప్రజల డిమాండ్ల ఆధారంగా పర్యావరణ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది.

దారిద్ర్య నిర్మూలనకు పౌర సరఫరాలను పటిష్ట పరచడం.

ఎ.పియు.ఎస్.పి ప్రాజెక్టులో మూడు పరస్పర సంబంధ అంశాలు వున్నాయి. అవి ఒకదాని పై మరొకటి ఆధారపడి వుండి, పరస్పర సంబంధాలు కలిగి వుంటాయి.

రూ.120 కోట్ల ఖర్చు కాగల ఒకటవ అంశం (సి.1) మునిసిపలు సంస్కరణలు, ప్రత్యేకించి మునిసిపలు ఆర్థిక వనరులు, మెరుగైన ఆర్థిక ప్రణాళిక, మునిసిపలు అకౌంటింగు, సిబ్బంది శిక్షణ, అభివృద్ధి అమలు సామర్థ్యం వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది.

రూ.525 కోట్ల 2వ అంశం (సి.2) మురికివాడలకు నీటి సరఫరా, పారిశుధ్యం, ఘన పదార్థాల నిర్వహణ, మురుగు పారుదల, రోడ్లు/ఫుట్‌పాత్‌లు, వీధి దీపాలతో సహా మెరుగైన పర్యావరణ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.

రూ. వంద కోట్ల 3వ అంశం (సి.3) అవసరాల మదింపును, వకాలతును, విధాన విశ్లేషణను మెరుగుపరిచేందుకు పౌర సంఘంతోపాటు పని చేస్తుంది. అంతే కాకుండా ఇది, పట్టణ ప్రోత్సాహక నిధి ద్వారా నేరుగా ప్రమేయం కల్పించుకోడానికి నిధులు సమకూరుస్తుంది.

ప్రాజెక్టు రూపకల్పన, నిర్వహణకు సహాయ పడడానికి ఒకటవ, రెండవ అంశాలకు 2000 ఏప్రియల్ నుండి కన్‌సల్‌టెంట్‌లను నియమించడమైంది. మూడవ అంశాన్ని అమలు పరచడానికి డిఎఫ్.ఐ.డి. యాజమాన్య సలహా మద్దతు బృ ందాన్ని నియమించింది. మేనేజ్‌మెంట్ కన్సల్‌టెంట్స్, సంస్థాగత, ఆర్థిక నిర్వహణ, పర్యావరణ ఇంజనీరింగ్, సామాజిక అభివృద్ధి సహాయంతో సహ సాంకేతిక, యాజమాన్య మెళకువలను సమకూరుస్తున్నాయి.

దారిద్ర్య నిర్మూలన మునిసిపలు కార్యాచరణ ప్రణాళిక లేదా ఎం.ఎ.పి.పి. -- ఎపియుఎస్‌పి నిధులు పొందడానికి మునిసపాలిటీకి ఒక కీలక సాధనంగా ఉంటుంది. ఎంఎపిపి పర్యావరణ మౌలిక సదుపాయాలను, మునిసిపల్ సంస్కరణలు, నిర్వహణను మెరుగు పరచడం కోసం తన ప్రతిపాదనల ప్రణాళికను రూపొందిస్తుంది.

మురికివాడలను అభివృద్ధి పరచడం, సమీప పట్టణ మౌలిక సదుపాయాలతో మురికివాడల సర్వీసులను కలపడానికి అవసరం కాగల మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం ఈ ప్రాజెక్టు నిధులు లభ్యంగా ఉంటాయి. చిత్తూరు, రాజమండ్రి, కుత్బుల్లాపూరు మునిసిపాలిటీల అనుభవాన్ని ఆధారముగా చేసుకొని పేదరిక నిర్మూలన ప్రాథమిక మునిసిపలు కార్యాచరణ ప్రణాళిక (ఎంఎపిపి) కోసం ఆ ప్రాజక్టు మార్గదర్శకాలను రూపొందించడమయింది. మిగిలిన 20 పట్టణాలలో ఎపియుఎస్‌పి అమలు కోసం వాటిని 2001 మే లో ఆమోదించడమయింది.

మొదటి సంవత్సరంలో రూ.172.50 కోట్ల మేరకు ప్రాథమిక ఎంఎపిపి ప్రతిపాదనలు ఖరారు దశలో ఉన్నాయి. అన్ని పట్టణాలలో మార్చి /ఏప్రియల్ 2002 నాటికి ప్రాథమిక ఎంఎపిపి రూపకల్పనను పూర్తి చేయాలనేది లక్ష్యం. ఆ తరువాత అన్ని పట్టణాలలో ఆ ప్రాజక్టును అమలు పరచడమవుతుంది. ప్రాథమిక ఎంఎపిపి మొదటి దశలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరం కాగల మొత్తం రూ.129.71 కోట్లు (సి.2) మునిసిపాలిటీల పటిష్టత, ఆధునీకరణ, సంస్కరణల (సి.1) కోసం రూ.42.79 కోట్లను కేటాయించడమవుతున్నది.

మూడు పైలెట్ పట్టణాలలో (చిత్తూరు, కుత్బుల్లాపూర్, రాజమండ్రి) ఈ ప్రాజెక్టు ఇప్పటికే అమలులో ఉంది. సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఆ మూడు పట్టణాలు రూ. 15.23 కోట్ల విలువగల ప్రతిపాదనలు రూపొందించాయి. ఈ మునిసిపాలిటీలకు ఇప్పటికే రూ. 5.79 కోట్లను విడుదల చేయడమయింది. విభిన్న ప్రాజెక్టు కార్యకలాపాలు అమలవుతునాయి..

తదుపరి పదమూడు పట్టణాలు అంటే వరంగల్, గుంటూరు, తిరుపతి , ఎల్.బి.నగర్, హిందూపురం, రామగుండం, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, నంద్యాల, గుంతకల్, తెనాలి, విజయనగరం, ఏలూరులలో రూ. 75.57 కోట్ల వ్యయంతో ప్రాథమిక ఎంఎపిపి ఆమోదించడమయింది. వీటి అమలు జరుగుతున్నది. ఈ 16 పట్టణాలలోని మురికివాడలలో నివశించే సుమారు 2.94 లక్షల మంది మెరుగైన సేవలతో ప్రయోజనం పొందగలరు. ఏడు పట్టణాలు అంటే మచిలీపట్టణం, అనంతపూర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, కాకినాడ, నిజామాబాద్, కర్నూలలో ఎంఎపిపి ప్రతిపాదనలను త్వరలో ఆమోదించడమవుతుంది.

మిగిలిన తొమ్మిది పట్టణాలు అంటే గాజువాక, గుడివాడ, భీమవరం, ఒంగోలు, నెల్లూరు, కడప ప్రొద్దుటూరు, ఆదోని, కరీంనగర్‌లో ప్రాజక్టును ఇప్పటికే ప్రారంబించడమయింది. రాబోయే కొన్ని వారాలలో నిర్వహించబోయే వ్యూహాత్మక రూపకల్పన వర్క్‌షాపుల తరువాత అవి ప్రాథమిక ఎంఎపిపి డాక్యుమెంట్లను తయారుచేయడం జరుగుతుంది.

అంతేకాకుండా, ప్రాజెక్టులో మరో పది పట్టణాలను చేర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి ఇటీవల ప్రతిపాదనలను సమర్పించడం జరిగింది.

శిక్షణ, మేనేజ్‌మెంట్ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాథమిక ఇంజనీరింగ్ నైపుణ్యాలను అభివృద్ధి పరచడం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, వంద మంది మున్సిపల్ కమీషనర్స్‌కు, టౌన్‌ప్లానర్లుకు, మున్సిపల్, పిహెచ్ఇడి ఇంజనీర్లకు శిక్షణను ఇవ్వడమయింది. ఎంఎపిపి ప్రక్రియలో భాగంగా ఎన్నికయిన ప్రతినిధులు, అధికార్లకు శిక్షణను ఇవ్వడానికి ఆరు ప్రాంతీయ వర్క్‌షాపులను నిర్వహించడమయింది. ఏపియుఎస్‌పి ప్రాజక్టు వివరాలను ఎన్నికైన ప్రతినిధులకు, అధికార్లకు తెలయజేయడానికి 32 పట్టణస్థాయి శిక్షణలను నిర్వహించడం జరిగింది. తరువాత అధికార్లు, అధికారేతరులకు శిక్షణలు/ఎక్స్‌పోజర్ విజిట్లను నిర్వహించడం జరుగుతుంది.

ఎపియుఎస్‌పి క్రింద రివాల్వింగ్ ఫండ్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.10.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేసింది. రూ.10.00 కోట్ల మొత్తాన్ని డిఎఫ్ఐడి, రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించింది. తదుపరి రూ.10.00 కోట్ల మొత్తం విడుదల చేయాల్సిందిగా కోరుతూ అభ్యర్థన డిఎఫ్ఐడికి పంపింది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరి గారు చాలా విషయాలు తెలిపారు. ఒ.డి.ఎ. స్కీమ్ గురించి అడిగారు. అది మన రాష్ట్రములోని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాలే కాకుండా భారతదేశంలోని ఇతర పట్టణాలను కలుపుకొని మొత్తం రూ.700 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఈ డి.ఎఫ్.ఐ.డి స్కీమ్ రావడానికి కారణభూతులు మన ముఖ్యమంత్రి గారు. వారి చొరవ వల్లనే ఈ రాష్ట్రానికి నిధులు వచ్చాయి. లేకపోతే వచ్చే పరిస్థితే లేదు. వారు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ప్రధాన మంత్రి గార్ని ఒప్పించి ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్రానికి తెచ్చినందుకు మన ముఖ్యమంత్రి గార్కి మనం ఎంతైనా ఋణపడి ఉన్నాము. వారికి ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం ఉంది. గ్రాంట్ల రూపంలో భారతదేశంలో ఏ రాష్ట్రం లోనూ ఈ కార్యక్రమాలు జరగడం లేదు. ఎంతో చురుకుగా ఈ కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి. రూ. 745 కోట్లు రాష్ట్రములో ఉచితముగా డి.ఎఫ్.ఐ.డి. వారు మనకు ఇవ్వడం జరుగుతోందంటే అది ముఖ్యమంత్రి చొరవ వల్లే అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంకా పది పట్టణాలకు విస్తరింపచేయాలని అనుకొంటున్నాము. 1991 సెన్సస్ ప్రకారంగా 32 మునిసిపాలిటీలు ఉంటే 2001 సంవత్సరంలో జనాభా లెక్కల ప్రకారం పది మునిసిపాలిటీలు, ఏదైతే మునిసిపాలిటీ జనాభా లక్షల దాటుతుందో ఆ మునిసిపాలిటీలను అదనంగా చేర్పించి రూ.745 కోట్లకు అదనంగా రూ.182 కోట్ల కోసం ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమం వస్తే పేదలు నివశించే ప్రాంతాలలో మెరుగైన సేవలు చేయడానికి, డ్రైనేజీ వ్యవస్థ, ఫుట్‌పాత్, వీధి దీపాలు తదితర కార్యక్రమాలు చేసుకోడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేస్తున్నాను. కన్సల్‌టెంట్స్ విషయం వారు చెప్పారు. కొన్ని అభ్యంతరాలు కూడా చెప్పారు. వీటిని దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. కొన్ని ప్రాంతాలలో వారు రోడ్లు వేస్తే అభ్యంతరాలు చెప్పారని చెప్పారు. లింక్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద వేసుకోడానికి అవకాశాలు ఉన్నాయి. అభ్యంతరాలు లేవు. కన్‌సల్‌టెంట్స్ కోసం జాతీయ, అంతర్జాతీయ కన్‌సల్‌టెంట్స్ వస్తున్నారు. ఎన్నో సలహాలు ఇచ్చారు. ఇప్పుడు మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకోవలసిన అవసరం ఉంది. దీని గురించి కూడా బుచ్చయ్య చౌదరిగారు చెప్పారు. ప్రతి మునిసిపాలిటీలో 32 పట్టణాలల్లో 9 వర్క్‌షాప్స్ ఏర్పాటు చేసుకొన్నాము. ప్రతి వర్క్ షాప్‌లో ఫైనాన్షియల్ స్టెబిలిటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, మ్యాప్ గురించి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. డి.ఐ.ఎఫ్.డి కార్యక్రమం చాలా అరుదైన కార్యక్రమం. మన దేశంలో మన రాష్ట్రానికే రావడానికి ముఖ్యమంత్రి గారు కృషి చేశారు. చిన్న పట్టణాలు ఏవైతే ఉన్నాయో వాటిని వీటిలోకి తీసుకురావడానికి, టై అప్ చేయడం జరుగుతోంది. ఆరేడు మునిసిపాలిటీల వారు ఒప్పుకోవడం జరిగింది. దీనికి ప్రయత్నాలు జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, DFID ఈనాడు క్లాస్ వన్ మునిసిపాలిటీల్లో ఎంప్లయిమెంట్ జనరేషన్ లేకపోవడం వల్ల విపరీతంగా మైగ్రేటే అయి టౌన్స్‌కి వెళుతున్నారు. స్లమ్స్ విపరీతంగా ఉన్నాయి. ఇటువంటి సమయంలో రూ. 745 కోట్లను ఈనాడు ఆంధ్రప్రదేశ్‌కి తీసుకురావడం ఆనందంగా ఉంది. ఈ స్కీమ్ బాగా డెవలప్ ఔతోంది. మా శ్రీకాకుళం జిల్లా జనాభా 2001 జనాభా లెక్కల ప్రకారంగా లక్ష కంటే మించి ఉంది. మా జిల్లాని ఇంక్లూడ్ చేయాలని మేము అభ్యర్థిస్తే ముఖ్యమంత్రి గారు, మున్సిపల్ శాఖ మంత్రి గారు డెఫినెట్‌గా పరిశీలిస్తామని అన్నారు. నోట్‌లో కూడా ఫరధర్‌గా పరిశీలిస్తామని అన్నారు. చాలా ఆశా భావం మాకు ఉంది. డెఫినెట్‌గా మా శ్రీకాకుళం జిల్లా పెడతారని అనుకొంటున్నాను. దీని విషయంలో మీరు స్పందించాలని కోరుతున్నాను. We are hoping for this programme అని తెలియజేస్తున్నాను. ఈ ప్రోగ్రామ్‌ని మాకిస్తే మరో మారు కంగ్రాట్యులేషన్ తెలియజేస్తాము.

శ్రీ ఆర్.ఎస్.డి.పి. అప్పల న ర్సింహరాజు (భీమునిపట్నం):- అధ్యక్షా, మున్సిపల్ మంత్రి గార్ని అభినందిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రంలోనే భీముని పట్నం మొట్ట మొదటి పురపాలక సంఘం. భారతదేశంలో నైతే రెండవది. భీముని పట్టణం పురపాలక సంఘాన్ని డి.ఎఫ్.ఐ.డి. క్రింద తీసుకోవాలి. ఏదైతే విశాఖపట్టణం నగరాభివృద్ధి సంస్థని తీసుకొంటామని అంటున్నారో, అందులో మా భీముని పట్నం కూడా ఉంది. అందువల్ల మా భీమునిపట్నం పురపాలక సంఘాన్ని ఈ డి.ఎఫ్.ఐ.డి. క్రింద తీసుకోవాలని కోరుతున్నాను.

మ. 1.30

డా. జి.ఉమ (తెనాలి) ః- అధ్యక్షా, ఇంత చక్కటి ఈ డిఎఫ్ఐడి పథకం కింద మా తెనాలి మునిసిపాలిటీ కూడా ఉండటం అది మా అదృష్టంగా భావిస్తున్నాము. అయితే ఈ రోజు మనం గుర్తించిన స్లమ్ ఐడింటిఫికేషన్ గానీ, గతంలో 1991 లో జరిగిన విధానంగానీ, ఈ పథకం ద్వారా మనం ఆ స్లమ్స్‌ను గుర్తించి అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాము. అయితే వాస్తవంగా మా మునిసిపాలిటీలో 48 పైచిలుకు స్లమ్స్ ఉంటే వా టిని ఈ పథకం ద్వారా అభివృద్ధి చేయడానికి , అందులో వీటిని ఇన్‌క్లూడ్ చేయడానికిగాను ఏదైనా కార్యక్రమం ఉందా? ఈ రోజు మ్యాప్ విధానాన్ని మేము ఎంతో త్వరగా పూర్తి చేయడం జరిగింది. అయినప్పటికీ సిబ్బంది కొరత వలన ఎస్టిమేషన్ వేయడంలో, ముందుకు పోవడంలోను మునిస్పల్ అధికారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకించి ఈ పథకం క్రింద ఉన్న మునిసిపాలిటీలకు కంట్రాక్ట్ బేసిస్‌లో గానీ, లేక అపాయింట్‌మెంట్ ద్వారాగానీ సిబ్బందిని భర్తీ చేయాలని కోరుతున్నాను. పథకంలో రోడ్స్ అండ్ డ్రైన్స్ అంటున్నారు. అవి కాకుండా పట్టణాలలో వున్న కొన్ని చెరువులు పూర్తిగా కలుషితమై అక్కడ ఉన్న స్లమ్స్‌కు ఇబ్బందులు కలుగు తున్నాయి. కాబట్టి వీటిని అభివృద్ధి చేయడానికి ఈ డిఎఫ్ఐడి స్కీములో అవకాశం వుందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతూ తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎమ్.ఎస్. పార్థసారధి ః- అధ్యక్షా, డిఎఫ్ఐడి కార్యక్రమం వచ్చిన తర్వాత ఏ మునిసిపాలిటీలలో ఈ కార్యక్రమం వుందో వారంతా చాలా ఆనందపడుతున్నారు. కదిరి మునిసిపాలిటీలో లేక పోవడం దురదృష్టకరం . కనీసం భవిష్యత్తులో వస్తుందన్న ఆశాభావంతో వున్నాము. మనం ఈ విషయాన్ని గూర్చిన జోక్ వినడం జరిగింది. ఇది పేపర్లలో కూడా వచ్చింది. అదేమంటే,' ' రోడ్డు వేయడానికి, వేసిన తరువాత గుంతలు తవ్వడానికి, ఆ తరువాత గుంతలు పూడ్చడానికి కంట్రాక్ట్‌లు వున్నాయి. ఆ మూడు కంట్రాక్ట్‌లూ కూడా మనకే వచ్చాయి ''అని . ఇది వాస్తవం . దయచేసి ఈ రోజు ప్రత్యేకించి అభివృద్ధి చేసే విధానంలో ఒక సూక్ష్మ ప్రణాళిక ద్వారా కనీసం 30 లేక 40 స్లమ్స్‌లో పెట్టారు. పైప్‌లెన్స్ గానీ, ఎలక్ట్రికల్ లైన్స్ గానీ, కేబుల్ లైన్స్ గానీ భవిష్యత్తులో వచ్చేటువంటి కంపెనీల వారు వాటికి మరల తవ్వి పెట్టనవసరం లేకుండా సపరేట్ పైప్ అంటూ పెడితే బాగుంటుంది. కాబట్టి ఈ సూక్ష్మ ప్రణాళికను మొట్టమొదట గా అమలు చేస్తే భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా వుంటుంది. అలాగే ఈ నాడు డెవలప్ చేయడానికి గాను కంపేరిటివ్‌గా మిగతా ఏరియాలను కంబైన్డ్ చేసుకుని, ఈ అండర్ గ్రౌండ్ చానల్స్ ద్వారా నీరు పోవడానికి ఏర్పాటు చేస్తున్నపుడు మాత్రమే ఇది పూర్తి ఫలవంతం అవుతుంది. కనుక మొట్టమొదటగా సూక్ష్మ ప్రణాళికను చేసిన తర్వాత మాత్రమే ఈ డిఎఫ్ఐడి నిధులను ఖర్చు పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కోట శ్రీనివాస రావు (విజయవాడ) ః- అధ్యక్షా, డిఎఫ్ఐడి కార్యక్రమం వల్ల కార్పొరేషన్స్‌లో ముఖ్యంగా స్లమ్ ఏరియాలను అభివృద్ధి చేసేటువంటి ప్రోగ్రాము రావడం చాలా ముదావహం . కాబట్టి మీ ద్వారా నేను అడిగేది మా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిసర ప్రాంతంలో సుమారుగా 50 పై చిలుకు స్లమ్ ఏరియాలున్నాయి. మా విజయవాడ ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యను ఫేస్ చేస్తున్నది. అక్కడ ఈ సమస్య చాలా దుర్భరంగా వుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి గాను నిధుల కొరత చాలా వుంది. అందువల్ల సమస్యా పరిష్కారం, అభివృద్ధి పనులు చేయలేక పోతున్నారు. ఎస్టిమేట్ చేయడం జరుగుతోంది కానీ డెవలప్‌మెంటుకు నిధులు ఉండటం లేదు. కనుక విజయవాడ పరిసర స్లమ్ ఏరియాల అభివృద్ధికిగాను ఎంత నిధిని కేటాయించడం జరిగిందీ తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. దేవేందర్ రావు (కరీంనగర్) ః- అధ్యక్షా, నేను మీ ద్వారా మునిసిపల్ మంత్రి గారికి మనవి చేసేదేమంటే, కరీంనగర్ మునిసిపాలిటీకి కూడా డిఎఫ్ఐడి కింద డిపార్ట్‌మెంటల్‌గా అభివృద్ధి కార్యక్రమం శాంక్షన్ అయింది. ఇందులో దాదాపు 21 స్లమ్ ఏరియాలున్నాయి. అలాగే రాంనగర్, రాంపూర్ అనే మేజర్ గ్రామపంచాయత్‌లు మెర్జ్ అయ్యాయి. అక్కడ వున్న స్లమ్స్

పాతవాటిని కాకుండా , కొత్త స్లమ్స్‌ను కూడా గుర్తించవలసిన అవసరం వుంది .  దానికి  టెక్నికల్ స్టాఫ్, ఎలక్ట్రికల్  స్టాఫ్ గాని, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్స్ కావలసి వుంది.      తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌ను డెవలప్ చేయడానికి కొన్ని ట్యాంక్స్ బీడ్ చేయడం జరిగింది . ఆ స్లమ్స్  21 నుండి  40 వరకు  ఉన్నాయి.  కనుక ప్రత్యేక శ్రద్ధ వహించి సిబ్బందిని పెంచవలసిన అవసరం వుంది.  టెక్నికల్ సిబ్బందిని తప్పకుండా పెంచాలి,  కన్సల్టెన్సీ కిందగానీ, కంట్రాక్ట్  పద్ధతి కిందగానీ  కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం .

ఈ డిఎఫ్ఐడి కింద  దాదాపు 745 స్లమ్ ఏరియాలు  మునిసిపాలిటీ కింద అప్రూవ్ అయ్యాయి.   32 మునిసిపాలిటీలు అప్రూవ్ అయ్యాయి.   అందులో  సెలక్షన్ గ్రేడ్‌లో కరీంనగర్ మునిసిపాలిటీ వుంది.  కనుక దానిని కూడా యుద్ధ ప్రాతిపదికపై అభివృద్ధి చేయడానికిగాను సిబ్బంది కొరతను తగ్గించాలని, నిధులను కేటాయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.పి. భాంజ్ దేవ్ (సాలూరు):- అధ్యక్షా, ఈ రోజు డిఎఫ్ఐడి పథకం మన రాష్ట్రంలో సుమారు 32 పట్టణాలకు అమలు కావడం చాలా సంతోషదాయకం .  దీని మూలంగా స్లం ఏరియాలు డెవలప్ కావడమే కాకుండా పట్టణాలూ బాగుపడుతున్నాయి. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ఈ పథకాలు అమలు అవుతున్న పట్టణాలకు  ఎన్ఎస్‌డిపి కూడా అమలు అవుతున్నది.  దయచేసి ఈ ఎన్ఎస్‌డిపి పథకాన్ని  సెకండ్, థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలకు కూడా  అమలు  చేస్తే బాగుంటుంది.  ఈ డిఎఫ్ఐడి పథకం అమలు అవుతున్న  పథకాలకు మినహాయింపు యిస్తే బాగుంటుందని  తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :-  అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారికి మనవి చేసేది, మా సహచరులు చెప్పినట్లుగా  యిది కొన్ని పేటలకు వస్తున్నది.  డిఎఫ్ఐడి ప్లాన్ చేసిన కొన్ని ఏరియాలలో వస్తున్నది.    మిగతా ఏరియాలలో ఎన్ఎస్‌డిపి ఉపయోగిస్తున్నారు.  మరి అది రద్దు చేస్తే  ఆ పేటలకూ వినియోగపడతాయి.  దానిని గమనించాలని కోరుతున్నాను.

ఈ రోజు సిమెంట్ రోడ్స్ వేస్తున్నారు.  అవి వేసేపుడు  పైప్‌లైన్స్ మారుస్తున్నారు.   కొన్ని చోట్ల ఒక సమగ్రమైన టెలిఫోన్ లైన్స్ , కరెంట్ లైన్స్ క్రాస్ అవుతున్నాయి.  కనుక  ముందుగా ఒక ప్రొవిజన్ పెట్టి పైప్ లైన్ వేస్తే మరల మరల సిమెంట్ రోడ్డును తవ్వకుండా చేయడానికి అవకాశం వుంటుంది .  లేక పోతే ఒక ప్రక్క సిమెంట్ రోడ్‌ను వేయడం మరొక ప్రక్క నాలుగు రోజులుకాగానే మరల తవ్వడం చేయవలసి వస్తున్నది.  కనుక  ముందుగా ఒక సమగ్రమైన పైప్‌లైన్స్ వేసి అక్కడ ఒక చిన్న డక్ ఏర్పాటు చేసినట్లయితే తరచూ రోడ్‌ను బ్రేక్ చేయడాన్ని నివారించవచ్చు.  కనుక ఆ విధంగా   రిఫార్మ్స్ తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను.  వారు కాంపొనెంట్ వన్‌లో  రిఫార్మ్స్ పెట్టారు.  ఈ డి ఎఫ్ఐడి  అమలు జరుగుతున్న చోట రిఫార్మ్స్ సరిగా అమలు అవుతున్నవా లేదా ?  కంప్యూటరీకరణ  చేస్తున్నారా? ఎకౌంటబిలిటీ వస్తున్నదా లేదా? చూడాలి సిటిజన్ చార్ట్ ముఖ్యమైంది.  దానిని ఉపయోగించడంవల్ల కరప్షన్ తగ్గుతుంది.   డిఎఫ్ఐడి ఉపయోగించడం వల్ల , అమలుచేయడం వల్ల అన్నిచోట్ల సిటిజన్ చార్ట్‌ను అమలుచేయించిన కాలంలో  పనులు అయ్యేలా చేస్తేబాగుంటుంది.   దాని వల్ల మునిసిపాలిటీలలో అవినీతిని తగ్గించడానికి అవకాశం వుంటుంది.  కనుక ముందు ఆ పనులు  అయ్యేలా  చర్యలు తీసుకుంటారా?  మరో విషయం వేస్టేజ్ మెయిన్టేన్ చేయడంలో      మేనేజ్‌మెంట్ చెత్త ఎక్కడ వేయాలన్న పరిస్థితి ఉండటంతో, చెత్తవేయడానికి గాను ఒక స్థలం అంటూ లేక పోవడంతో  రోడ్డు ప్రక్కన చెత్తాచెదారాలు వేయబడి పరిస్థితి దుర్భరంగా వుంటోంది.  దయచేసి ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కి ఒక ప్రణాళిక తయారు చేసి ఎపిఐఎస్‌పి ద్వారా  అవసరం అయితే  కొంత ల్యాండును గానీ, కొంత భూమిని గానీ సేకరించవలసిందిగా కోరుతున్నాను.  మంత్రిగారిని ఈ విషయమై సమాధానం యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి (మెట్‌పల్లి)ః- అధ్యక్షా, డిఎఫ్ఐడి ప్రోగ్రామును ముఖ్యమంత్రి గారి చొరవతో శ్రీ వాజ్‌పేయ్ గారు శాంక్షన్ చేయడం జరిగింది అని ముఖ్య మంత్రి గారు చెప్పారు. ముఖ్య మంత్రి గారికి, శ్రీ వాజ్‌పేయ్ గారికి నేను ధన్య వాదాలు తెలి యజేస్తున్నాను.

అదేవిధంగా 1991 సంవత్సరపు సెన్సెస్ లెక్కల ప్రకారం 32 మునిసిపాలిటీలను ప్రాజెక్ట్ కొరకు ఎంపిక చేయడం జరిగింది. అక్కడ ఉన్న పరిస్థితులను గురించి శ్రీ వాజ్‌పేయ్ గారి దృష్టికి మేమందరం తీసుకువెళ్లడం జరిగింది. అదే విధంగా ఈ విషయాలను ముఖ్య మంత్రి గారు కూడా వారి దృష్టికి తీసుకు వెళ్లారు. సుమారు 100 మునిసిపాలిటీలు వున్నాయి.
మ. 1.40

ఇంకా సుమారు 35 మున్సిపాలిటీలుగా డిక్లేర్ అయ్యేవి ఉన్నాయి. వాటిని కూడా దీంట్లో ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుంది. దీని మీద ఈ విధంగా స్పందిస్తారని వివరిస్తే బాగుంటుంది. స్లమ్ ఏరియాలు గురించి మాట్లాడడం జరిగింది. దీనిని క్లీన్ అండ్ గ్రీన్‌లో టైఅప్ చేసే అవకాశం వుంది. ఈ రజకులు వాటర్ రిసీల్డు చేయడం కోసం
ఎన్నో ఇబ్బందులకు గురిఅవుతున్నారు. టైర్లు, చెత్తను కాల్చడం వలన పొల్యూషన్ కూడా వస్తుంది. ప్రత్యేకించి సోలార్ హీటర్సును వాళ్లకి ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన వున్నదా?

శ్రీ వై. యల్లారెడ్డి(మక్తల్): అధ్యక్షా, వెనుకబడ్డ మహబూబునగర్ జిల్లా వాస్తవ్యులం , నాకు అవకాశం ఇవ్వడం నిజంగా నాకు సంతోషం, మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ డిఎఫ్ఐడి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో అమలు చేయడం చాలా సంతోషకరమైన విషయం . ప్రత్యేకంగా ఈకార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకొచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇంకొక 10 పట్టణాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేస్తున్నామని మంత్రిగారు తెలియచేశారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ పట్టణాన్ని మాత్రమే మున్సిపాలిటిగా తీసుకోవడం జరిగింది. ఈ జిల్లాలో చాలా వెనుబడిన ప్రాంతమైన నారాయణపేట పట్టణాన్ని తీసుకొనేటటువంటి ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో మురికి వాడల్లో నివశిస్తున్న పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారి దారిద్ర్యరేఖకు పైకి తీసుకొచ్చే దానికి ఈ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమానికి హృ దయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. బ్రిటిష్ ప్రభుత్వం ఇస్తున్న ఈ 745 కోట్ల రూపాయలు పూర్తి గ్రాంటుగానే ఇస్తున్నదా? లేక ప్రభుత్వం తిరిగి చెల్లించవలసిన అవసరం ఉన్నదా? మన రాష్ట్రంలో దాదాపు 117 మున్సిపాలిటీలు ఉన్నాయి . దీనిలో లక్ష జనాభా కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాలు దాదాపు 75 ఉన్నాయి వీటికి రాబోయే కాలంలో డిఎఫ్ఐడి కార్యక్రమాన్ని వర్తింప చేస్తారా? స్లమ్ ఏరియాల్లో మాత్రమే డ్రైనేజికి ఉపయోగిస్తున్న డబ్బులు అంటున్నారు, కాన స్లమ్ కాని ఇతర ప్రాంతాలకు కూడా దీనిని విస్తరించే అవకాశం ఏమైనా ఉన్నదా? ఈ 32 పట్టణాలకు 745 కోట్ల రూపాయలు జనాభా రేషియోలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారా? లేకపోతే అందరికి కూడా సమానంగా పంచుతున్నారా ? తమరి ద్వారా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.సాయినాధ్‌గౌడ్(గుత్తి): అధ్యక్షా, డిఎఫ్ఐడి ద్వారా 32 మున్సిపాలిటీలు బాగుపడుతున్నాయి. ముఖ్యంగా స్లమ్ ఏరియాస్‌లో చాలా డెవలప్‌మెంటు కావడానికి అవ కాశం కల్పించబడింది. స్లమ్ ఏరియాస్‌లోని ప్రజలందరూ చంద్రబాబునాయుడుగారికి చాలా రుణపడి ఉండవలసిన అవసరం ఎంతైనా వుంది. మంచినీరు, స్కూలు, ఎడ్యుకేషన్ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతున్నాయి. దురదృష్టం ఏమిటంటే వాటర్ ట్యాక్సీ, ప్రాపర్టీ ట్యాక్సీ, ప్రొపెషనల్ ట్యాక్సీ, ఎవరైతే

పే చేస్తున్నారో వారి దగ్గర మాత్రం డెవలప్‌మెంటు జరగకుండా పోతున్నది. పన్నుల రూపేణా మున్సిపాలిటీస్‌కు వస్తున్న ఆదాయం మొత్తం శాలరీస్‌కు, విద్యుచ్ఛక్తి బిల్లుకు , డీజిల్‌కి, వాటర్ ప్రాజెక్ట్స్ మెయిన్‌టైనెన్సుకు పోతున్నది. డెవలప్‌మెంటు విషయంలో శూన్యంగా ఉన్నది పన్నులు చెల్లించే వారికి ఏదైన సహాయసహకారాలు అందించేది ఏమైనా ఉన్నదా? ఆ ప్రాంతాల డెవలప్‌మెంటుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా? నా నియోజకవర్గంలో గుంతకల్ మున్సిపాలిటి ఉన్నది ఈ రోజు 4,5 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకొని వారికి ఆర్థిక సహాయం చేసేదానికి ప్రభుత్వం ముందుకు రావాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:అధ్యక్షా, దీని మీద చాలా మంది సభ్యులు మాట్లాడడం జరిగింది. అప్పల సూర్యనారాయణ గారు మాట్లాడుతూ శ్రీకాకుళం పట్టణ జనాభా 2001 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం లక్ష జనాభా దాటింది అని చెప్పారు. మేము కొత్తగా ప్రతిపాధించిన డిఎఫ్ఐడి పథకం క్రింద శ్రీకాకుళం పట్టణం కూడా వుందని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో శ్రీకాకుళం మున్సిపాలిటి 1856లో ఏర్పాటు చేయడం జరిగింది. భీమునిపట్నం మున్సిపాలిటి స్థాయికి 1861లో ఎదిగింది. డిఎఫ్ఐడి పథకం క్రింద ఈ మున్సిపాలిటి ప్రస్తుతం లేదు. ఉమగారు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ స్టాఫ్ లేరు వారిని కాంట్రాక్టు బేసిస్‌లో తీసుకోడానికి అవకాశం ఉందా అని అడిగారు . వారిని కాంట్రాక్టు బేసెస్‌లో తీసుకోవచ్చు. చాలా మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలలో 30 శాతం తక్కువగా ఉన్నారు. డిఎఫ్ఐడి 7 సంవత్సరాల ప్రోగ్రాము, 7 సంవత్సరాల ప్రోగ్రామును ముఖ్యమంత్రిగారు 5 సంవత్సరాలలో పూర్తి చేయమని అన్నారు. డిఎఫ్ఐడి రిఫార్మస్, యాక్షన్ ప్లాన్ కాని వారు సూచించిన దానికి ముందుగానే మేము చేయడంవల్ల నే మళ్లీ 10 పట్టణాలకు అదనంగా వారు ఇస్తామని చెప్పారు. ఇక్కడ పనితీరు చూసిన తరువాత దానిని వారు ఒప్పుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విజయవాడ పట్టణానికి ఒఎస్‌డి స్కీమ్ ద్వారా గతంలో వంద కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. విజయవాడ పట్టణాన్ని ప్రస్తుతం డిఎఫ్ఐడి కార్యక్రమం క్రింద పెట్టలేదు. ఈ రోజు ఉదయం ఒక క్వొశ్చన్ కూడా రావడం జరిగింది . మన గౌరవ సభ్యులు ఆ సమయంలో లేరు. విజయవాడ నుంచి వెళ్లే ఏలూరు కెనాల్, బుడమేరు కెనాల్ గురించి ప్రస్తావన వచ్చింది. దానికి కూడా కన్సల్‌టేటివ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య మ్యాప్ కూడా తయారు చేయడం జరిగింది. త్వరితగతిన అక్కడ పొల్యూషన్ లేకుండా ఏర్పాటు చేయాలని చెప్పి ప్రభుత్వ ముఖ్యోద్దేశ్యం . ముఖ్యమంత్రిగారు అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడుకూడా మామూలుగా తెలియచేయడం జరిగింది. ప్రతి మున్సిపాలిటీలో పైపు లైను ఫైబర్ ఆప్టికల్ వైరు , టెలిఫోన్ వైరు , వాటికి గుంటలు త్రవ్వుతున్నారు. వారిలో సమన్వయం లేదు అందరు కలసి సైమల్‌టేనియస్‌గా ఒకటే పైపు లైను పెడితే బాగుంటుందని చెప్పి పార్థసారిధిగారు చెప్పారు. గతంలో డిస్కస్ చేయడం జరిగింది, సైమల్‌టేనియస్ అనే దానికి వారు కలసి రావడం లేదు. వారు సూచనను పరిగణలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. భాంజ్‌దేవ్‌గారు అదనంగా మున్సిపాలిటీస్ ఏర్పాటు చేస్తారా చెప్పి అడిగారు వరల్డు బ్యాంకుతో టైఅప్ చేస్తున్నాము. కొన్ని పట్టణాలు తీసుకోవాలని చెప్పి ప్రయత్నం చేస్తు న్నాము. సాయినాద్ గౌడ్ గారు ముఖ్యంగా స్లమ్ ఏరియాస్‌లో యూజర్సు చార్జీలు వసూలు చేస్తున్నారు, కాబట్టి వారి ప్రాంతాలను మనం డెవలప్ చేయాలని సలహాచెప్పడం జరిగింది . స్లమ్ ఏరియాస్‌లో లింక్ రోడ్స్ వుంటే డిఎఫ్ఐడిలో ఇంకా డెవలప్‌మెంటు చేసుకోవచ్చు అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎల్జిబుల్ స్లమ్ ఏరియాస్‌ను కూడా మనం దీంట్లో ఏర్పాటు చేసుకోవడానికి ఆస్కారం కలిగించామని చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ 745 కోట్ల రూపాయలు మొత్తం ఉచితంగా ఇవ్వడం జరుగుతావున్నది. వారు కొన్ని రిఫార్మస్ ఇచ్చారు, యాక్షన్ ప్లాన్ ఇచ్చారు. ఆర్థిక పరిపుష్టి, పరిపాలన సక్రమంగా మెరుగుపర్చుకోడానికి కొన్ని సూచనలు ఇచ్చారు. జనాభా ప్రాతిపదిక కాదండి, ఎవరైతే ఎఫెక్టువిగా మేనేజ్‌మెంటు పనిచేస్తున్నారో, వారికి అదనంగా నిధులు ఇవ్వడం జరుగుతోంది. మున్సిపాలిటీ వారు ఇంకా ఎఫెక్టువీగా మేనేజ్‌మెంటు చేసుకొని ఎఫెక్టివిగా ఆర్థిక పరిస్థితిని పెరపొందించుకోడానికి ఆస్కారం వుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

మ.1.50

భాంజ్‌దేవ్‌గారు మాట్లాడుతూ సెకండ్ గ్రేడ్, థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీలకు ఎన్.ఎస్.డి.పి. నిధులు ఇవ్వాలని కోరారు. ఈ నిధులను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం ఇవ్వటం జరుగుతోంది. వెంకటరమణారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. డి.ఎఫ్.ఐ.డి. కార్యక్రమాలు చేయటానికి, ఇంటర్నేషనల్ ఫండింగ్ అందటానికి కారణం కేంద్రప్రభుత్వమే కాదు, ముఖ్యమంత్రిగారు కూడా. ముఖ్యమంత్రిగారి ప్రయత్నంవల్లనే ఈ కార్యక్రమాలన్నీ రాష్ట్రానికి రావటం జరిగింది. సి.ఎమ్.గారి కృషి ఫలితంగానే ఈ కార్యక్రమాలన్నీ మన రాష్ట్రానికి రావటం జరిగింది.

శ్రీ వై. ఎల్లారెడ్డి: ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణఖేడ్, గద్వాల్, వనపర్తి ఉన్నాయా? లేకపోతే వాటిని చేర్పించాలి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: వారు పట్టణాలు చెప్పారు. శ్రీకాకుళం, ఆదిలాబాద్, నల్గొండ, తాడేపల్లిగూడెం, కాప్రా, రాజేంద్రనగర్, ఉప్పల్, శేరిలింగంపల్లి, ఆల్వాల్, ఎమ్మిగనూరులలో ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసి డి.ఎఫ్.ఐ.డి. కార్యక్రమం తెచ్చారు. మహబూబ్‌నగర్ ఆల్‌రెడీ ఈ 32 పట్టణాల్లో కవర్ అయింది. అయితే గౌ. సభ్యుల కాన్‌స్టిట్యుయెన్సీ నగర పంచాయితీగా ఉంది. అది ఇందులో లేదు.

DEPUTY SPEAKER: Remaining matters under rule 304 and calling attention matters are postponed.

Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e., on 9-3-2002.

(Then the House adjourned at 1.53 p.m. to meet again at 8.30 a.m. on Saturday, the ninth March, 2002)